ప్రత్యేక పోటీలు

చరిత్రాత్మక నవలల పోటీ

బహుమతి రు 350

సాంఘిక నవలల పోటీ

బహుమతి రు 350

(వివరాలు 2-8-61 సంచికలో చూడండి)

★

[illegible] కథల పోటీ

మొదటి బహుమతి రు 100


రెండవ బహుమతి రు 75

మూడవ బహుమతి రు 50

(వివరాలు 9-8-61 సంచికలో చూడండి)

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

వాడి స్నానానంతరపు తాజాదనము మరియు సువాసనతో రోజంతా ఉండండి



నవోత్సాహము చేకూర్చే మరియు సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరు రోహిణీకార్తి ఎండవంటి ఎండగల రోజునైనా, చల్లదనమును మరియు తాజాదనమును రోజంతా యిస్తుంది. ఈ మెత్తని పౌడరును ఒళ్లంతా జల్లుకోండి. అది ఎంతో త్వరగా చెమటను పీల్చినట్లు చూస్తారు. అది మిమ్మల్ని ప్రొద్దున్న ఉండే తాజాదనముతో మరియు సువాసనతో రోజంతా ఉంచుతుంది. చాలసేపు ఉండే తాజాదనమునకు ఎల్లప్పుడూ పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరును వాడండి.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపించబడినది)

JWT-P-1879

ఉత్తరాలు

ఎప్పుడూ ఇంతే!

మా అభిమాన చిత్రకారుడు 'శంకర్' శత శుభ్వానోత్సవ సందర్భంలో నా శుభాకాంక్షలు తెల్పుకుంటూ, ఇవి యింతటితో ఆపుచేయక ఇలాగే యికముందు కూడా 'ఎప్పుడూ యింతే' అనిపించాలని కోరుతున్నాను.

వక్కలంక రామారావు (అయినవిల్లి)

'ఆపుచేస్తారని ఎవరన్నారు?'

* * *

శంకర్‌గారి 'ఎప్పుడూ ఇంతే' చూస్తుండగా మా శ్రీమతి చూసినట్లయితే "అదితప్ప చదవడానికి పత్రికలో మరేమీ కన్పించలేదా ?' అని అడుగుతుంది ఎప్పుడూ ఇంతే!

రామం (బర్రువా)

* * *

ఎప్పుడూఇంతే 99 వ కార్టూన్ అంత బాగా లేదు. ఆ చిన్న అబ్బాయికి మీసం, కళ్ళజోడు ఉండటం అసహజంగా ఉన్నది.

శ్రీమతి సునర్ల విశాలాక్షి (విశాఖపట్నం)

* * *

ఎప్పుడూఇంతే 99 చాలా అసందర్భముగ నున్నది ఎందుకనగా తండ్రి ఫోటోనుచూపి 'అబ్బాయి అచ్చం మీవారి పోలికేనమ్మండీ' అన్నది అంత చిన్నప్పుడే మీసాలు వచ్చేసినాయా ? కళ్ళజోడు,దృష్టి సరిగా లేకపోతే కొందరు వాడుతారు కాని అంత చిన్న తనములోనే మీసములు రావు

మాదిరెడ్డి లక్ష్మణరావు (జగపతినగరం)

అగ్గిరాముడు

బి. వి. సత్యమూర్తిగారి "అగ్గిరాముడు" బొమ్మల కథ చాలా బాగుంది

యన్ రామకృష్ణ (కాకినాడ)

* * *

"అగ్గిరాముడు" చాలా బాగున్నది పిల్లలకు, పెద్దలకు ఇది ఆకర్షణీయముగా ఉన్నది

హెచ్ కిషన్‌సింగ్ (మెదక్)

ఋణ దాశరథీ!

శ్రీ ముళ్లపూడి వెంకట 'ఋ'మణగారికి మా ధన్యవాదములు తెలుపగో'ఋ' చున్నాము

నరసింహం, సోమయాజి (వెలంపాలెం)

ముఖచిత్రం

ముఖచిత్రంగా "సిద్ధి వినాయకపూజ" (బొమ్మ)ను అచ్చొత్తి ప్రకటించుటెంతయో ఆనంద దాయకముగా ఉన్నది. ఆ పత్రికచేతనున్న ప్రతి చదువరి మనమును తప్పక భక్తి శ్రద్ధలతో ఉప్పొంగక మానదని నా గాఢ విశ్వాసము. ఇట్టి కతా చిత్రములకు ప్రాధాన్యమిచ్చుటచే ఈ సపత్రికకు ఇంకను గొప్ప ఔన్నత్యము, శుభము ... నా భావము

టి రామచంద్రరావు (జమ్మికుంట)

రాజధాని పోకడ

ఆరు సంవత్సరాలనుండి హైదరాబాదుతో పరిచయం వున్న నాకు యెప్పుడూ, యెక్కడా ప్రత్యేకంగా సుల్తాను బజారులో మూడు ముక్కలాటను చూడటంగాని, దాని గురించి వినడం గాని జరగలేదు ముఖ్యంగా యిలాంటి విషయాలలో నేరస్థులను నిర్దాక్షిణ్యంగా శిక్షించడంలో హైదరాబాదు నగర పోలీసులకు పెట్టినది పేరు అసలు దేశంలో ఏ యితర నగరాలు, పట్టణాల కన్నా యిక్కడ నేరాలు సంఖ్య చాల తక్కువనే సంగతి జగద్విదితం

ఆదిరాజు వెంకటేశ్వరరావు (హైదరాబాదు)

* * *

20—9—61 సంచికలో ఒక పాఠకుడు శ్రీ ఎం ఎల్. పతిగారి వ్యాసం తెలంగాణా సోదరుల భాషను వెక్కిరించినట్లుందని, "ఇప్పటికే కొన్ని విభేదాలున్నాయి. వాటిని పెంచుకోవడం మంచిదికాదు"ని వ్రాసినారు శ్రీ పతిగారు హైదరాబాదు నగరం గురించి పాఠకులకు ఉల్లాసకరంగానూ తెలంగాణా గ్రామీణ భాషలో అతి సహజంగానూ, ఈ వ్యాసాన్ని చిత్రీకరించి అందించారు. అసలు విభేదాలు పెంచుకోవలసిన అవసరం ఈ వ్యాసం ఏ విధంగా కలుగజేసిందో, తెలంగాణా భాషను వెక్కిరించే ధోరణి అందులో ఏమి ఉన్నదో నాకు బోధపడలేదు ఇటువంటి ఉత్తరాలు వ్రాసి లేని పోని విభేదాలు, మనస్పర్థలు కల్పించిన వారవడమే కాని, మరేమీలేదు

వర్ఘీ సీతారామశర్మ (శక్కర్‌నగర్)

కథలు

శ్రీ వాకాటి పాండురంగరావు వ్రాసిన 'శకట యోగం' కడుపుబ్బ నవ్వించింది ఇలాంటి కథలే చాలా బాగుంటాయి

కొలచల రామలక్ష్మి (తిరుపతి)

* * *

"సుకుమార్"గారు రచించిన "స్నేహం" కథ చదివాను. అదే పేజీలో "కూచునేందుకు ఎక్కడా చోటులేదు. ఎవరో ఇద్దరు కాఫీలు తాగుతుంటే, వాళ్ళ వెనకనుంచున్నారు—వాళ్ళిహ లేస్తారు కదా అని కాని వాళ్లెవరూ లేవలేదు ఎందుకంటే మళ్ళీ చెరో రెండు రెండు ఇడ్లీలూ, సాంబారులో మునగగొడుతూ తెప్పించుకున్నారు" అని వున్నది ఎవరైనా కాఫీలు తాగిన తర్వాత ఇడ్లీలు తింటారా?

బంగారు వెంకటరావ్‌ప్రసాద్ (పాలకొల్లు)

* * *

'స్నేహము' అను కథ బాగానే వున్నది ఆ కథను గురించి ఎక్కువగా ఆలోచిస్తే ఆ ఇద్దరు స్నేహితులవద్ద కూడా 'డబ్బు' లేని కారణముచేత ఆవిధంగా వేసిన ఎత్తనుకుంటాను మీరేమంటారు ? నే వింతవరకు అటువంటి సన్నివేశాన్ని తిలకించలేదు

మధు (కర్నూలు)

* * *

"మా నాటకం" అనే కథ నన్ను నిజంగా కడుపుబ్బ నవ్వించింది కథా విధానం బాగుంది. ముఖ్యంగా ఆంజనేయులు, సుబ్బారాయుడుగార్ల పాత్రలు నన్ను బాగా ఆకర్షించాయి

పోతుకూచి సుబ్బారావు (మచిలీపట్టణం)

* * * *

శ్రీ తుర్లపాటి కృష్ణమూర్తిగారి 'మా నాటకం' అన్న కథ చాల బాగుంది నాటకం వేసేటప్పటి చికాకులు, నటిస్తున్నవాళ్ళతో వచ్చే చిన్న చిన్న పేచీలు చక్కగా వ్రాశారు రచయిత ఆ కథ చదువుతున్నంతసేపు మా మిత్రబృందం నవ్వలేక చచ్చాము మేము కాలేజీలో డ్రామా వేసినప్పటి రిహార్సల్స్ జ్ఞాపకం వచ్చాయి. ఇంతా కష్టపడి ఒకళ్ళతో ఒకళ్ళు దెబ్బలాడుకుని నాటకం ఎలాగో అయిందనిపించి ప్రైజు ఎవరికి వస్తుందో(మనస్సులో ఎవరిమటుకు వాళ్ళు నాకే వస్తుందనుకుంటూ) అని ఆతృతగా వినేటప్పటికి తెరలాగిన మురళికి ప్రైజు రావడం భలే నవ్వు తెప్పించింది. అప్పుడు ఆంజనేయులు, మధుల సుందర వదనారవిందాలు ఎంత చక్కగాఉండిఉంటాయో !

కుమారి అనూరాధ (బరంపురం)

సాంఘికము, పౌరాణికము, చారిత్రాత్మకము, హాస్యము కానప్పటికిని "మా నాటకం కథ" చాల బాగుంది కథ చదువుచున్నంతసేపు ప్రైజు ఎవరికి వస్తుందో అనుకుంటూ ఉండగా జడ్జి తెరను లాగిన కుర్రాడికి అనడంతో మొదట ఆశ్చర్యపోయాను. తర్వాత జడ్జి ఆలోచించే ఆ పని చేశాడని అనుకున్నాను

భమిడి కృష్ణారావు (ముంగండ)

* * *

"మా నాటకం" కథను నేను, నా మిత్రుడు కలిసి గ్రంథాలయంలో చదువుతూ నవ్వుకొనుచుండగా గ్రంథాలయాధికారి కూడా ఏమీ అనలేకపోయాడు. (మాకు తెలిసినాయనలెండి) గ్రంథాలయములో నిశ్శబ్దముగా వుండాలని కూడా మరచిపోయాం !

యం. కృష్ణ మూర్తి (పుంగనూరు)

* * *

స్నేహంకథ, కాఫీ దండకం చదువుచుంటే నవ్వు ఆగిందికాదు అట్టమీద బొమ్మ కూడా చాలా బాగున్నది

ఎస్. కుసుమ (ఏలూరు)

* * *

ఈవారం కథలన్నీ చాలా బాగున్నాయి. అన్నిటికన్న రంగధామ్‌గారు రాసిన 'హోటల్ భోజనము' చాలా బాగున్నది

యస్. రామమోహన్‌రావు (విజయవాడ)

★

రచయితలకు విజ్ఞప్తి

రచయితలు తమ రచనలతోను, రేఖా చిత్రములతోను, తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి, చిరునామా వ్రాసిన కవర్లు జతచేసి పంపగోరుతాము. అట్లా పంపితేనే నిరాకరించిన రచనలను మరి కొంత త్వరగా త్రిప్పి పంపటం సాధ్యమవుతుంది.

బుధవారం · 4-10-61

ప్లవ సం॥ భాద్రపద బ॥ దశమి

సంపుటము : 54 సంచిక : 4

స్థాపితము:

1908

* * *

ముఖ్యసంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

* * *

సంపాదకుడు.

శివలెంక రాధాకృష్ణ

* * *

విడిప్రతి : 25 న. పై


సంవత్సర చందా : 13-0-0 రు.

* * *

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

లోకంపోకడ



'అబ్బ! చెవులు బద్దలవుతున్నాయి.'

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాధుని


నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

ముఖచిత్రం : రేలంగి.

శ్రీశైల ఆలయ ఉద్ధరణ నిధి

'ఆంధ్రపత్రిక' సేకరిస్తున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివారి ఆలయ ఉద్ధరణ నిధికి సెప్టెంబరు 23 వ తేదీనాటికి రు. 50309=87 వసూలు అయింది. యధాశక్తి విరాళాలు ఇచ్చి, ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని ప్రజలకు, ప్రజాసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాము.


మన ఎన్నికల ప్రణాళికలో ఏమి రాసుకున్నా పరవాలేదు. అధికారంలోకి వస్తాము కనకనా... వాగ్దానాలు అమలు పరిచేందుకు!
కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక
ఇది నాది
నీదంటావేం! నాది.
ఐరాస
హామర్‌షెల్డ్ మృతి సమితిలో చీలిక వచ్చే అవకాశం
సోదరులారా! గత ఎన్నికలలో కాంగ్రెసుతో పోటీ చేశాం. ఈమారు కాంగ్రెసులో చేరి దాన్ని వశపరుచుకుందాం
పాకిస్తాన్ దొంగలు పశువుల చాటున దాకుంటున్నారు. — వార్త
పంజాబీ సుబా

భారత-రష్యా సమిష్టి ప్రకటన సారాంశం: దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకు అగ్నిపరీక్ష

ప్రధానమంత్రి రాజధానికి తిరిగివచ్చేశారు ప్రపంచమంతా ఇంకా యుద్ధగుండంలోనే వుందనీ, తటస్థరాజ్యాల పుణ్యమా అని ఉద్రిక్త పరిస్థితి కొంత తగ్గిందనీ ప్రధానమంత్రి అభిప్రాయం.

కాని కొన్ని వివరణలింకా అవసరంగా కన్పిస్తున్నాయి తటస్థరాజ్యాల సమావేశం జరుగుతున్న ఈ సమయంలో రష్యా అణ్వస్త్ర పరీక్షలెందుకు పునః ప్రారంభించింది ? అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జెనీవాలో చర్చ జరుగుతుండగానే, ఆ పరీక్షలు పునప్రారంభం చేసిన రష్యా చర్యను తటస్థరాజ్యాలు విస్పష్టంగా ఎందుకు ఖండించలేదు ? సరే—మన దేశం విషయంలో చూద్దాం. హంగరీ ప్రధాని మాదిరిగానే రష్యాప్రధాని కూడా గోవాను భారతదేశంలో విలీనం చెయ్యాలనే వాదాన్ని బలపరిచారు. కానీ, భారతభూభాగంలో సువిశాలమైన ప్రాంతాన్ని ఆక్రమించుకొని తిష్ఠ వేసుకు కూచున్న చైనా విషయంలో మాత్రం ఈ ఈ పెద్ద మనుషులు వల్లెత్తుమాటంటే ఒట్టు భారత—రష్యా సంయుక్త ప్రకటనలో వుంది 85% రష్యా ప్రచారం మిగిలిన 15 వంతులు ప్రధాన మంత్రి అభిప్రాయాలు. అయితే ఈ ప్రకటనలో అటు గోవానుగూర్చిగాని, ఇటు చైనాను గూర్చికాని ఒక్క ముక్క కూడా లేదు!

* * *

మళ్ళీ మనదేశ వ్యవహారాలకేవద్దాం. హైదరాబాదు నివాసి శ్రీ హెడా ప్రధాన మంత్రి అల్లుడు కీ. శే ఫిరోజ్ గాంధీకి అమరత్వం సిద్ధింపజెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. అందుకోసం వారి జీవిత చరిత్ర రచించాలని శ్రీ హెడా సమాచారం సేకరిస్తున్నారు "పార్లమెంటు సభ్యులు—ప్రభుత్వోద్యోగులు" అన్న విషయంమీద స్మారకోపన్యాసం ఒకటి ఏర్పాటు చేశారు కూడాను ఈ ఉపన్యాసానికి అధ్యక్షత వహించమని దేశీయాంగ మంత్రిని ఆయన కోరటం యధాలాపంగా జరిగింది. మంత్రి తన మనసులో మాట చెప్పేశారు పరిపాలనలో ముఖ్యంగా ప్రభుత్వోద్యోగుల వ్యవహారాలలో రాజకీయ నాయకులు జోక్యం కల్పించుకోటంమూలానే భారతదేశంలో ప్రస్తుతం చిక్కులేర్పడుతున్నవని మంత్రి అన్నారు. న్యూఢిల్లీ నగర పాలక సంఘంపాలనలో ఆ సంఘ సభ్యుల జోక్యాన్ని చట్టరీత్యా నిషేధించినందువల్లనే నిరంతరాయంగా చిక్కులు కలుగుతున్నాయి. రాజకీయ నాయకులు అందులోను, పార్లమెంటులోవున్న న్యూఢిల్లీ సభ్యులు ఢిల్లీలో సక్రమ పాలన అసాధ్యం చేశారు ఇందుకు ముఖ్యంగా కేంద్ర మంత్రులే బాధ్యులు దీన్నే ఉదాహరణ పూర్వకంగా వివరిస్తాను. న్యూఢిల్లీలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడింది రోజులో పలుమార్లు ఆగిపోవటం అనేది ఇప్పుడలవాటైపోయిందిలెండి. ఈ కారణంవల్లనే కొత్తగా కట్టిన ఒక సినిమా హాలుకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసేందుకు అధికారులు నిరాకరించారు. ఆ హాలు యజమాని ఒక కేంద్రమంత్రినుండి సిఫార్సుపత్రం తీసుకురావటం, వెంటనే ఆ హాలుకు విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేయుటం జరిగింది

పోనీండి. ఫిరోజ్ గాంధి సంగతే చూద్దాం. మహాత్మాగాంధి కుమారుడు, చిట్ట చివరి భారత గవర్నర్ జనరల్ శ్రీమాన్ రాజగోపాలాచారి అల్లుడూఅయిన శ్రీ దేవదాస్‌గాంధి జీవిత చరిత్ర రచించేందుకు ఎవ్వరూ సిద్ధపడలేదేం ? మహాత్మాగాంధి సజీవులైవుంటే, శ్రీ రాజగోపాలాచారి భారత రాష్ట్రపతైవుంటే శ్రీ దేవదాస్‌గాంధిజీవిత చరిత్ర రచించేందుకు హీనపక్షం ఇరవైమందన్నా ముందుకు దూకేవాళ్ళుగాదూ ?

* * *

భారతదేశం ప్రజాస్వామ్యంగా ఉండాలా అక్కర్లేదా అన్న పెనుగులాట పంజాబీసుభా పేరుతో సాగుతోంది. మధ్యవర్తుల ముసుగులో కొన్ని పెద్ద తలకాయలు అప్పుడే రంగంలో దిగాయి మధ్యవర్తి మహాశయుల్లో దివాన్ చమన్‌లాల్, జె జె. సింగ్, పాటియాలా మహారాజువున్నారు హిందూస్థాన్ టైమ్స్ మాజీ విలేఖరి, (ప్రస్తుతబౌద్ధ భిక్షువు) వారివెంట వెళ్లాడు 'వెంట వెళ్ళటం' అనే మాటలు గుర్రప్పందాలలో వాడుతారు. పందెంలో గెలుపొందిన మొదటి మూడు గుర్రాల పేర్లు చెప్పింతరువాత, మిగిలిన వాటి

(62-వ పేజీ చూడండి)



కీర్తిశేషులు హేమర్ షీల్డ్

హేమర్ షీల్డ్ విమానం ఎందుకు కూలిపోయిందో ఇంకా సరిగ్గా తెలియదు. ఆ విమానంలో ప్రయాణం చేసినవారిలో ఒక్కరుతప్ప అందరూ మరణించారు. ప్రాణంతో మిగిలిన ఈ వ్యక్తి చెప్పినదిచూస్తే విద్రోహ చర్య జరిగినదనిపిస్తుంది. ఐక్యరాజ్య సమితితో ప్రస్తుతం విరోధంగా ఉంటున్న కటాంగా వారే దీనికి కారణమయి ఉండవచ్చు కూడా. కాంగో 'స్వతంత్ర' దేశమయినప్పటి నుంచీ కల్లోలంగానే ఉంది. బెల్జియం సహాయంతో కటాంగా నాయకుడు షోంబే 'కేంద్ర' ప్రభుత్వం అధికారం ఎప్పుడూ ఒప్పుకోలేదు. లుముంబాను హత్య చేయించాడు.

ఈ క్లిష్టపరిస్థితివల్ల ఏర్పడిన సమస్యల పరిష్కారం శ్రీ హేమర్ షీల్డ్ సమితి సహాయం మొదట కోరిన లుముంబాకు సహాయ పడ్డాడని పశ్చిమ రాజ్యాలు, తగినంత సహాయం చెయ్యలేదనే నేరారోపణ చేసి, పశ్చిమరాజ్యాలకు తోడ్పడ్డాడని రష్యా హేమర్ షీల్డ్‌ను విమర్శించాయి. చివరకు అమెరికా సమితి అధికారాన్నే గుర్తించింది సమితి కార్యదర్శి పదవిని రద్దు చెయ్యాలని రష్యా పట్టుపట్టింది.

ఏ దేశాల 'బంటు' అని రష్యా ఆరోపించినదో ఆ దేశాల మిత్రులవల్లనే హేమర్ షీల్డ్ మరణించారేమో! హేమర్ షీల్డ్ మరణం రెండు విధాలుగా విచారకరమైనవిషయం. ఒక గొప్పవ్యక్తి చనిపోయాడు. అంతేకాక సమితి భవిష్యత్తు కూడా ప్రమాదకరమైన





"ఫైన్ ఆర్ట్స్ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారట కదూ! కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ సుబ్బ..!"

రావ్ ! ఒకే క్లాసులో కలుస్తున్నా పేరు సరిగ గుర్తుకు రాలేదులా ఉంది సారీయండి. అదృష్టవంతుణ్ణి"

"సారీ సుబ్బరావ్ ..."

"దానికేంలెండి" శేషావతారంకేసి చూస్తున్న కళ్యాణిని ఓరగా చూస్తూ అన్నాడు సుబ్బరావ్.

"మీ హయాంలో ఫైన్ ఆర్ట్స్ ఎంత బాగుపడుతుందో చూడాలని కోరికగా ఉంది"

"మీ సహాయం ఉంటే తప్పక ప్రోగ్రెస్ అవుతుంది"

ఇంతలో 'కళ్యాణీ' అంటూ హేమ వచ్చింది. కళ్యాణి హేమని సుబ్బరావ్‌కి పరిచయం చేసింది. పరస్పర అభివందన లయ్యాక హేమ అంది సభ్యత ఉట్టిపడేలా.

"సుబ్బరావ్‌గారూ ! కళ్యాణి లేడీస్ సెక్రటరీషిప్‌కి పోటీ చేస్తోందండి. మీ కోపరేషన్ కావాలి" అంది


"అంతకంటేనా ..."

"ఆయనకి మనం అంతలా చెప్పనక్కర్లేదే ! ఆయనే హెల్ప్ చేస్తారు" అని కళ్యాణి హేమతో వెళ్ళిపోయింది.

ప్రక్కనే ఉన్న నరసింహం, శేషావతారం వగైరాలు గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయారు.

కొంతసేపటికి నరసింహం తేరుకొని "ఈ

(58-వ పేజీ చూడుడు)





తాజమహల్ వద్ద రేలంగి, వారిసతి.

రేలంగి పాత్రల పూలంగి

"హాలాహలంలోంచి అమృతంలా, కష్టాలను, బాధలను చిలికి చిలికి తీసినది అతనినవ్వు: అతని హాస్యం." తెలుగు వెలుగులు_65

"అక్కూ ! ఇంతకూ ఎన్ని పిల్లలూ — అని"

"వేసిన తలుపులు వేసినట్లే ఉంటే ఎవరొస్తారు ఎవరూ లేరులే !" ఈ మాటలతోపాటు "విను కనువేళా — నిలువగజాల" అంటూ ఓ బాలకు తన ప్రేమ గోలను వినిపించి, వినిపించి చిత్రాన్ని విజయవంతం చేశాడో నటుడు. అతడే రేలంగి ఉరఫ్ వెంకటరామయ్య. హాస్యనట చక్రవర్తి జీవితానికిది 'ఫ్లాష్‌బాక్.'

* * *


జీవితపు వెలుగు చీకట్లు సమంగా రుచి చూచిన వ్యక్తి, మనస్సులో మహాగ్ని గోళాలు ప్రజ్వ లవుతున్నా లోకాన్నంతటినీ హాస్యలహరిలో ముంచి తేల్చగల ఘటికుడు, నటుకుడు కూడా శ్రీ రేలంగి వెంకట్రామయ్య.

శ్రీ రేలంగి వెంకట్రామయ్య, చిన్నతనం నుంచి రంగు పూసుకోటం ప్రారంభించారు. రంగు పూసుకుంటే పిల్ల నివ్వరు, వద్దని మందలించే తండ్రి చేతికి తన పీవు అప్పజెప్పి, కాకినాడ యంగ్ మెన్స్ హాపీక్లబ్ నాటకాల్లో చిన్నచిన్న వేషాలు వేస్తుండేవారు. ఈ తండ్రి కొడుకుల మధనంలో తాను మధనపడలేక శ్రీ రేలంగిని ఫోరుత్తారం నాకా ఆదుకున్న సరస్వతీదేవి సెలవు పుచ్చుకుంది.


శ్రీ సి పుల్లయ్యగారి క్రింద రేలంగి మొట్టమొదటగా సినిమాల్లో అడుగు పెట్టారు. 1936 లో ధృవ — అనసూయలో ఇంద్రుడుగా వేషం కట్టారు. ఒకనాటి నటి పుష్పవల్లి ఈనాటి భానుమతి ప్రభృతులు కూడా అనాడు రేలంగితో పాటు పనిచేశారు. అయితే రేలంగి వేషం వెయ్యటమే గాక కంపెనీ తాలూకు ఇతర వ్యవహారాలు చక్కబెడుతుండేవారు. కళాదర్శకుడుగా, ఏజెంటుగా కాస్టింగ్ డైరెక్టరుగా కూడా ఆయన పనిచేశారు. "వీరభద్రయ్యనుగాను ఉత్తి భద్రయ్యనే" అన్నట్లు ఆరోజుల్లో ఆయన ఉత్తి వెంకటరామయ్యగా మాత్రమే వుండేవారు. ఎప్పటికైనా పైకిరాకపోతానా అనే ఆలోచనతో బుర్రనుకసాపిసామసాచేస్తుండేవారు.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత చలన చిత్ర పరిశ్రమ మద్రాసులో స్థిరపడింది అప్పుడు వచ్చిన బాలనాగమ్మలో రేలంగి తలారి రాముడు పాత్రధరించారు. రేలంగి ఆరోజునుంచి "ఎందెందు వెదకినందందే కల"డనిపించుకుంటూ ఇప్పటికి సుమారు 125 పైన చిత్రాల్లో నటించి ప్రజల మన్నన పొందారు. ఈరోజున హాస్యానికి మారు పేరు రేలంగి

హాస్యరసభరితమైన పాత్రలలో వివిధములైన పాత్రలను ధరించారు. రేలంగి ప్రయోగించిన ఊత పదాలు తెలుగునాట హాస్యరాసాని కంగిలై పోయాయి. "తప్పు తప్పు, 'జంబలకరపంబా, కసాపిసామసా', చచ్చకే చచ్చకు' — ఇలాటివెన్నో రేలంగి కన్న చిరపరిచితాలై పోయాయి. ఆయన ధరించిన పాత్రలు ప్రజల్లో హత్తుకుపోయి 'రేలంగి నడక' ఒకటి ప్రత్యేకంగా ఏర్పాటు చేశాయి. 'షావుకారు'లో అమాయకుడైన పల్లెవర్తకుడుగా పరమమూర్ఖుడు, రాజాగారి బావమరిదిగా, పాతాళ భైరవిలోను పక్కింటి అమ్మాయిలో ప్రేమపాఠాలు కి అంటే ధర్మరాని, ఓ సుబ్బారాయుడుగా, అట్లోయ్ అట్లు వేడివేడి



తనకు నచ్చింది



హమేషా హా హా ర



వినోద, విషాదాల సమఉజ్జీ

పెసరట్లు — అనే సుబ్బిశెట్టిగా చింతామణిలోను పిసినారి వీరభద్రయ్యగా దొంగరాముడులోను, అప్పులవాడిలాగా హరిశ్చంద్రుని వెంట తిరుగుత హాస్యాని తా నవ్వుగా ఇచ్చే నక్షత్రకుడుగా—ఇలా ఎన్నో పాత్రలు ధరించి హాస్యానికి కొత్త పూలు గిని తొడిగారు రేలంగి. ఈనాటి తెలుగువాటిలో రేలంగి మాట, 'రేలంగి చేష్ట', 'రేలంగివాడిలాగా'' సామెతలుగా తయారయ్యాయన్నా ఆశ్చర్యంలేదు

నిత్య నూతనులలైన నటుల్లో రేలంగి వెంకట్రామయ్య ఒకరు ఏళ్లకు ఏళ్లు గడచినా ఒకే పాత్రను మళ్లీ సోయగం సోలిపోకుండా జనాకర్షణీయంగా నటిస్తున్నారంటే కారణం ఆయన నటనలో ఉన్న నిత్య నూతనత్వమే స్వర్గీయ గోవిందరాజుల సుబ్బారావు నటించిన జెమినీ బాలనాగమ్మలో తలారి రాముడు పాత్ర ధరించి ప్రజల మన్ననలూగించారు దాదాపు 20 సంవత్సరాలకు వచ్చిన వెంకటరమణా వారి 'బాలనాగమ్మలో మళ్లీ ఆ తలారి రాముని పాత్రనే నిర్వహించి ప్రజల మన్నన పొందారు అలాగే రేలంగి పూర్వపు కృష తులాభారంలోను రెండేళ్ళక్రిందట విడుదలైన కృష్ణతులాభారంలోను వేషాలు వేశారు ఒక నటుడు తాను ధరించిన పాత్రనే 20 ఏళ్ల తర్వాత ధరించి శభాష్ అనిపించుకోటం ఆ నటుని నిత్య నూతన ప్రతిభకు తార్కాణం కాదూ ?

తాము ధరించిన పాత్ర లన్నిటిలోక పెద్ద మనుష్యుల్లోని తిక్కశంకరం పాత్ర తమకు నచ్చిందంటారు రేలంగి. అయితే ప్రజలు మాత్రం దొంగరాముడులోని వీరభద్రయ్య పాత్రను మెచ్చుకున్నారట

రేలంగికి నటనపైన కొన్ని నిర్దిష్టాభిప్రాయాలున్నై. ఒక సన్మాన సభలో మాట్లాడుతూ నటుని ఆంగిక అభినయంవల్లనే హాస్యం ఉత్పన్నం కాదు. చూచేవారిలో కూడా తదనుగుణమైన భావం కలగాలి నేను నవ్వమంటే, అలాంటి చేష్టలు చేసినంతమాత్రాన మీరు నవ్వరు మీ మోహన ప్రాసుంటే (మీ మనస్సులో కలిగితే) నవ్వుతారు'' అన్నారు దీన్నిబట్టి నటునకు అన్ని పాత్రలు ఒకటేనని హాస్య పాత్ర ధరించేవారు కూడా గంభీరమైన పాత్రలు, దుష్టపాత్రలు ధరించగలరనీ, తదనుగుణమైన భావం సామాజికులలో నటుడు కలిగించగల్గినప్పుడు, ప్రేక్షకులు ఆ నటుని హాస్యనటునిగా మరచిపోయి అతని పాత్రను, గంభీరపాత్రగానో, దుష్టపాత్రగానో అనుభూతిపొంది ఆదరించితీరుతారని భావించి తమ చిత్రాల్లోని శ్రీరేలంగి నిరూపించారనిపిస్తుంది కొన్ని చిత్రాల్లో ఆయన పాత్రలు చూస్తే లక్ష్మమ్మలో కొంత గంభీరమైన పాత్రను ధరించారు. రోజులు మారాయిలో రౌడీ పోలయ్య పాత్రను ధరించారు పెంకిపెళ్లాంలో ఆయన ధరించిన పాత్ర గంభీరమైంది. విషాదమయమే గాక, ప్రేక్షకుల సానుభూతిని చూరగొన్నది కూడా ఇటీవల విడుదలైన 'కలసివుంటే కలదు సుఖం' లో శ్రీ వెంకట్రామయ్య ధరించిన దుష్టుడు, సమాజ విమర్శకుడు, విజ్ఞాని, రాజా పాత్ర, ఆయన వాక్యాలకు సరైన నిరూపణంగా ఉంది పాత్రకు తగిన అంగిని సింగారించుకోగల రన్నమాట రేలంగి.




ప్రజలుమెచ్చింది దొంగరాముడులో

నాటక, చలనచిత్ర రంగాలలో చలనచిత్ర రంగంలో పస లేదని, చిత్రపరిశ్రమ నిర్జీవమైందనీ, కేవలం యాంత్రిక ప్రక్రియే ననే వాదాన్ని రేలంగి ఇంకా ఖండించినంత తీవ్రంగా "చిత్ర పరిశ్రమ నిజంగా నిర్జీవమైతే ఇది ఇన్నాళ్లు ఉండేదే కాదు. దీని జీవశక్తి తరగంది గనుకనే పరిశ్రమ రోజురోజుకీ పెంపు పొందుతున్నది. నిజానికి, కళ అనేది రెండు రంగాల్లోను సమానమే నాటకం అన్ని సన్నాహాలతో పాటు 3 గంటలు ప్రదర్శిస్తే, ఆ మూడు గంటల పాటు ప్రదర్శించే చిత్రాన్ని మూడు నెల్లపాటు తీస్తాం''


''కెమెరా నటునిలో ఉన్న ప్రతిభను ప్రస్ఫుటం చేస్తుందేగాని, అసలే లేని వాటిని తేగల శక్తి లేదు నాటకాలలో ఉన్న అలంకరణ సామగ్రి, జనరంజకావకాశాలు చలనచిత్రాల్లో ఉండవు నటులు మంచి ''మూడ్స్''లో ఉన్నప్పుడు వారి ముఖ కవళికలు, ఆంగిక విన్యాసాలు చిత్రీకరిస్తారు. నాటకంలో ఉండే తొందర ఇందులో లేదు అయినా నటులు చలనచిత్రాల్లో రాణించటం లేదంటే దానికి వారి అశక్తతే గాని ''కెమేరా'' యాంత్రిక ప్రక్రియ కారణంకాదు తనలో లేని దాన్ని కెమేరా చూపగల్గా లనటం (ట్రిక్ ఫొటోగ్రఫీ విషయం కాదు) సమంజసం గాదు. జీవశక్తి చలనచిత్రాల్లో ఉండబట్టే, అదీ ప్రజారంజకమైన కళ గనుకనే ఇంకా మనగల్గుతున్నది'' అంటారు శ్రీ రేలంగి

చలనచిత్రాలు చూస్తే, చిత్రాల్లో నటిస్తే జనం చెడిపోతారన్న వాదం పూర్తిగా అసంగతమైందని రేలంగి అభిప్రాయం

''ఈనాడు మన చిత్రాలు చాలా మంచివి తయారవుతున్నాయి. ప్రజల్లో కూడా విచక్షణా



పరోపకారి



సిసలైన పల్లె వర్తకుడు

రేలంగి పాత్రల....

శక్తి అధికమవుతున్నది. ఈనాడు మన చిత్రాలు చూసి నేర్చుకోవలసింది చాలా వుంది. అన్నా చెల్లెళ్ల అనుబంధం 'పాశమలర్' లాంటి చిత్రాలు నిరూపిస్తున్నాయి అలాగే అనేక దృక్పథాలు ఆధారంగా ఉత్తమ చిత్రాలు తయారవుతుంటే చలన చిత్రాలు చూస్తే ప్రజలు చెడిపోతారనటం పెద్ద అపోహ అలాగే నటిస్తే చెడిపోతారనే వాదం కూడా చలనచిత్ర పరిశ్రమ ఏర్పడ్డ తర్వాత చాలా కుటుంబాలు బాగుపడ్డాయి మంచి చెడ్డల లెక్కలేనివారు మంచీ చెడులను విభజించి, మంచి మార్గాన్ని అనుసరించి బాగుపడింది కూడా ఈ పరిశ్రమ వల్లనే. చలనచిత్ర పరిశ్రమలో నీతి నియమా లంటూ వుంటే అవి దక్షిణాది పరిశ్రమలోనే ఉన్నాయి అందులోను తెలుగువారు మరికొన్ని కట్టుబాట్లు కలవారు కనుక చిత్ర పరిశ్రమలో చేరితే మరీ చెడిపోతా రనటం సత్యానికి సగం దూరం" పైగా అభినయ కళకు గల ప్రాముఖ్యం ఉంది గనుకనే కదా! ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో కూడా ప్రత్యేకంగా తరగతులు ఏర్పాటు చేస్తున్నారు! ఈ ప్రయత్నానికి యధాశక్తి తోడ్పడటానికి సంసిద్ధుణ్ణి అన్నారు రేలంగి

* * *

ప్రస్తుతం 15 చిత్రాల్లో నటిస్తున్నారు రేలంగి వెంకట్రామయ్య. అందువల్ల పాపం ఎప్పుడూ తీరికనేదే ఉండదు! చలనచిత్రాల్లో పనిచేయటంవల్ల కుటుంబ జీవితంలో కొంత అశాంతి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, పని ఎక్కువగా ఉండటం మూలాన స్వేచ్ఛ అనేది తగ్గుతుందనీ ఆయన అభిప్రాయం 'చిన్న నా పొట్టకు శ్రీరామరక్ష" అనుకునే వ్యక్తి కాదు రేలంగి తనకు తోచినంత తృణమో పణమో యధాశక్తి గుప్‌చిప్‌గా దానం చేస్తుంటారు. **మూడు చిత్రాలు పూర్తయిన సందర్భంలో వెంకటేశ్వరా** విశ్వవిద్యాలయానికి నిరాడంబరంగా రు 25,000 —లు విరాళం యిచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. 'ఏవైనా సంస్థల కోసం సహాయ ప్రదర్శనాల్లాంటివి జరిగితే వాటిల్లో శ్రీ రేలంగి ఉచితంగా పాల్గొంటుంటారు

* * *

రేలంగి మాదిరే జూనియర్ రేలంగి కూడా మంచి నటుడే రేలంగి సత్యనారాయణబాబు ప్రకాశ్ ప్రొడక్షన్సువారి బాలానంద చిత్రమాలికలో 'రాజయోగం' అన్నదాంట్లో నాయకుడు ఇప్పుడు వేషాలు వేయకపోయినా ఇంకా చిత్ర పరిశ్రమకు విడాకులు మాత్రం ఇవ్వలేదు

తూనీగ వేగంతో కారు నడపటంలో శ్రీ సత్యనారాయణ నేర్పరిట కూడా తండ్రికి తెలియకుండానే శరవేగంగా కారు నడిపే పోటీలో పాల్గొని బహుమతిని గెల్చుకున్న ఘటికుడు!

శ్రీ రేలంగి వెంకటరామయ్య స్వగ్రామం తూ గో. జిల్లా రావులపాడు. తండ్రి రేలంగి రామదాసు కొలదికాలం క్రిందట స్వర్గస్థులయ్యారు. రేలంగి అత్తవారి ఇల్లు పెంటపాడు. రేలంగి సోదరి ఇప్పుడు కాకినాడలో ఉన్నారు. శ్రీ వెంకటరామయ్యగారికి బంధుప్రీతి అధికం. ఆయన ఇల్లెప్పుడూ వచ్చే పోయే బంధువులతో సందడిగా ఉంటుంది.

అన్నట్లు రేలంగి 'ఆడువారే' గాక 'పాడువారు కూడా. మొదట మొదటలో ఆయన కంఠమే చిత్రాల్లో ఉండి, రానురాను మన కెందుకులే వట్టి చాకిరనుకుందేమో మాధవపెద్ది గొంతునే పనిచేయిస్తుంటుంది తరచుగా ఇతరులకు సాయపడట మంటే ఎంతో సంతోషం రేలంగికి.

మనమందరం వినే ఉంటాం శ్రీ రేలంగి పాడిన పాటేమిటో? అదేవిటీ! ఏ సినిమాలో చెప్మా!

"చిరునవ్వే చాలే


చిత్తయి పోతానే" అంటూ ఆయన పాడిన పాట ఇంకా గుబుల్ గుబుల్‌గా గుండె లదర జేస్తుంటుందీ?

★

(మా ప్రత్యేక ప్రతినిధి ఇంటర్వ్యూ)



తెర జోడి



ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు వారి నియోజకవర్గంలోని లొద్దపల్లివద్ద స్వాగతం

మనమూ-మనరాష్ట్రం | కౌండిన్య

చక్కెర విడుదలయ్యేవసతి లేకపోయినా మరో ఐదు ఫాక్టరీలు: అల్లోపతీ వైద్యంమీద ఆయుర్వేద విద్యార్థుల వ్యామోహం


ఆంధ్రప్రదేశ్‌లో ఆముదాలవలస, చోడవరం, పాలకొల్లు, చిత్తూరు, బోధన్‌లలో కొత్తగా ఏర్పాటవుతున్న సహకార చక్కెర ఫ్యాక్టరీలలో, ఒక్క బోధన్ ఫ్యాక్టరీ మినహా తతిమ్మా నాలుగూ వచ్చే నవంబరునెలలో ఉత్పత్తి ప్రారంభిస్తా యని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య క్రితంవారం పత్రికావిలేఖరుల సమావేశంలో చెప్పారు. ప్లానింగ్ కమీషన్, రెండో ప్రణాళికాకాలంలో మంజూరు చేసిన 39 సహకార చక్కెర ఫ్యాక్టరీలలోనివే ఈ ఐదూ. చెఱకురైతుల చిరకాల అభీష్టం నెరవేరినందుకు, వాణిజ్యపంటను వినియోగించుకో గల మరో ఐదు ఫ్యాక్టరీలు ఏర్పడుతున్నందుకు సంతోషమే. కాని అధికోత్పత్తి రైతులకు అనవసరభారంగా పరిణమించకుండా జాగ్రత్తపడటం అవసరం.

బియ్యం, పొగాకు, మాదిరి పంచదారకూడా ఆంధ్రకు మిగులే. చెఱకు పండించే రాష్ట్రాలలో ఆంధ్రది నాలుగోస్థానం. దాదాపు 2 లక్షల ఎకరాలలో సాలీన 48 లక్షల టన్నుల చెఱకు పండుతోంది. దీన్ని ఉపయోగించి పంచదార తయారుచేసే ఫ్యాక్టరీలు ఇప్పటికే డజనుకుపైగా మన రాష్ట్రంలో ఉన్నాయి. దేశంలోకల్లా పెద్దదైన బోధన్ ఫ్యాక్టరీ కూడా మనదే. ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రంలో 70 వేల టన్నుల పంచదార ఉత్పత్తికాగా నేడీ ఫ్యాక్టరీల మొత్తం ఉత్పత్తి 180 వేల టన్నులు దాటింది. ఇందులో మనకు నెలకు 7,500 టన్నుల చొప్పున సంవత్సరానికి 90 వేల టన్నులు చాలు.

నిజానికి మన రాష్ట్రంలోనేకాదు దేశం మొత్తం మీదనే పంచదార అవసరాలకు సరిపోను అధికంగా ఉత్పత్తి అవుతోంది. గత పదేళ్ళలో చక్కెర ఉత్పత్తి 11 లక్షల నుంచి 25 లక్షల టన్నులకు పైగా పెరిగింది సాగు విస్తీర్ణం రెట్టింపు (52 లక్షల ఎకరాలు) అయింది. మనకు సరిపోగా, 10 లక్షల టన్నులు మిగుల్తుందని శ్రీ పాటిల్ అంచనా. ఎగుమతి అయ్యేదారి లేక, 4, 5 కోట్లు నష్టం భరించి అమెరికాకు చౌకగా 2½ లక్షల టన్నులు అమ్ముకోడం గగనమైంది. ఇది ఇట్లాగే జటిలమైన సమస్యగా ఉంటే పంట తగ్గించుకోవలసి రావచ్చు. బీహార్‌లో చెఱకువిస్తీర్ణం తగ్గించమని పూసాసంఘం సిఫార్సు చేయడమే ఇందుకు తార్కాణం.

ఇటువంటి పరిస్థితుల్లో కొత్తగా మరో ఐదు ఫ్యాక్టరీలు పెట్టుకుంటున్నాము. ఇప్పటికే రాష్ట్రంలో 96 వేల టన్నుల చక్కెర అమ్ముడయ్యే మార్గంలేక నిల్వపడిఉందని, రైతులకు, మిల్లర్లు లక్షలాది బకాయిపడిఉన్నారని వ్యవసాయమంత్రి అంటున్నారు. కొత్త ఫ్యాక్టరీలు దామాషాన అధమం 30 వేల టన్నులైనా ఉత్పత్తి చేస్తాయి. కాగా ఈ సరుకు అంతా ఏంకాను? ధర తగ్గించి ధారాళంగా ప్రజలకు సప్లైచేయగలమా అంటే అది రాష్ట్రప్రభుత్వంచేతుల్లో లేదు. కేంద్రం ససేమి ధర తగ్గించ వీల్లేదంటోంది విదేశాలకా ఎగుమతికాదు. దేశంలోనా చౌకగా అమ్మలేం. అలాంటప్పుడు సహకారపద్ధతిమీదనే అయినా ఈ కొత్తగా పెట్టే ఫ్యాక్టరీలు రైతులకు లాభించకపోగా అనవసరమైన భారంకాదా ? అన్నది విచారించాలి. అది విచారించి ముందే సరుకు వినిమయానికి తగు

(67-వ పేజీ చూడండి)



మ్రింగడం: అందుకు ఆటంకములు

(గత సంచిక తరువాయి)

లేరింగ్సునూ, ఫేరింగ్సునూ కలిపిఉంచే కండరములు కొన్ని దీర్ఘమైన, తీవ్రమైన సంకోచ స్థితినిపొంది మ్రింగడం కష్టం కావచ్చును ఇచ్ఛకు స్వాధీనంకాక, దీర్ఘంగా, తీవ్రంగా, బాధాకరంగా యేర్పడే కండరసంకోచమును 'స్పేజం' (Spasm) అంటారు. ఈ స్థితి కండరములతో నిర్మింపబడిన ఏ అవయవంలోనయినా ఏర్పడవచ్చును ఈ స్థితి ముఖ్యంగా యీ సొఫెగస్‌లోనూ, ప్రేగుల్లోనూ తరచుగానే యేర్పడి, అప్పుడే ప్రాణం పోతుందా అన్నట్లు బాధ కలిగిస్తుంది ఈ స్థితి తరచు ఏర్పడుతూవుంటే, మ్యూకస్‌మెంబ్రేను ఇతర టిష్యూలు నలిగి, అక్కడ పుళ్ళు యేర్పడతవి. ఈసొఫెగస్ ప్రారంభంలో యీస్థితి యేర్పడ్డప్పుడు మ్రింగడమే సాధ్యంకాదు. తరుచు ఏర్పడుతూవుంటే, అక్కడ త్వరలోనే కేన్సరు యేర్పడవచ్చును ఈ సొఫెగస్ మధ్యలో స్పేజం యేర్పడితే గుండెజబ్బువచ్చినట్లుగా నొప్పి యేర్పడి మృత్యువే ఆసన్నమైనట్లుగా రోగులు భయపడి బాధపడిపోతారు. గుండెల్లో డొక్కెవట్టి నీరు కూడా మ్రింగడం సాధ్యంకాదు. వక్కలు, గింజలు, నమలుతున్నప్పుడు ఆ గంతుకంగా యీ స్థితి యేర్పడవచ్చును లేరింగ్సుల సమీపంలో యేర్పడే యీ సొఫెగస్ స్పేజం సాధారణంగా, ముట్లు యెండబోయేముందు, మధ్య వయస్సు స్త్రీలలో తరుచు ఏర్పడుతుంది ఆ రోగి ముద్దగొంతులో గుచ్చుకుంటున్నది అనీ, ఇల్లా కొంతకాలంబట్టి వుంటూ క్రమంగా యీ స్థితి యేర్పడిందనీ చెబుతుంది ఈ రోగిలో రక్తక్షీణత చాలా ఎక్కువగా వుంటుంది. నాలుక తుక్కించి, ఎండివుంటుంది. వేలిగోళ్ళు పైకి ఉబ్బివుండక చెమిచాల్లాగా గుంటపడి వుండవచ్చును. కొంత బాధపడ్డ తరవాత ముద్ద మ్రింగుడుపడుతుంది ఈ లక్షణములు యేర్పడగానే వెంటనే అతి సమర్ధుడైన కంఠరోగ నిపుణుణ్ణి సంప్రదించడం మంచిది.

జీవితసమస్యలు యెరుగక, ఏపనీలేక, ఏం చెయ్యాలో తెలియనంత డబ్బున్న వారిలో సాగుబడివున్నవారిలో చిన్నదానికీ, పెద్దదానికీ, నరములు ఉద్రిక్తమయ్యే గొంతులో కండరములు బిగుసుకుంటూ వుంటవి. ఇది స్త్రీలలో మరీ అధికం. వారు "గొంతంతా బిగుసుకుపోతోంది. వూపిరి ఆడడంలేదు గొంతు వుండ చుట్టుకు పోతున్నది" అని గోల చేస్తారు ఉక్కిరి బిక్కిరి అవుతారు చూసేవారు గల్లంతుపడడం సహజం కాని ఎంత పరీక్ష చేసినా, ఏమీ కనబడదు ఇంతమాత్రం చేత యీ లక్షణములున్న ప్రతివారినీ పరిహసించరాదు సమర్ధులు, అన్ని పరీక్షలు చేశాక ఏమీ లేదని తేలిన తరవాత, తెలిసిన కారణమేమీ కనుపించడంలేదు" అని మాత్రమే చెప్పడం మంచిది తమ కర్థంగానివీ, తమకు కనబడనివీ అయిన వ్యాధులు ఉండనే వుండవనే ధీమావున్నవారు చాలా మంది వున్నారు వారు నిజంగా బాధపడే రోగుల బాధా నివారణ చేయడానికి బదులుగా వారికి అప్పులు సానుభూతి అయినా చూపకుండా చేసినవారవుతారు. లేనివి ఉన్నవని బాధపడ్డా బాధ బాధే అటువంటివారికి మానసిక చికిత్స చాలా మేలు కలిగించవచ్చు. ★

మ్రింగడంలో కష్టం

గతవారం మ్రింగడంలో బాధ కలిగించే రోగ పరిస్థితులను గురించి కొద్దిగా తెలుసుకున్నాము మ్రింగడం బాధాకరంగా వుండడం వేరు. మ్రింగడంలో బాధ లేకపోయినా మ్రింగడం కష్టంగా వుండడంవేరు.

నోటిలోకి పోయిన ఆహారం లాలాజలంతో మిళితమై, దంతముల క్రింద నలిగి, కబళంగా (ముద్దగా) మారి, ఫేరింగ్సులో గుండా క్రిందవున్న "ఈ సొఫెగస్" అనే నాళంలోకి పోతుందని యిదివరకే తెలుసుకున్నాము. నోటిలోనూ ఫేరింగ్సులోనూ ఏ యే పరిస్థితులలో మ్రింగడం బాధాకరంగా వుంటుందో తెలుసుకున్నాము. బాధకలగడానికి ప్రధానకారణము, తీవ్రస్థితిలోనో (Acute stage) దీర్ఘస్థితిలోనో (Chronicstage) ఉన్నఇన్‌ఫ్లమేషను కారణం. ఈ రోగస్థితి, దేహంలోనేఉన్న రోగ నిర్మూలన శక్తివల్లనో, చికిత్సవల్లనో తేలికగా నివారించదగ్గది. కాని ఇన్‌ఫ్లమేషనేకాక, యింకా అనేక కారణములవల్ల మ్రింగడం బాధాకరమూ, కష్టసాధ్యమూ, అసాధ్యమూ కూడా అవుతుంది. ఆ స్థితి ఎక్కువగా యీ సొఫెగస్ (Oesophagus) వ్యాధిగ్రస్తమైనప్పుడు ఏర్పడుతూ వుంటుంది. ఆ రోగ స్థితులు అర్థం చేసుకోవాలంటే, ఈసొఫెగస్ నిర్మితిని (Structure) గురించి, దాని ధర్మములను గురించీ (Functions) దానికీ, దాని పరిసరములలోవున్న అవయవముల పరస్పర సంబంధమును గురించి కొద్దిగా తెలుసుకోవడం చాలా అవసరం

మానవ దేహంలో వక్షభాగాన్ని (Thorax) నిలువుగాకోస్తే అందులో ఏ యే అవయవములు పరస్పర సంబంధం కలిగివుంటవో చూడవచ్చు.

వక్షభాగంలో ముందు వైపున ట్రాకియా, దానికి వెనుక ఈసొఫెగస్, దాని వెనుక వెన్నుపూసల వరస, కనుపిస్తవి ఈసొఫెగస్ క్రింది భాగానికి ముందు హృదయము, దానికి సంబంధించిన ప్రధాన రక్తనాళములు వున్నవి ఈ నిర్మితులన్నీ ముందున్న స్టెర్నం (Strenum) అనే గుండె యెముకనుండి వెనుకవున్న వెన్నుపామువరకు ఏర్పడివున్న ఒక సందివంటి నిర్మితిలోవున్నవి ఈ నిర్మితిని మిడియాస్టినం (Mediastinum) అంటారు. దీనిలో ఉట్టిలోవున్న చట్లలాగా పై నిర్మితులన్నీ వ్రేలాడుతూ వుంటవి చట్లమధ్య ఖాళీ ప్రదేశములు వుంటవి కాని యిక్కడ ఆ ఖాళీ ప్రదేశములు వుండవు అనేక అవయవములను కలిపి వుండడానికై ఏర్పడిన ఒక రకమైన టిష్యూతో యీ ఖాళీ ప్రదేశములు నిండివుంటవి ఈ మిడియాస్టినమకు రెండు ప్రక్కలా వూపిరితిత్తులు వుంటవి శ్వాసకార్యంలో వూపిరితిత్తులు పెద్దవీ చిన్నవీ అవుతూవుంటవి హృదయస్పందనంలో హృదయం పెద్దదీ చిన్నదీ అవుతూ వుంటుంది. మ్రింగుతున్నప్పుడు ఈ సొఫెగస్ ఉబ్బుతూ తగ్గుతూ ఉంటుంది. ఊపిరితిత్తులలోనూ గుండెలోనో నీరు, చీము చేరినప్పుడు అక్కడ కణుతులు, గ్రంధులు, ఏర్పడ్డప్పుడు ఈ నిర్మితులన్నీ కదులుతూ వుంటేనే గాని వీలులేదుగదా. అందుకు వీలుగా మిడియాస్టినం, మెత్తనిధాతువుతో నిర్మితమై వుంటుంది, అవసరాన్నిబట్టి కదులుతూ వుంటుంది.

ఈ సొఫెగస్ శిరస్సులోవున్న నోటినీ, ఉదరం (Abdomen)లోవున్న జఠరకోశాన్నీ(Stomach) కలిపే ఒక నాళము అదిపై భాగములో ఇచ్ఛాధీన కండరములతోనూ, క్రిందభాగములో అనిచ్ఛాధీన కండరములతోనూ తయారైందని ఇదివరకే తెలుసుకున్నాము. ఆ కండరముల సంకోచ వ్యాకోచములవల్ల ఏర్పడే తరంగ చలనం (Peristatisis) వల్ల ఆహారం కడుపులోకి ప్రవేశిస్తుందనీ కూడా తెలుసుకున్నాము అంటే నోటిలోనుంచి ఆహారం కడుపులోకి ప్రవేశించాలంటే ఈ సొఫెగస్ తరంగ చలనశక్తి కలదై వుండాలి దానిలోపలగాని, దాని పరిసరములలోగాని ఆతరంగ చలనమునకు ఆటంకము కల్గించే పరిస్థితులు యేమీ ఉండకూడదు. అటువంటి పరిస్థితులు ఏర్పడ్డప్పుడు మ్రింగడంలో రెండవదశ, బాధాకరమూ కష్టసాధ్యమూ కూడా అవుతుంది ఆ పరిస్థితులు ముదిరిపోయినప్పుడు అసాధ్యం కూడా అవుతుంది

"ఈ సొఫెగస్" అన్న మాట కొద్దిగా నోరు తిరగని మాట అల్లాగే "విష్వక్సేనుడు" నోరు

(56 వ పేజీ చూడండి)

హరివంశము

సాందీపనిపర్వం - 29

(గతసంచిక తరువాయి)

మహానందునకు నవ్వు వచ్చినది. "వాచాల ! సత్యము చెప్పవలెను" అనినాడు. అని మరియు ఇట్లు లనినాడు : "వాచాల ! శౌండ్రకునకు సత్యకాముని కథ తెలియునా !"

"వాచాల ! మనకు ఎట్లు తెలియును."

"అయిన వాచాల ! మేము చెప్పెదము. శౌండ్రకుని, వాసుదేవుని వినుమనుము."

"మహారాజ ! శౌండ్రక ! వాసుదేవ ! మహానంద బ్రాహ్మణు డేమియో వినుమనుచున్నాడు."

"వాచాల ! వినుచుంటిమి."

"శౌండ్రక ! సత్యకాముడు జబలాపుత్రుడు. వాడు పెద్దవాడైనాడు. వానికి చదువుకొనవలయునని పుట్టినది. వాడు తల్లిని అడిగినాడు. "అమ్మా ! నేను బ్రహ్మచర్యమును వహించి గురుకులమున వసించెదను. నా గోత్రమేమి ?" ఆమెకు వాని గోత్రమేమియో తెలియదు. ఆమె బహుపరిచారిణి. యౌవనములో వానిని కన్నది. తండ్రి ఎవ్వరో దానికి తెలియదు. ఆమె పేరు జబల కదా! ఆమె అన్నది : నీకు సత్యకాముడని పేరుపెట్టితిని విన్ను గురువులు "నీవు ఏ గోత్రము వాడవు. నీవు ఎవ్వడవు" అని అడిగినచో, నేను జబలాపుత్రుడను, జాబాలుడను, సత్యకాముడను అని చెప్పుము: అన్నది. సత్యకాముడు 'వల్లె' యని హారిద్రుమంతుడైన గౌతముని సమీపించినాడు. సమీపించి "భగవన్ ! నీ యొండను శుశ్రూష చేయుగా వచ్చినాను" అని చెప్పుకొనినాడు. గౌతముడు ఏమనినాడు : "సౌమ్య ! నీవు ఎవ్వరవు ? నీ గోత్రము ఏమిటి ?" అని వాడు సత్యకాముడు నిజమును చెప్పినాడు "భగవన్! నేను ఏ గోత్రమువాడను! నాకు తెలియదు నా తల్లి యిట్లు చెప్పినది : "బిడ్డ ! నేను బహుపరిచారిణిని యౌవనమునందు నిన్ను కనినాను నీ గోత్రము ఏమియో నేను ఎరుగను. నేను జబలను కావున నీవు జాబాలుడ వయినావు నీకు నేను సత్యకాముడని పేరు పెట్టితిని నీవు సత్యకాముడవు జాబాలుడవు" కావున ఆచార్య గౌతమ ! నేను సత్యకాముడను జాబాలుడను."

"గౌతముడు ఆలోచించినాడు. "వీడు నిజముగా సత్యకాముడు. నిజముగా బ్రాహ్మణుడు అబ్రాహ్మణుడే అయినచో ఇట్లు చెప్పజాలడు." అప్పుడు ఆయన వానితో ఇట్లు లనినాడు "సౌమ్య ! సమిధం ఆహర ! త్వా ఉపనేష్యే. సత్యాదగాత్." అని సత్యకాముని అప్పుడు ఉపనీతుని చేసినాడు. ఆయనకు కృశించిన గోవులు, అబలము లయిన గోవులు కొన్నివే యున్నవి వానిని చూపి ఆయన సత్యకామునితో అనినాడు. 'సౌమ్య ! ఈ గోవులలో ఒక నాల్గు వందల గోవులను ఏరుకొని, తోలుకొనిపోయి అవి వేయి యగుదాక ఆశ్రమమునకు రాకుము". సత్యకాముడు అట్లులనే ఆయనను శుశ్రూషించినాడు. ఆ గోవులు వేయి యగుటకు కొన్ని సంవత్సరములు పట్టినది. అప్పుడు గాని గౌతముడు సత్యకాముని అధికారిగా నిర్ణయించలేదు. శౌండ్రక! వాసుదేవ ! నీవును నిజమును చెప్పవలయును. గురువులను శుశ్రూషించవలయును. మరి విద్యయన్న మాట లనుకొంటివా !"

"వాచాల ! విద్య యనిన మాటలని అనుకొన్నామా మనము. అనుకొనలేదు. నిజము చెప్పుచున్నాము. మేము ఇంతవట్టు ఏ గురువువద్దను శుశ్రూషించలేదు. ఒక్క సంవత్సరము గదా శుశ్రూషించవలయును. వాచాల! ఆచార్య సాందీపనితో అనుము. తాము ఒక వాసుదేవుని శిష్యత్వమును అంగీకరించి మరియొక వాసుదేవుని తిరస్కరించుట యెట్లు? అతడు విద్యకోసము వచ్చెను. మేమును విద్య



కోసము వచ్చితిమి. అతడు ఎవ్వరు ? ఎవ్వరును కానివాడు. మేము అసలు వాసుదేవులము. అతని తండ్రి వసుదేవు డగుటవలన వాసుదేవుడైనవాడు, అతడు. మేము సరాసరియు వాసుదేవులము. అతనికి రాజ్యార్హత లేదు. మేము సాక్షాత్ రాజ్యాధిపులము ఏల తిరస్కరించుచున్నారు. వాచాల ! ఆవాసుదేవుని శిష్యునిగా సంగీకరించిన గురువు మనకు గురువే కాడు. అసలు అతడు వాసుదేవుడా ! నేను వాసుదేవుడను. అసలు ఈయన గురుస్థానీయు డగునా ! ఈయనను మేము తిరస్కరించుచున్నాము వేర గురువును చూచుకొందుము శౌండ్రకునకు గురువుగా నుండు భాగ్యమును దయచేయుగా మేము వచ్చినాముగదా ! ఆ అదృష్టము ఆయనకు లేదు. ఆయన మమ్ము తిరస్కరించుట యేమి ! మేము క్షత్రియులము మూర్ధాభిషిక్తులము. మేమే తిరస్కరించెదము తిరస్కరించుచున్నాము "

సాందీపని మాట్లాడలేదు మరి యెవ్వరును మాటలాడలేదు. శౌండ్రకుడు మరల ఇట్లు అనినాడు . "ఆచార్య సాందీపని! మేము ఇప్పుడు శౌండ్రకులము మాత్రమే అనతికాలమున కాశికాధినేతల మగుదుము. అప్పుడు నీ ఆశ్రమము నిచ్చట నుండ నీయము. ఇది మా ప్రతిజ్ఞ."

"శౌండ్రకుడు మరి యెవ్వరి వంకను చూడలేదు. విద్యామందిరమును, వదిలి బయటికి వచ్చినాడు. వాచాలుడును, మహానందుడును గూడ అతనిని అనుసరించినారు. వాకిటివరకు వచ్చుదాక నతడు మాటాడలేదు. వాకిటిలో ఆగి వాచాలునితో ఇట్లు లనినాడు : "వాచాల ! మహానందబ్రాహ్మణుడును చదువుకొన్న వానివలె నున్నాడు. మనకు గురుత్వము వహించునేమో అడుగుము."

"మహానంద బ్రాహ్మణ ! మాకు నీవు గురుత్వము వహించెదవా ?"

"అవశ్యము. అవశ్యము. నేను ఆశ్రమము లేనివాడను. ఆశ్రయము లేనివాడను."

"వాచాల ! మన గృహములయందుననే ఆ గురుత్వమును నెరపవచ్చునని చెప్పుము

"మహానంద బ్రాహ్మణ ! మా గృహములయందుననే ఆ గురుత్వమును నెరపవచ్చును."

"అవశ్యము. అవశ్యము అట్లులనే కానిచ్చెదను.'

"వాచాల ! అప్పుడు సంవత్సరము శుశ్రూష యుండదు."

"మహానంద బ్రాహ్మణ ! ఉండదు."

"అవును అవును. వెంటనే పాఠములు ప్రారంభింతుము."

"వాచాల ! మహాప్రసాదమని చెప్పుము."

"మహానందబ్రాహ్మణ ! మహాప్రసాదము."

"అవును. అవును మహాప్రసాదము "

శౌండ్రకుడు రథము అధిరోహించినాడు. వాచాలుడును రథమును అధిరోహించినాడు రథము కదిలిపోయినది. వాకిట మహానందు డొక్కడును మిగిలినాడు. అతని కేమియు తోచినదికాదు తాను ఇప్పుడు ఏమి చేసినాడు! శౌండ్రకునకు గురుత్వమును అంగీకరించినాడు. ఇది తాను ఏమైనను ఆలోచించి చేసినాడా! అదియే అతనికి తెలలేదు శౌండ్రకుడు కోరగా తాను సరియేనన్నాడు ఎగతాళికి అనినాడు. నిజముగా శౌండ్రకుడు తన్ను గురువుగా రమ్మన్నచో తాను ఏమి చేయవలెను సాందీపనికి ఏమని చెప్పవలెను మరియు తన గురుత్వమేమి గురుత్వము. శౌండ్రకుని శిష్యత్వమేమి శిష్యత్వము. మరి తాను ఎందులకు గురుత్వము నంగీకరింతుననినాడు శౌండ్రకునియందు తనకు జాలియా ! ఆ అహంకారి యనిన జాలి ఎందులకు ? అదియే తనకు విచిత్రమనిపించినది ఇప్పుడు పోయి తాను సాందీపనితో ఏమి చెప్పవలెను ? అతడు ఆలోచించినాడు !"నేను ఇప్పుడు సాందీపనివద్ద కేపోను" అనుకొనినాడు మరియు శౌండ్రకునిగురించి ఆలోచించినాడు శౌండ్రకుడు తీక్ష్ణుడు. మందాధికారి మేగాని, మందబుద్ధికాడు. వానిలో మరియు నొక విచిత్రమున్నది

(55-వ పేజీ చూడండి)

హారీత శివశర్మ



"మరీ అంత దురుసుతనం పనికిరాదు చంద్రమౌళీ! కస్టమర్లమీద ఎగిరి పడొద్దని లక్షసార్లు చెప్పాను. సుబ్రహ్మణ్యం పొగరుబోతని నాకూ తెలుసు. వాడినేమన్నా నేరుగా మొదలియారుతో చెప్తాడు. ఆయన నామీద విరుచుకుపడతాడు! ఏదో సర్దుకుపోవాలి. . . . . ."

"అది కాదండీ! వాడెప్పుడూ అంతే. అవతలంతమంది కాచుక్కూర్చునుంటే తన పని ముందు ముగించలేదని చాలా అసహ్యంగా మాట్లాడాడు. దాంతో నాకు చిరాకేసిగొచ్చి కొంచెం ఆగమన్నాను. అప్పటికీ వినిపించుకోపోయేసరికి కొంచెం గట్టిగా చెప్పాల్సొచ్చింది. శనివారం ఎంత హడావుడిగా ఉంటుందో మీకు తెలుసుగదా!" అన్నాడు చంద్రమౌళి.

సోమవారం బాంకికి రాగానే శనివారం తను ఎవరిమీదో విసుక్కున్నాడని ఏజంటు అనంతరావు ఇలా మందలించడం అతని కేమాత్రం నచ్చలేదు ఆ సుబ్రహ్మణ్యంతో ఇంతకుముందు జరిగిన ఘర్షణలకే తనకీ ఏజంటుకూ వాద వివాదాలు జరిగాయి. మొదలియారు ఒక పెద్ద కంపెనీకి మేనేజరు. వాళ్ళకి తమ బ్రాంచిలో ఎకౌంటు ఉంది వీలైనంతవరకూ అతనికి కోపం తెప్పించకుండా ఉండటం మంచిదని అనంతరావు అనేవాడు. కాని ఆ శనివారం సుబ్రహ్మణ్యం ప్రవర్తన ఎటువంటి వాడికైనా కోపం తెప్పించకమానదు. మళ్ళీ ఈ విషయంలో ఏజంటు తనను తప్పుపట్టడం అతనికి బాధ కలిగించింది.

"శనివారాలు నీకు పని వత్తిడి ఎక్కువగానే ఉంటుందని నాకూ తెలుసునోయ్. కాని కస్టమర్లతో మర్యాదగాఉండే బాధ్యత నీకుందని గ్రహించడం మంచిది" అని అనంతరావు ఇంకా ఏదో చెప్పబోతూన్న చంద్రమౌళిని తన గదిలోంచి పంపించేశాడు. చంద్రమౌళికి చివరకు అనంతరావు చేసిన ఉద్బోధన మరీ చిరాకెత్తించింది. ఆ బ్రాంచిలో తనకంటే శ్రద్ధగా పనిచేసేవారు ఎవరూ లేరని అనంతరావుకీ తెలుసు. అయినా చీటికీ మాటికీ పిలిచి మందలిస్తూ ఉంటాడు చంద్రమౌళి వెళ్ళి తన సీటులో కూర్చున్నాడు.

ఆరోజు కూడా డబ్బు మార్చుకునేందుకు చాలా మందే వచ్చారు. 'రిసీట్సు' గుమాస్తా కుప్పుస్వామి సెలవుమీద ఉన్నాడేమో, పేమెంటు క్లర్కు చంద్రమౌళికి అతని పని కూడా తగిలింది వచ్చిన వాళ్ళ మొహాల వైపొకసారి చూశాడు. పొగాకు బుగ్గనుంచి సన్నగా నవ్వుతూ తన వైపే చూస్తున్న సుబ్రహ్మణ్యం కనిపించాడు. చంద్రమౌళి చిరాకు అధికమైంది మాట్లాడకుండా ముందు రిసీట్సు తీసుకోడం ప్రారంభించాడు.

(47-వ పేజీ చూడండి)



చలన చిత్ర రచన వచన వ్యాసంగర రంగంపై
సంగరం గరంగరాలు చెయ్యడాలు కొయ్యడాలు
పొంగరం గరంగరాలు పొయ్యడాలు తియ్యడాలు
రంగు హంగు పాట మాట చెపడాలు, వేపడాలు
శ్రుతులు లయలు కలపడాలు యతులు మితులు మీరడాలు
బా॥ సూత్రాలెప్పనడాలు బా॥ తౌహరత్ నూరడాలు
అక్షరమా॥ల ఆడడాలు, ద్వ్యర్థులు ఢీ కొట్టడాలు
డైలాగులు కుట్టడాలు, 'ట్వింటి' చించి పొయ్యడాలు
'మాటలు' దక్కించుకోవడాలు మాట దక్కడాలు
'మాటల్తో పనషరా నాయనా! మరేవిటుంటే మజా కా' అనుకున్నావట్రాబాబూ

శతావధాని 'సముద్రాల' చలచిత్రసీమలో శతసహస్రావధాని
సినీజన రంజన సీమకు ఆయన కలం రాజధాని
"సాధించడం మాటలు కాద"న్న దాన్ని – సినీవన కవనాన్ని
మాటలతోనే జయించి మించిన వాగ్దాత ; వాగ్మి.





వనితా వాణి

తనముగా ఉత్తరాలు చదువుట, అనే జబ్బు మీ రిచ్చిన 'వ్యాసౌషధము' వలన కొంతమందికైనా తగ్గుతుం దని ఆశిస్తాను

నండూరి శౌరిబాబురావు (గుంటూరు)

* * *

ఉత్తరాల దొంగలు ఉంటారనేది సత్యం ఆ విష యాన్ని నిరూపించి దానివల్ల అలవడే చెడ్డ గుణం గురించి వ్రాసిన రచయిత్రి గారితో నేను ఏకీభ విస్తున్నాను.

పిల్లలికి కూడా ఇలాంటి చెడ్డగుణం అలవడటం తేలికే కాని అది చిన్నతనంలోనే మాన్పించ జెయ్యాలి పోనీ చిన్నపిల్లలే కదా అని ఊరు కొంటే చిలికి చిలికి గాలివాన అయినట్లు పెద్దయ్యే సరికి మనమాట వినకుండా పోతారు. కాబట్టి పిల్లలను చిన్నతనంలోనే ఆ దురలవాట్లనుండి బైటపడవెయ్యాలి

మెండు పార్వతి (విజయవాడ)

* * *

విరళగారి పొరిగింటి బామ్మగారి లాటివారే మా ఊరిలో కూడా కొందరున్నారు. అందరూ ఎవరి ఉత్తరాలకి వాళ్ళు ఎదురుచూస్తుంటే వీళ్ళేమో యితరుల ఉత్తరాలకి తహతహ పడ్తూంటారు. మా వూరిలో పోస్టుమేన్ లేడులెండి అందుకని మాఊరివాళ్లెవరైనా పోస్టాఫీసు కెళ్లితే మొత్తము అందరి ఉత్తరాలు వాళ్లకే యిస్తారు. బుద్ధిమంతు లైతే తెచ్చి యిస్తారు లేకపోతే కార్డులు చదువు కుని ఇస్తారు కవరైతే, వాళ్ల పుణ్యమా అంటూ మాయమైపోతై. ఇట్లా మావి చాలా కవర్లు పోయాయి ఇప్పుడు పోస్టుమేన్ వచ్చిన తరువాత ఆ బాధ లేదులెండి

ఎస్ ప్రమీలాదేవి (ఎల్ కె ఫారం)

* * *

''ఉత్తరాల దొంగలు'' వ్యాసం తప్పక మా క్లాసు అమ్మాయిలకి చూపించి చదివిస్తాను. ఎందు కంటారా ఈమధ్యనే అంటే ఒక నెల రోజుల క్రిందట నేను మా 'ఫ్రెండ్' కి ఉత్తరం ఒక తెల్ల కాగితంమీద వ్రాసి కవరులో పెట్టకుండా పుస్త కంలో పెట్టి ఉంచాను ఆ అమ్మాయిది హైద్రా బాద్ ఆ పుస్తకం క్లాసుకి తీసుకెళ్లాను. నా వెనుక బెంచీలో అమ్మాయి తీసుకొని, అందులో ఉత్తరం తీసి ఏమీ ఎరగనట్టు పుస్తకం ఇచ్చేసింది. నాకేం తెలుసు ఆ అమ్మాయి తీసినట్లు నా హైద్రా బాద్ 'ఫ్రెండ్' కి ఏదో తమాషాగా రాసాను నా గురించే రాశాను నేను కడపకు రావడం కొత్త. అందులో కొత్త స్కూలు. మా క్లాసులోని అమ్మా యిలు మొత్తం పదిమంది ఉన్నారు మిగతా వారంతా మగపిల్లలు ఆడపిల్లలందరూ నేను రాసుకున్న ఉత్తరం చదువుకొని నన్ను ఏడిపించడం మొదలుపెట్టారు నేను మొదట్లో ఏమిటో అను కునేదాన్ని మర్నాడు నేను ఉత్తరం చూచు కుంటే ఎక్కడా కనబడలేదు ఐదు నిమిషాలు ఆలోచిస్తే అసలు విషయం తెలిసింది వాళ్ల నడిగి ఉత్తరం తీసుకుందామంటే క్రొత్త అవడం వల్ల నాకు కొంచెం భయంగా ఉంది ఎవరైతే వాళ్లను అడిగాను అందరూ మాకు తెలియ

''స్త్రీలూ - సినిమాలూ''

పి. అనసూయగారు వ్రాసిన ''స్త్రీలు—సిని మాలు'' అన్న వ్యాసం నన్నెంతో ఆకర్షించింది. నాకుకూడా సినిమా వ్యామోహం ఎక్కువ. ఏ సినిమా ఎడ్వర్టయిజమెంట్ చూసినా, ఆ సినిమా ఎప్పుడు చూస్తానా అనే తహతహ ఎక్కువవు తుంది. నాకు తోడు మా అక్కయ్య కూడా ఉంది. మా బావ కేంప్ కెళ్ళినప్పుడల్లా మా యింటికి వస్తుంది బావ, తనూ చూడరు మా అక్క య్యనూ పంపరు సినిమాలకు

అందుకని ఆయన కేంప్ కెళ్ళినవుడల్లా మా యింటికి వచ్చి సినిమాకు వెళ్తుంది. కనీసం వారాని కన్నా, 15 రోజులకన్నా కేంప్ కెళ్తూవుంటారు. 2, 3 రోజులదాకా రారు. ఆయన ఎటూ వెళ్ళ న్నివ్వరుకదా అని ఒకటి, రెండు సినిమాలు చూస్తుంది మా అన్నయ్య అంటూ వుంటాడు: ''బావ కేంప్ కెళ్లేది ఈమెని సినిమాలకు వెళ్ళమనే'' అని. నిజంగా ఈ సినిమా పిచ్చి మనుష్యులను పాడు చేస్తోంది. అబద్ధమాడైనా సినిమా చూడాలని పిస్తుంది సినిమాలు రోజు, రోజుకీ ఎక్కువవు తున్నాయి. ఇలాంటప్పుడు ఈ వ్యాసం రాసి దాని లోని నిజా నిజాలు బయటపెట్టినందుకు సోదరి పి. అనసూయగారికి నా ధన్యవాదాలు.

మెండు పార్వతి (విజయవాడ)

* * *

ఈ రోజులలో స్త్రీలుపడే అవస్థలు, యాత నలు చాలా చక్కగా వ్రాసినారు. అలా అని అందరు ఇలా చేయరు. కొంతమందికి మాత్రమే ఈ సినిమా పిచ్చి! మొగవాళ్ళు వాళ్ళు వెళ్లేటప్పుడు కూడా తీసుకువెళితే స్త్రీలకు ఇలాంటి అవస్థలు ఉండవు. మగవారికి వీలు కుదరకపోతే ఇష్టపడి పంపినాకూడా ఎటువంటి బాధ ఉండదు. మగ వారి మనస్తత్వము తెలుసుకొని మనలుకొన్నేస్త్రీలు ఎటువంటి ఇబ్బందులకు పాల్పడరు. అలాగని స్త్రీలను కూడ వారి అభిరుచులు గమనించి ఒకరిని ఒకరు అర్థముచేసుకొంటే ఏ ఇబ్బందీ ఉండదు.

కె. సూర్యనారాయణమ్మ (మద్రాసు)

* * * *

''స్త్రీలూ—సినిమాలు'' వ్యాసం చదివాను చాల బాగా వ్రాసినారు కొందరు ఒక పూట భోజనము లేకపోయినా ఫర్వాలేదు కాని సినిమా చూడకుండా ఉండలేరు. ఈ వ్యాసం చదివాక వారికి కాస్త బుద్ధివస్తుందని అనుకుంటాను

ఎస్ కళావతి (లక్కవరపేట తాలూకా)

* *

''స్త్రీలు—సినిమాలు'' వ్యాసం చదివాము మగవాళ్ళ కన్నా ఆడవాళ్ళకే సినిమాపిచ్చి ఎక్కువని వ్రాశారు. సినిమా హాల్లోచూస్తే మగవాళ్ళే ఎక్కువమంది కనవడతారుకదా! ఆడవాళ్ళని గురించే వ్రాయటం బాగులేదు. ఎంతమంది మగవాళ్ళు ఆఫీసులనుంచి ఇంటికి రాకుండా రాత్రి సినిమాచూచి ఇంటికి వస్తున్నారు? వాళ్ళకోసం 10 గంటలదాకా భోజనంచెయ్యకుండా ఆఫీసునుండి ఇంటికి రాలే దని ఎదురుచూచే స్త్రీలు చాలామంది ఉన్నారు ఇంటికివచ్చి ఈ రోజు పని ఎక్కువ వుండటంచేత ఆలస్యమైనదని అబద్ధాలుచెప్పే పురుషులు చాలా మంది ఉన్నారు. సినిమా విషయంలో స్త్రీలూ—పురుషులు సమానంగానే ఉన్నారు. అనసూయగారు స్త్రీలనిగురించే ఎక్కువగా వ్రాయడం బాగు లేదు.

టి. శైలజ, గిరిజ (మద్రాసు)

ఉత్తరాల దొంగలు

'విరళ'గారు మంచి 'టాపిక్' ఎంచుకున్నారేగాని, దానిని విశదీకరించి వ్రాయలేకపోయారు. ఆరేళ్ళ వాళ్ళబాబుకి వుత్తరాలు చదివే అలవాటు లేదని వ్రాశారు. అసలు అంత చిన్నకుర్రాడికి ఉత్త రాలు చదివే అలవాటు వుండడం, వుండకపోవడం అసందర్భంగా వున్నట్టు తోస్తోంది. అదీగాక ఆ బామ్మగారు ఆరేళ్ళ పిల్లాడితో చదివించుకొని వినడం మరీ చోద్యంగా వుంది.

ఆరాధ్యుల లక్ష్మి (తిరుపతి)

* * *

'ఉత్తరాలదొంగలు' అనే వ్యాసము చాలా బాగుంది. దొంగతనంగా ఉత్తరాలు చదివేవారికి సిగ్గు తప్పకుండా వస్తుందనుకుంటాను. అసలు దొంగతనంగా ఉత్తరాలు చదవటము (కొంత మంది) విద్యార్థులకు కూడా ఒక దుర్గుణమే మా కాలేజీకి ఏదైనా ఇన్‌లాండ్ లెటర్‌గాని, కవరు గాని వచ్చిందంటే బతకనివ్వరుకదా!! దొంగ

దంటే మాకు తెలియదన్నారు నాకు భలేకోపం వచ్చింది ఆ కోపంలో వాళ్లను ఏమన్నానో నాకే తెలియదు అప్పటినుండీ ఇప్పటివరకూ వాళ్లకు నేనంటే భయం (మగపిల్లలకు కూడా లెండి.)

పి సత్యవతి (కడప)

*   *   *

"విరళ" గారు వ్రాసినట్లుగా ఉత్తరాల దొంగలు చాలామంది ఉన్నారు. వాస్తవంగా పిల్లలలో ఈ అలవాటు చాలా తక్కువ. కానీ పెద్దవారిలో ఈ పొరబాటు, అలవాటుగా చలామణి అవుతూ, చేజిక్కినప్పుడు నలుగురిలో అవమానం పాలౌతుంటారు ఇటువంటి ప్రబుద్ధుడు మా చుట్టాలలో ఒకడున్నాడు మాటలలో గట్టివాడు, చేతలలో మట్టివాడు. అతిముఖ్యమైన ఉత్తరాలను సరిగా ఉన్నాయో లేదోనని ఓసారి తనిఖీచేసి యిస్తూఉంటాడు, అంతే

ఆర్ కె అన్నపూర్ణాదేవి (యర్రగుంట్ల)

నా జూ కు తి ళ్ళు

బాగా తినేవారు "నాజూకుతిళ్ళ" తినేవారి ప్రక్కన కూర్చుని మొహమాటంకొద్దీ భోజనమైందని లేస్తారు వారు అర్ధాకలితో, నిస్సత్తువతో ఉంటారు ఇటువంటివారిని చూస్తే జాలి కలుగుతుంది ఈ వ్యాసము చదివైన, నాజూకు తిండి తినేవారికి బుద్ధివస్తుం దనుకుంటాను

కె హెచ్ కోకిల (గుత్తి)

*   *   *

"నాజూకుతిండ్లు" చాల బాగుగ ఉన్నది ఇటువంటి వ్యాసములు వ్రాసినయెడల స్త్రీలు చదివి బాగుపడు అవకాశము ఉన్నది

ఎ రత్నపుష్ప (వంగినేనిపల్లి)

*   *   *

ఈ వ్యాసం చదువుతూవుంటే నాకు ఆరేళ్లనాటి సంగతి జ్ఞాపకం వచ్చింది. మా బంధువు లింటికి వడుగుకు వెళ్లాను. అక్కడ ఒకామె అయిదు నిమిషాలకు ఒక చీర మార్చిందంటే నమ్మండి ఇహ రాత్రి భోజనం ముందు కూర్చుంది ఏదో కూరా, చారూ, కమ్మని పొడి, పచ్చడీ వేశారు ఈ కూర బాగులేదు ఈ పొడి వాసన వస్తున్నది అని ప్రక్క విస్తళ్లలో పడుతుందని కూడా లేకుండా చెయ్యి విసిరి లేచింది.

ఇకనుంచి సి. రాధగారు వ్రాసిన వ్యాసం చదివైనా ఇలాంటివారు నలుగురిలో కూర్చున్నప్పుడైనా సమంగా భోంచేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి లక్ష్మీరామం (హైదరాబాదు)


*   *   *

"నాజూకుతిండ్లు" అనే వ్యాసము చదువుతుంటే నా అనుభవము ఒకటి జ్ఞాపకము వచ్చింది. బాగా భోంచేసేవాళ్లదగ్గర భోంచేయాలన్నా కష్టము. మరీ నాజూకుగా తినేవాళ్ల దగ్గర భోంచేయాలన్నా ఇబ్బంది ఒకమాటు మా పక్కింటి అమ్మాయి మా యింటికి భోజనానికి వచ్చి, మా నాన్నగారు వేసుకున్న పచ్చడిని చూసి, ఆ పచ్చడి మా యింటిల్లిపాదికీ సరిపోతుంది అన్నది. నాకు ఎంత ఆశ్చర్యము కలిగిందో! ఇంతకూ వారు పచ్చడి వేసుకుంటారా, లేక వాసన చూసి వదిలేస్తారా అనిపించింది ఈమధ్య మా చెల్లెలు నాజూకు తిండికి పోయి ఆరోగ్యము చెడగొట్టుకొని, నీరసంగా తయారైంది. కనుక నాజూకు, ఫాషను అనుకొని మా చెల్లెలులా భోంచేసే సోదరీమణులు భోజనము బాగా చేసి ఆరోగ్యము జాగ్రత్తగా కాపాడుకుంటారని తలుస్తాను

వసంతాప్రకాశ్ (ఒంగోలు

★

ఎప్పుడూ ఇంతే— 101   శంకర్




కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన
రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం
రాకుండాకూడా కాపాడుకోండి!
ఎందుకంటె : ఒక్క సారి తోముకొంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85 % వరకు తొలగించును
కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వమెన్నడూ తెలియచేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది !
ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చేవగలదైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది !
పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి !
మీకు పౌడరు కావాలంటే,
ఈ లాభములన్నిటిని మీరు
కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా
పొందగలరు.../ఒక డబ్బా
నెలలు వస్తుంది
COLGATE
TOOTH POWDER
కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
✔ నోటి దుర్వాసనను పోగొట్టును
✔ దంతక్షయమును నిరోధించును
✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును
COLGATE
DENTAL CREAM
నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు
ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.
DCG.31QT TEL.

శ్రీమతి రాధారాఘవ్

నాగరికులు

అధునాతన పద్ధతుల్లో అలంకరించుకుని, టిప్‌టాప్‌గా తయారై, వేషంలో ఆడంబరత ఉట్టిపడుతున్న మనుష్యులను చూసిన వెంటనే మనం తక్షణం చెప్తూ ఉంటాం—"వాళ్ళు చాలా నాగరికంగా ఉన్నారు" అని. అదే వేషంలో ఏ పటాటోపం లేకుండా, మోటుగా సామాన్యంగా తయారయే వ్యక్తుల విషయంలో అయితే "వారు నాగరికులు" అని అనడానికి మనం చస్తే అంగీకరించం అలా అంగీకరించడానికి మన ఆత్మగౌరవం, చదువు, సభ్యత, సంస్కారం అన్నీ అడ్డొస్తున్నట్టుగా ఫీలవుతాము.

మనం విద్యనీ, ధనాన్నీ, ఆడంబరాన్నీ, సంఘంలో స్థానాన్నిబట్టి నాగరికులని పొరబడుతూంటాం ఇది అందరి విషయాల్లోనూ నిజం అవదు వీటన్నిటివల్ల వచ్చేది పైపై మెరుగు మాత్రమే. ఇలాంటివారిని నాగరికులు అని మనం భావించడం కూడ మన తెలివితక్కువతనాన్నే బుజువుపరుస్తుంది

నాగరికత అంటే ఏమిటి ? ఎవరు నాగరికులు ? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలీ అంటే, ఒక్క మాటలో తేలిపోయేదికాదు

నాగరికంగా అలంకరించుకున్నంతమాత్రాన అది నాగరికత అనిపించుకోదు చదువుకున్నా, చదువుకోకపోయినా—పల్లెటూరి పద్ధతిలో ఉన్నా, పట్టణం పద్ధతిలో అలంకరించుకున్నా, సభ్యతా సంస్కారం తెలిసినవారే, నాగరికులు నిజమైన నాగరికత తెలిసిన వ్యక్తి విద్యాధికునికంటె కూడ అధికుడని చెప్పవచ్చును

చదువుకున్నంతమాత్రాన విద్యావంతులందరికీ సభ్యత, సంస్కారం అలవడతాయి అని అనుకోవడం మనల్ని మనం వంచించుకోవడమే అవుతుంది. చదువుకున్నవారందరినీ నాగరికులని అనలేము.

మాకు తెలిసిన వ్యక్తి ఒకరున్నారు ఆయన అమెరికా వెళ్ళొచ్చి, పెద్ద ఉద్యోగహోదాలో ఉన్నారిప్పుడు అమెరికానుంచి వచ్చినప్పట్నుంచీ ఆయన ప్రవర్తనలో చాలా మార్పు కనిపిస్తోంది ఆయన ఎవరితో మాట్లాడటానికీ కూడా, తన గౌరవానికి ఎక్కడ భంగం కల్గుతుందో అన్నట్టుగా వ్యవహరిస్తూ ఉంటాడు బంధుమిత్రులతోటీ, ఇంట్లోవారితోటీ, తనింటికి వచ్చినవారందరితోటీ చాలా ముభావంగా ఉంటూ ఉంటాడు.. ఆఖరికి కట్టుకున్న భార్యతో కూడ అంతే. అమెరికా వెళ్ళి రావడంవల్ల తను అందరికంటె ఉన్నతుడ నయ్యాననే అహంకారంతో మెలుగుతూ, ఇంట్లో స్ట్రిక్ట్ రూల్స్ అమలులోకి తెచ్చి, తానే అన్నీ తెలిసినవాడి ననుకుంటూ, ఏమీ తెలియదని భార్యను హేళన చేస్తూ, ఆమె కూడా ఒక మనిషేననీ, ఆమెకూ ఒక వ్యక్తిత్వమంటూ ఉందనీ, దాన్ని గౌరవించాలన్న విషయం మర్చిపోయి ప్రవర్తిస్తూంటాడు. ఆయన తానొక గొప్ప విజ్ఞానవంతుడననీ, నాగరికుడననీ తలచవచ్చు. హృదయవైశాల్యములేని యిలాంటివారిని, నిజమైన నాగరికత తెలిసినవారు అని అనగలమా?

—నిజానికి ఈ బాపతు నాటుదొరలు ఉన్నత విద్య నభ్యసించి సంపాదించినది, నిజమైన విజ్ఞానం నాగరికత కాదు అహంకారం, అజ్ఞానం మాత్రమే.

ఫారిన్ వెళ్ళి పెద్ద పెద్ద చదువులు చదివి వచ్చినవారు—చాలమందితో పరిచయముంది గాని, ఇలాంటివారు మాత్రం చాలా అరుదు. ఇటువంటి వార్ని చూస్తే నాకు ఎంతో జాలి కూడా వేస్తుంది, ఆ డిగ్రీ, పుణ్యమా అంటూ అయిన వాళ్ళతో కూడా నోరారా మాట్లాడే ప్రాప్తి లేదుగదా అని ఆయన్ను చూసినప్పుడల్లా అనుకుంటూంటాను—"భగవంతుడా ! నిక్షేపంలాంటి మనిషికి లేనిపోని తద్దినం తెచ్చి పెట్టావేమిటయ్యా !" అని


ఇంకొక రకం వ్యక్తులున్నారు చిత్తశుద్ధిలేని పూజలానే ఉంటాయి, వారి చేష్టలూను. మనుష్యులైతే నాగరికంగా ఉంటారుగాని, పనులు చూస్తే వికారమొస్తాయి

ఆ కుటుంబంతో మాకు క్రొత్తగా పరిచయమయింది ఆవిడ గురించి అందరూ చాలా యిదిగా చెప్తూంటారు—బాగా చదువుకున్న ఆవిడనీ, చాలా నాగరికంగా ఉంటుందనీను నిజమే ఆవిడ అలంకరణలో చాలా అధునాతనంగా కనిపిస్తూంటుంది ఒకసారి వారింటికి భోజనానికి వెళ్ళాల్సొచ్చింది వారి ఇల్లంతా చాలా అధునాతన పద్ధతుల్లో అలంకరించి ఉంది అందరం భోజనాల దగ్గర కూర్చున్నాం ఆవిడ చేతిమీద పొక్కు పొక్కులుగా ఉంది ఆవిడ అక్కడ అస్తమానూ గోక్కుంటూనే ఉంది చేతులు కడుక్కోకుండానే వడ్డన మొదలుపెట్టిందావిడ కాని ఏం చేస్తాం ?—కడుపులో ఎలాగున్నట్టుయినా, సభ్యత అడ్డురావడంవల్ల మెదలకుండా తింటున్నాను ఆవిడ ఎంతో మంచిదీ, చాలా కలుపుగోలుతనంగా ఉంటుంది ఒకవైపునించి తింటూనే, ఆవిడ ఎంతో ఆప్యాయంగా, "కొంచెం కూర వేసుకుంటారా ? ఇంకో రొట్టె వేసుకోండి" అంటూ ఆ ఎంగిలిచేత్తో తీసి, అమాంతం నా ప్లేట్లో పడేసింది తలుచుకుంటె యిప్పటికీ వాంతొస్తుంది ఈవిడ తన అలంకరణలోను, గృహాలంకరణలోను నాగరికతను ప్రతిబింబింప చేసిందే కాని, ఆవిడ పనుల్లో ఎక్కడా కనిపించనీయలేదు అంతరాంతరాల్లో కనిపించనీయని యీ నాగరికతను, పైపై మెరుగుల్లో మాత్రమే ప్రతిబింబిస్తున్న యీవిడను, నాగరికత గల స్త్రీ అని అనడానికి నా మనస్సెంతమాత్రం అంగీకరించదు. ఈ అనాగరిక పనులు వ్రాయాలీ అంటే బోలెడుంటాయి

కొంతమంది ఉంటారు. వాళ్ళు చేసే పనులు ఎదుటివారికి అసహ్యాన్ని కలిగించేలా ఉంటాయి కొందరు ముక్కుల్లో వ్రేళ్ళెట్టి కెలుకుతూంటారు ఇంకొంతమంది పళ్ళు కుట్టుకుంటూ మాట్లాడతారు. మరికొంతమంది పెద్దగా ఆవలిస్తూంటారు ఇంకోరకంవా ళ్ళుంటారు వీళ్ళు బయటకు వెళ్ళి, లోపల భోజనాలు చేస్తున్న వాళ్ళకు వినిపించేలాగా, ఖాండ్రించి ఉమ్మడం, పుక్కిలించి వూయడం, జుర్రున చీదడం లాంటి వికృతశబ్దాలు చేస్తారు. ఇటువంటివన్నీ అనాగరికులూ, అడవి మనుష్యులూ చేసే పనులు గాని, నాగరికులు చేసేవి కావు

అడవి మనుష్యులంటే నాకో విషయం జ్ఞాపకమొస్తుంది కాలేజీలో అప్పుడు మాకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి. నా ప్రక్కసీట్‌లో ఒక ప్రబుద్ధుడు కూర్చున్నాడు. ఇంక చూడాలీ—వ్రాస్తూ వ్రాస్తూ టేబులంతా వూపేసేవాడు. కాళ్ళు తెగ వూపేసేవాడు సీటంతా మెలిదిరిగిపోయేవాడు చాలా కోపమూ వచ్చేది, నవ్వూ వస్తుంది

ఇంకొంతమంది ఉంటారు. వీరు ఇతరుల గురించి ఎంతో తేలిగ్గా మాట్లాడతారు. ఎదుటివారిని మాటలతో ఎలా గాయపరుద్దామా అని చూస్తారు. పచ్చగా ఉన్నవారిని చూసి ఈర్ష్యతో ద్వేషిస్తారు ఎదుటివారి వ్యక్తిత్వాన్ని గౌరవించడం ముఖ్యంగా నేర్చుకోవాలి మనం నాగరికతను అలంకరణలో ఎలా ప్రతిబింబింప చేస్తున్నామో అలాగే మిగతా అన్నిటిలో కూడ ప్రతిబింబింప చేయాలి. అప్పుడే నాగరికులుగా పరిగణింపబడతాము. ★





ధృవతార

పెద్దిభొట్ల సుబ్బరామయ్య

జరిగిన కథ

కాళిదాసు ఇంటి వరండాలో ఎవరో నెలన్నా నిండని పసిపిల్లవాణ్ణి విడిచి వెళ్ళారు. భార్య మరణంతో, వృద్ధురాలైన తల్లి తప్ప వేరే ఆడదిక్కులేని కాళిదాసు ఆ అనాథ బాలుణ్ణి పెంచడానికి సిద్ధపడతాడు. శంకరశాస్త్రి తనకూతురు రుక్మిణికి సంబంధం చూసి పెట్టమని కాళిదాసును అడుగుతాడు. జానకి రామారావు కాళిదాసు చిన్ననాటిస్నేహితుడు. దొంగనోట్లుఅచ్చువేసిన నేరానికి అతణ్ణి పోలీసులు అరెస్టుచేస్తారు. కాళిదాసు ఇంటికి చదువుకోటానికి వచ్చిన గోవిందు డబ్బులతో ఉన్న హుండీ దొంగిలిస్తాడు. నిరంజనశర్మ కూతురు వర్ధని ఆత్మహత్య చేసుకుంటుంది. రుక్మిణికి మురళితో వివాహం నిశ్చయం అవుతుంది. కాళిదాసు తన అక్కగారి ఊరికి బయలుదేరి వెడతాడు. ఆ ఊళ్ళో తల్లిదండ్రులులేని ఒక యువతి ఎవరితోనో లేచిపోయిందని వింటాడు.

తెల్లవారుజామున నాలుగుగంటలవేళకు కాళిదాసు ప్రయాణంచేస్తున్న బండి నెమ్మదిగా అన్ని స్టేషన్లలో గంటల తరబడి ఆగుతూ, చివరకు అతడు దిగవలసిన స్టేషనులో ఆగింది.

కాళిదాసు చేతిలో సూట్‌కేస్‌తో బండిలోనుంచిదిగి గేటులో టిక్కెట్టుయిచ్చి ఊళ్ళోకి వచ్చాడు అప్పటికి యింకా పూర్తిగా తెల్లవారకపోయినా వెలుగు కొద్దిగా వ్యాపిస్తున్నది

అతడు తనయింటిముందు చూశాడు లోపల అలికిడిలేదు ప్రహరీగేటుకు పైనవున్న గొళ్ళెం తప్పించి అతడు ఆవరణలో ప్రవేశించాడు తలుపు లోపల వేసివుంది అంటే ఎవరూ యింకా లేవలేదన్నమాట అతడు పంచలో నిలబడి ఆవరణ అంతా చూశాడు. అంతా నెలరోజుల క్రితం తాను వెళ్ళినప్పుడు ఎలావుందో యిప్పుడూ అలాగేవుంది. ఏమీ మార్పులేదు పున్నాగపూలు మామూలుగానే లసంఖ్యాకంగా నేలమీద రాలివున్నాయి

ఇంతలో ముందుగదిలోనుంచి పసిపిల్లవాడు ఏడుపు వినిపించింది. కాళిదాసు ఉలికిపడ్డాడు చిరంజీవి గొంతు అప్పలమ్మ కూడా మేలుకున్నట్టున్నది. "తెల్లగా తెల్లవారినట్టున్నదే" అనుకుంటూ పిల్లవాణ్ణి జోకొట్టివచ్చి తలుపు తీసింది పంచలో నిలబడివున్న కాళిదాసునుచూసి "ఎవరూ ?" అంటూ దగ్గరగావచ్చి "మీరా బాబుగారూ ? పంచలో నిలబడ్డారేం ? ఇదేనా రావటం ?" అని అడిగింది. కాళిదాసు "అవును. ఇప్పుడే బండిదిగి వస్తున్నాను" అంటూ లోపలికి వెళ్ళాడు

కిటికీ ప్రక్కగా ఉయ్యాలలో చిరంజీవి పడుకుని మళ్ళీ నిద్రపోతున్నాడు అంత చిత్రంగా క్షణాలలోనే మళ్ళీ ఎలా నిద్రపట్టిందో! వాడు మునుపటికంటె బొద్దుగా ఆరోగ్యంగా వున్నాడు. వంటికి అంతకుపూర్వంవున్న ఎర్రని రంగుపోయి పచ్చబడ్డాడు తలనిండా ఒత్తుగా నల్లని జుట్టువుంది. కాళిదాసువంగి వాణ్ణి ఒక్కసారి ముద్దుపెట్టుకున్నాడు

అతడు తర్వాత గోడమీదవున్న ఫోటోలవంక చూశాడు అప్పుడే రెండు మూడు పిచ్చికలు ఫోటోలమీద నిలబడి వాదులాడుకుంటున్నాయి. ఎడమ ప్రక్కగా రెండు చాపలమీద పడుకుని గాఢంగా నిద్రిస్తున్నారు రూబెనూ, మురళీ వాళ్ళకిప్పుడల్లా మెలకువవచ్చే సూచనలులేవు అప్పలమ్మ "నిన్న సినిమాలకుపోయి పొద్దుపోయిన

(45-వ పేజీ చూడండి)

సంక్షిప్త వార్తలు

ప్రభుత్వసాంస్కృతికసంఘాలు: చిత్రపరిశ్రమ ప్రాతినిధ్యం

ప్రభుత్వం నిర్వహించే ఉత్సవాలు మొదలయిన సాంస్కృతిక కార్యకలాపాలలో చలన చిత్ర పరిశ్రమకు తగినంత ప్రాతినిధ్యం ఉండాలనీ, ఆ ప్రతినిధులను ఎన్నిక చేసేముందు, ఏదో చేతికి వచ్చినట్లుగాగాక, ప్రభుత్వం చిత్ర పరిశ్రమలలోని వివిధశాఖల సంఘాలు ఎన్నికచేసిపంపిన వారినే చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా గుర్తించాలని దక్షిణభారత చలనచిత్ర సాంకేతిక సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. కృష్ణస్వామి ఇటీవల సంస్థ ఇష్టగోష్ఠి సమావేశంలో అన్నారు.

బాలల చిత్రాలను గురించి ప్రస్తావిస్తూ, శ్రీ కృష్ణస్వామి దేశంలో బాలల చిత్రాలంటూ వెదురుగా నిర్మింపబడుతున్నప్పటికీ జన సామాన్యమంతటికి ఆ చిత్రాలను చూచే అవకాశం లభించటం లేదని సామాన్య కథా చిత్రాలు మాదిరిగానే ఈ చిత్రాలను కూడా విరివిగా ప్రదర్శనశాలలో ప్రదర్శించకపోతే ఆ చిత్రాల నిర్మాణ ప్రయోజనం విఫలమవుతుందని అన్నారు

సంస్థ కార్యదర్శి శ్రీ రజనీకాంత్ చలనచిత్ర పరిశ్రమలోని వివిధమైన సాధకబాధకాలను ఎదుర్కొనేందుకు పరిశ్రమలోని అన్ని శాఖల సంఘాలు ఒక సమాఖ్యగా ఏర్పడాలని అన్నారు

నట, దర్శక, నిర్మాత శ్రీ ఎస్ బాలచందర్ సాంకేతికులకు కావలసిన పరస్పరసహకారాన్ని గురించినటుడు శ్రీ లింగమూర్తి, నిర్మాత, దర్శకుడు,డిస్ట్రిబ్యూటర్ల మధ్యగల బంధాన్ని గురించిఅంపా వించారు

* * *

నవంబరు నెలలో మద్రాసులో జరుగబోయే ప్రతర్జాతీయ చలన చిత్ర ప్రదర్శనోత్సవ సందర్భంలో ప్రాంతీయ సంఘం ఏర్పాటైంది. ఈ ప్రాంతీయసంఘంలో యన్ టి రామారావు,యం జి. రామచంద్రన్, జెమిని గణేశన్, సావిత్రీ గణేశన్, షౌకార్ జానకి, చంద్రబాబు, కె సుబ్రహ్మణ్యం, పి. పుల్లయ్య ప్రభృతులున్నారు.

ఈ అంతర్జాతీయ చిత్రాల ప్రదర్శనకుగాను ఓడియన్, ఎలిఫెన్స్టన్, అశోక్, సఫైర్, మినర్వా కేటాయించారు

చంద్రశేఖర్ కి గాయాలు

"కింగ్‌కాంగ్" చిత్ర నిర్మాణం జరుగుతున్న ఫేమస్ స్టూడియోలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల హిందీ నటుడు చంద్రశేఖర్, మరి ఇంకొకరికి గాయాలు తగిలాయి నటి కుంకుం మండే కాగడాలు విసిరే దృశ్యం చిత్రీకరిస్తుండగా కాగడా పొరపాటున శేఖర్ తలకి తగిలినట్లు తెలుస్తుంది.



హైదరాబాద్ మూవీస్‌వారి "పెళ్లికాని పిల్లలు"లో జమున, కృష్ణవేణి, పార్వతి, పద్మిని ప్రియదర్శిని, సూర్యకళ.

విదేశాల్లో భారతీయ చిత్రాలకు మార్కెట్ లేదు; శ్రీ మెయ్యప్పన్

విదేశాల్లో ప్రదర్శనాలకంటూ కొన్ని చిత్రాలు ప్రత్యేకంగా నిర్మిస్తే తప్ప, మన చిత్రాలకు విదేశాల్లో మార్కెట్ ఉండటం కష్టమని చలన చిత్ర పారిశ్రామిక ప్రముఖులు, స్టూడియో యజమాని శ్రీ ఎ వి మెయ్యప్పన్ ఒక పత్రికా ప్రతినిధితో అన్నారు.

శ్రీ మెయ్యప్పన్ ఇటీవల మాస్కో, స్టాక్‌హోమ్, కోపెన్‌హేగన్, పశ్చిమ బెర్లిన్ మొదలైన ప్రాంతాల పర్యటించి వచ్చారు


పాశ్చాత్యులకు మనకు మధ్యగల సంస్కృతీ వైరుధ్యంవల్ల మన చిత్రాలను వారుమెచ్చుకోలేరనీ, ప్రస్తుతం వాళ్ళ అభిరుచి కాముక కృత్యాలు, నేరాలుకల చిత్రాలలో వుందనీ, శ్రీ మెయ్యప్పన్‌అన్నారు.

"కేవలం విదేశాల్లో ప్రదర్శనార్థం చిత్రాలు నిర్మించేపక్షంలో మనం కూడా ఆ తరహా చిత్రాలే నిర్మించాలి. పరంపరానుగతమైన మన సంస్కృతి వల్ల మనం మొదటి రకం చిత్రాలు నిర్మించలేం. ఆర్థిక సాంకేతిక పరిమితులవల్ల రెండోరకం చిత్రాల నిర్మాణం అసాధ్యం. అందువల్ల మనకు మనదేశంలోవున్న స్థానాన్నే ముందు బలపర్చుకోటం మంచిదనుకుంటాను" అన్నారు శ్రీ మెయ్యప్పన్.


బెంగాలీ చిత్రాలు వ్యాపారరీత్యా కూడా విదేశాల్లో విజయం పొందటంగూర్చి ప్రస్తావించగా శ్రీ మెయ్యప్పన్ "అలాంటి చిత్రాలు చాలా అరుదుగా వుండచ్చు. నే చెప్పింది స్థూలంగా పరిశ్రమంతటినిగూర్చి" అన్నారు ★




కవితచిత్రావారి "వాగ్దానం"లో చలం.



క్రొత్తగ ప్రారంభించిన యీ శీర్షిక క్రింద నీవారం ప్రఖ్యాత రచయితలు శ్రీయుతులు ఆరుద్ర, ఎస్. లక్ష్మీనారాయణ మొదలైనవారి రచనలు ప్రచురించుచున్నారము. ఇతర రచయితలను కూడ తమ యమూల్యకవితా ఖండముల బంపగోరెదము.





నిర్వచనం

1. చిత్రలేఖనం అంటే
చెవికోసుకుంటాను
—విన్సెంట్ వాన్‌గో

2. అన్ని అప్పులకు
అన్నతాంజనము
—ఆరుద్ర

యక్షప్రశ్న


తారాశశాంకం సినిమా తీసినపుడు చంద్రుడూ తారా దేన్ని చూస్తూ ఎట్లు డ్యూయెట్లు పాడెదరు ? కవి గారు ఏ 'మామ'మీద పాట రాస్తారు ?

ఎస్. లక్ష్మీనారాయణ (కంతేరు)

నీలివార్తలు

ఎక్స్ ఫిలింస్‌వారి నెక్స్‌ట్ పిక్చరులో సంగీతదర్శకుడు అన్ని పాటలూ—చిన్న చిన్న ఆర్కెస్ట్రాబిట్లు దగ్గరనుంచీ సొంతానివేచేస్తారనీ, హాలివుడ్ బొంబాయి హిట్లను కాపీకొట్టరనీ తెలుస్తోంది.

ఎస్. రామారావు.



చిత్రలేఖ

ఆర్యా! మనకి లేకలేకవున్న హీరోలు, హీరోయిన్లు స్థూలంగా అయిదారుగు రుంటారు. విద్యార్థులేసినా విడోలేసినా మనకు వారే కదా! ఐనా ఒక్క మనవి. వీరు విద్యార్థిపాత్రలు ధరించినపుడు 'అమ్మా పరీక్ష ఫస్టుక్లాసులో పాస య్యాను'అని గెంతుతూ వచ్చిన సందర్భమున వారు పాసైన పరీక్ష 'బియ్యే'అని చెప్పించడం ఎబ్బెట్టుగా కనిపిస్తోంది. అందువల్ల వయసుకు, విగ్రహానికి తగ్గట్లు 'అమ్మా' 'నేను ఎమ్మెస్సీ బియ్యే బియల్ ఎం స్టాట్ ఎఫ్ఆర్సియెస్ ఎల్లెల్‌బి ఓ బియి ఎమ్మె పిహెచ్‌డి ఫస్టుక్లాసులో పాసయ్యానమ్మా'అని చెప్పిస్తే వారు ఎంత లావు ఎగిరినాచలాకీగా గెంతే సినామహాలావు బావుంటుంది.నప్పుతుంది

సి. కుమార్ (బిఎస్‌సిహాన్, ఎమ్మే డిలిట్)





'ధరా' చక్రనేమిలో వక్రమేమి?

ధరలు వరలు
వరలి, మరలు.
సిరులు వరలు;
వరలి, మరలు,
మరులు వరలు
వరలి, మరలు
విరులు వరలు;
వరలి, మరలు
వరుల ధరలు
వరలు వరలువరలు వరలువ ....

ఎమ్. వెంకట్రావు ధవలేశ్వరం

పిట్టకథ:

అనగనగా ఓ గొల్లభామ. పాడి అది అలసి ఆకలేసి చీమలపుట్ట దగరకొచ్చి ఏమన్నా పెట్టవా అంది.

"శీతాకాలం అంతా నేను కష్టపడి పోగేసి దాచుకున్న ఆహారం నీకెందుకు పెట్టాలి? ఇన్నాళ్ళూ నువు చేసిన ఆ బోడిడాన్సూ, పాటా, కూడెట్టానాగుడ్డెట్టెనా. ఇంకా తైతక్కలాడు, ఫో" అని చీమ గసిరి కొట్టింది. అపుడు గొల్లభామ శాడ్ సాంగు, గ్లాడ్ సాంగూ ఫ్లాష్ బాకూ వర్తమానం ఇంటర్ కట్ చేసుకుని ఏడుస్తూ నవ్వుతూ పైగా పాడుతూ డాన్సు చేసింది. అంతలో దారేపోయే ప్రొడ్యూసరొకడు వెంటనే గొల్లభామని సెక్రెట్ పిక్చరుకి బుక్ చేసుకున్నాడు. లక్షు నూకలూ, విమానం, గాలిమేడాకూడా ఇచ్చాడు. నీతి: ఈ గొల్లభామా కలాపము అనుసరించిన జయము వైకల్పికము. (హెచ్. బసవరాజా)

పిట్టకథ:

శోషించిన చేప :

[ˉ]

అనగనగా ఓరాజా కేడుగురు కొడుకులు వేట కెళ్ళేడా చేపలు తెచ్చేంతేసిస్తే ఏడో దండ లేదు.

రాజుగారు: చేపా చేపా నువ్వెందు కెండలేదు?

చేప: 'ఎండ' లేదు.

నీతి : అనవసరముగా 'పన్ను'లు వేసినకథ అగిపోవును.

హెచ్. బసవరాజా, విశాఖపట్నం.





"స్వేచ్ఛా విలాపము"

[ఒక తెలుగుసినీమా చూచిన తర్వాత]

నవ్విపోదురుగాక నీకేటి సిగ్గు ?
నీ దేహమేకాని నీకేటి వెరపు ?
'మది దలంపగ విగ్రహము భయము వేయు
తొటకీమణులలో గుమ్మటముంబోలె!
నవ్విపోదురుగాక నీకేటి సిగ్గు ?
మెయిలు ఇంజను బోలె బయనంబొనర్చి
తెరయెల్ల విహరించి నిట్టూర్పు విడచి
నవ్వుచుం బాడుచున్ పడిపోదు విలకు
నవ్విపోదురుగాక నీకేటి సిగ్గు ?
తెరమీద వెలిగేటి సిని చంద మామ
జతగూడ, దోబూచి విరసాలనాడ
కనలేక వినలేక కదలిపోయెదము !
నవ్విపోదరుగాక నీకేటి సిగ్గు? [ఏ.వి.రావు]

శ్రీకృష్ణశాస్త్రిగారి ననుసరించి



దేవయ్య కథ

రావిలి సూర్యనారాయణ.

జరిగిన కథ

పూర్వం ఒకానొక దేశంలో ఒక రైతు ఉండేవాడు. అతనికి వాకయ్యా, రామయ్యా, దేవయ్యా అనే ముగ్గురు కొడుకులు; మారమ్మ అనే కూతురు ఉండేవారు. దేవయ్యా తెలివి తక్కువవాడు; మారమ్మ మూగదీ, చెవిటిదీ. వాకయ్యా సైన్యంలో చేరి జాగీరు సంపాదించాడు. రామయ్యా వ్యాపారంలో ఆరితేరాడు. దేవయ్యా వ్యవసాయం చేసుకుంటూ తండ్రిని చెల్లెలిని కనిపెట్టుకొని ఉన్నాడు. కొంతకాలం తరవాత వాకయ్యా, రామయ్యా వచ్చి తమ భాగాలు పంచుకుపోయారు. అన్నదమ్ములు తగవులాడుకోకుండా ఇలా కాలం గడపటం ఆ ఊరి పొలిమేరలో ఉన్న దెయ్యానికి నచ్చలేదు. వారిలో వారికి పడకుండా చెయ్యమని తన ముగ్గురు పిల్లల్ని ప్రోత్సహిస్తుంది. అవి మూడూ ఆ అన్నదమ్ముల పనులు పాడుచేయడానికి ప్రయత్నిస్తాయి, దేవయ్యా మాత్రం లొంగిపోడు. వాకయ్యా, రామయ్యా ఆస్తులు పోగొట్టుకొని, తండ్రి పంచను చేరుతారు. దేవయ్యా అన్నలను ఆదరిస్తాడు.

5

లావుపాటి రామయ్యాని పట్టుకున్న దెయ్యప్పిల్ల తనపని ముగించుకుని తనవాళ్ళిద్దరూ ఉంటారనుకున్న చోటికి వచ్చింది. పంట చేలోను ఎవ్వరూ కనిపించలేదు. బీడు పొలంలోనూ ఎవ్వరూ లేరు. రెండుచోట్ల నేలలో పలికి బిలాలుమాత్రం కనిపించాయి. "అయితే వాళ్లిద్దరి ఖర్మా కాలిందన్నమాట. ఇంక నేనే పూనుకోవాలి ఆ వెర్రి వెంగళప్పని లొంగదీయడానికి" అని తనలో ఒక నిర్ణయా వచ్చింది.

కోతలన్నీ అయిపోవడంవల్ల దేవయ్యా అడవిలోకి వెళ్లాడు దుంగలూ, దూలాలూ కొట్టుకురావడానికి. వీటి అవసరం ఎందుకు వచ్చిందంటే యింటికి చేరిన అన్నలిద్దరూ తమకీయిల్లు యిరకాటంగా ఉందని ననగడం మొదలుపెట్టి వేరే యిల్లు కట్టుకోడానికి కలప కొట్టుకు రమ్మని ఈతనికి ఆదేశించారు. పాపం దేవయ్యా మారు మాటాడకుండా గొడ్డలి పుచ్చుకుని తయారయ్యాడు. అడవిలో చెట్లుకొట్టి క్రిందకి పడెయ్యబోతే అవి అనుకున్నట్టుగా కాక, ప్రక్కకిపడి యితర చెట్ల కొమ్మల్లో అడ్డుకునేవి. మళ్లీ ఆ కొమ్మల్ని కూడా కొట్టి క్రిందికి చేర్చేవాడు దేవయ్యా. ఇలా నాలుగైదు సార్లు జరిగింది. అసలు ఆ వేళ ఒక యాభై చెట్లైనా కొట్టాలనుకున్నాడు దేవయ్యా. పది కొట్టేటప్పటికి తాతలు దిగివచ్చినంత పనిఅయింది.

ఇంకా అలాగే మొండిపట్టుదలతో కొడుతూ ఉంటే, నడుంలో నెప్పివచ్చి ఎంతో ఆయాసంవచ్చి కొంచెం విశ్రాంతికని గొడ్డలి చేరవేసి, చెట్టుకి జేర్లబడ్డాడు. అది చూసిన దెయ్యప్పిల్ల కులకడం మొదలుపెట్టింది. "అయింది అబ్బాయిగారి పని. ఆయాసం వచ్చింది. ఇంతట్లో లేచి యేడుస్తాడా యేమన్నానా నేను ఈ లోగా ఒక్క కునుకు తీస్తాను" అని ఒక కొమ్మమీదికి కాళ్లు పారజాపుకుని యింకో కొమ్మకి జేర్లబడి మాగన్ను పడింది.

కాని దేవయ్య అంతలోనే లేచి, అంతవరకూ కొట్టి ఉంచిన చెట్టు మొదలుని అవతలపక్కనుంచి కొట్టడానికి తయారయ్యాడు. సాగదీసి ఒక్కపెట్టు పెట్టాడు గొడ్డలితో. ఆ దెబ్బతో అంత చెట్టూ ఫెళఫెళమంటూ విరిగి క్రిందపడి పోయింది. ఈ హడావిడిలో, ఆదమరచి నిద్రపోతున్న పిల్లదెయ్యం కాళ్లు ఆనుకునే వ్యవధికూడా లేకపోవడంవల్ల తూలి ఒక కొమ్మమీదపడి దానిని గట్టిగా పట్టుకుంది. ఆ కొమ్మనే కొడదామని గొడ్డలిఎత్తిన దేవయ్య దానిని చూసి "ఛ ఛ! మళ్ళీ తయారయ్యావ్! నీ తస్సదియ్య!" అని విసుక్కున్నాడు.

"అహాఁ! ఆ రెండూ వేరు. నేను వేరు. నేను లావుపాటి రామయ్యని పట్టుకున్న దెయ్యాన్ని."

"ఎవరయితే నాకేం. అంతా ఒకటే. నీకు ఆగతే పట్టించాలి" అని అంటూ గొడ్డలి మడం తిరగేశాడు దేవయ్య ఒక్కటి పెట్టడానికి.

"ఆగు ఆగు కొట్టకు. నీకేం కావాలంటే అది చేసిపెడతా."

"ఏం చెయ్యగలవేమిటి?"

"ఎందులో నుంచైనా సరే కాసులు రప్పించగలను."

"అలాగా! అయితే రప్పించు చూద్దాం."

"ఇదిగో ఈ ఆకులు పుచ్చుకుని చేతితో నలిపిపడెయ్యి, కాసులు పడతాయి"

దేవయ్య అలాగే ఆకులు నలిపి పడేశాడు. గలగలమంటూ కాసులు కురిసాయి. దేవయ్య చిరునవ్వునవ్వి భలే! ఇవి ఎందుకేనా పనికి వస్తాయి. పిల్లలు ఆడుకుంటారు పోనీ" అన్నాడు.

"మరి యింకనన్ను పోనిస్తావా? అని బ్రతిమాలింది దెయ్యపిల్ల.

"ఓ దానికేం మహాభాగు ఆ దేవుడే నీకురక్ష" అని దేవుడుపేరు అన్నాడో లేదో ఈ దెయ్యప్పిల్ల కూడా మునపటి వాటిలాగే భూమి



లోకి దూసుకుపోయింది. మామూలుగాపైన బిలం యేర్పడింది.

6

దేవయ్య కొట్టితెచ్చిన కలప సహాయంతో అన్నదమ్ములిద్దరూ వేర్వేరు యిళ్లు కట్టుకుని వేరింటి కాపురాలుంటున్నారు. దేవయ్య కూడా పొలంపనులన్నీ పూర్తి అయిపోవడంవల్ల, పప్పు పులగం వండించి, అన్నలిద్దరిని యీవిందుకు పిలిచాడు. "అఁ! ఆ తెలివితక్కువ దేవయ్య విందుయేపాటిదో తెలియదేమిటి లెద్దూ?" అని ఈసడించి ఒక్కరూరాలేదు. అందుకని ఇరుగు పొరుగు రైతుల్ని వారి కుటుంబాలనీ పిలిచి అందరికీ హాయిగా విందు చేసేశాడు. వారంతా ఎంతో సంతోషించారు. ఆ హుషారులో తానూ రెండుముద్ద లెక్కువ తిని వీధినిబడ్డాడు.

ఒకచోట ఆడుతూ పాడుతూ కాలక్షేపంచేస్తున్న అమ్మాయిల దగ్గరకి వెళ్ళాడు. ఇతణ్ణి చూడగానే వారంతా ఎంతో సంబరంతో ఆటలు ఆడి పాటలు పాడారు. అతను కూడా సంతోషంగా "ఊఁ! ఇంకా పాడండి, ఇంకా ఆడండి. నేను చెప్పినట్టుచేస్తే, మీరింతవరకూ మీ జీవితంలో కనీ వినీ యెరగని మహా వింతని చూపిస్తా" అని చెప్పాడు. వారూ వేళాకోళంగా తీసుకుని అతనిని సంతోషపెట్టారు. అది అయ్యాక, దేవయ్య ప్రక్కనే ఉన్న గంప చేత్తో పట్టుకుని అడవిలోకి దారితీశాడు. అతనిని చూసి అక్కడివారంతా "తెలివితక్కువ దేవయ్య" అనుకుని నవ్వుకున్నారు. కాస్సేపటికి అతని గొడవే మరిచిపోయారు.

ఇంక కొంతసేపటికి దేవయ్య పరుగెత్తుకుంటూ వచ్చాడు. గంప నిండుగా ఉంది. మళ్ళీ వాళ్ళందరి మధ్యకే వచ్చి "అందరికీ పంచి యివ్వనా?" అన్నాడు.

"ఇయ్యి చూద్దాం" అన్నారు వారు.

చెయ్యి గంపలోపెట్టి, గుప్పెడు నిండుగా తీసి వెదజల్లాడు దేవయ్య; గలగలమంటూ పడిన కాసులు తీసుకోవడంకోసం ఎవరిమట్టుకు వారు యెగబడ్డారు. ఆడా మొగా విచక్షణ లేదు; చిన్నా పెద్దా భేదం లేదు; ఆ హడావిడిలోపడి ఒక ముసలమ్మ నలిగిపోయింది కూడా. అది చూసి దేవయ్య "అరెరే! ముసలి అవ్వని నలిపేస్తున్నారు కదరా! మీ తస్సదియ్య. ఉండండి. కావలిస్తే యింకా యిస్తాను" అని గంపలో నుంచి

(40-వ పేజీ చూడండి)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

4-10-1961 బుధవారము మొదలు
10-10-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం వృత్తివ్యాపారాదులలో ఆరంభంతో చిన్న చిన్న ప్రతి బంధకాలు కనుపించగలవు. కాని దైవికంగా వచ్చే మార్పులు సకాలంలో మీకు అనుకూలిస్తవి. మీక్రింద పనిచేసే మనుష్యులు ఈ సమయంలో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారు ముందుగా తెలుసుకుని జాగ్రత్తపడటం అవసరం. మనశ్శాంతి బాగుంటుంది బంధువర్గంలో మంచి పేరు లభిస్తుంది. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు విరమించుకొనటం మంచిది. ఆదాయాన్నిమించిన ఖర్చులు వచ్చిపడుతవి పిల్లల ఆరోగ్యాదివిషయాలలో కొంత ఆందోళన కలుగుతుంది సంఘ కార్యాలలో తోటివారు సహకరించి మిమ్ములను ఉత్సాహపరుస్తారు. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. 4, 5 తేదులలో ధనలాభం, శుభ, పుణ్య కార్యాలు, ఇష్ట వస్తుప్రాప్తి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో ఏ విషయంలోను ముందుగా ప్రవేశించటం మంచిదికాదు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. ఏదైనా ఒక పని చేయాలంటే అనేక మందిని సమాధానపరిస్తేగాని పూర్తి కాదు సాధ్యమైనంతవరకు అప్పులు చేయకుండా పని గడుపుకొనటం అవసరం వృత్తికి సంబంధించిన ప్రయాణాలు చేస్తారు. విద్యావ్యాసంగాదులలోగాని, వినోదకార్యాలలోగాని ఉత్సాహం చూపలేకపోతారు అధికారులవల్ల ఆదరణ పొందగలుగుతారు. అప్పటికప్పుడు జరుగుతుందని అనుకున్న చిన్న పని కూడా అనుకోకుండా వాయిదా పడే సూచనలున్నవి. మీకూ, మీ మిత్రులకు మధ్య తగాదాలను కల్పించేవారుంటారు. జాగ్రత్తగా ఉండండి. 6, 7 తేదులలో అకస్మాత్తుగా దేహబాధలు, ముఖ్యమైన లెక్కలలో పొరపాట్లు.

గ్రహస్థితి

సింహంలో రాహువు, కన్యలో సూర్య—శుక్రులు, తులలో అంగారక బుధులు, ధనుస్సులో శని, మకరంలో గురువు, కుంభంలో కేతువు, కటక, సింహ, కన్యా, తులలలో చంద్రుడు

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రస్తుతం దేహసౌఖ్యం అంతగా ఉండదు. కాని, మానసికంగా ప్రశాంతమైన కాలం. వృత్తిలో మీ అంతస్తు పెరుగుతుంది. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సమయానికి వస్తుంది. కుటుంబంలో సంతృప్తి, సుఖము పొందగలుగుతారు. మీకు సహాయంగా నిలబడతామని ఇంతకుముందు చెప్పినవారు తప్పుకుంటారు. కాని దైవానుగ్రహం వల్ల స్వశక్తితోనే ముందుకు పోగలుగుతారు. ధన సంబంధమైన చిక్కులు చాలావరకు తగ్గిపోతవి. దైవకార్యాలలో పాల్గొంటారు. విశేషంగా లాభిస్తుందని ఎదురు చూచిన సందర్భాలలో అసంతృప్తి కనుపిస్తుంది. 8, 9 తేదులలో నీచ జన స్నేహం, వస్తు నష్టం, ఖర్చులు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

యుక్తితో కార్యం సాధించుకోవలసిన సమయం. బంధుమిత్రులలో గౌరవం పొందగలుగుతారు. మీరు లోగడ ఆలోచించి నిర్ణయించుకున్న పనులు క్రమంగా సాగించగలుగుతారు. వ్యవహారరంగంలో పోటీలు, శ్రమ అధికం కావచ్చు వృత్తి, ఉద్యోగాలలో శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. విశ్రాంతి మాత్రం ఉండదు. ముందు ముందు జరుగవలసిన పనుల నిమిత్తం ఈ సమయంలో ఖర్చులు అధికమవుతవి. మీ సహాయంకోసం ఎదురుచూచే మనుష్యులు ఉంటారు. తోటివారి మెప్పుకోసం శక్తికిమించిపోవటం మంచిదికాదు. వారాంతంలో దొంగతనంగా వస్తువులుపోయే సూచన లున్నవి. జాగ్రత్త. 9, 10 తేదులలో వ్యవహారవిజయం, బంధువుల రాక.

* * *

సింహం .

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రస్తుతం మీరు అనుకునేది ఒకటి, జరిగేది మరొకటి మీరు ఎంత ధైర్యంతోఉన్నా నిరుత్సాహం కలిగించటానికి ప్రయత్నించేవారుంటారు. ఎంత ఆదాయం వచ్చినా అనవసరమైన ఖర్చులు రావటంవల్ల ఎప్పటికప్పుడు ఆందోళన తప్పదు. వ్యవహారవిషయాలలో స్వబుద్ధిని వినియోగించుకొనటం మంచిది వృత్తి, ఉద్యోగాలలో పైవారితో విరోధాలు రాగల అవకాశాలున్నవి. ఆరోగ్యం సరిగా యుండదు అజీర్ణదోషము, నరములయందు బాధ కనుపిస్తుంది. ఇతరులకు సలహా చెప్పవలసి వస్తుంది. కాని, ముందు ముందు చిక్కులు రాకుండా చూచుకొనటం

అవసరం. 8, 9 తేదులలో ధననష్టం, నీచులతో కలహాలు, కష్ట వార్తలు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

కొన్ని సమయాలలో విశేషంగా డబ్బు చేతికి వచ్చినట్లే కనుపిస్తుంది. కాని, అంతకుమించిన ఖర్చున్నూ ఉంటుంది. అయితే కార్యం సాధించ గలిగామనే సంతృప్తి మాత్రం బాగుంటుంది. మీచేత శ్రమ చేయించుకుని చల్లగా తప్పుకొనటానికి చూచే మనుష్యులు ఎక్కువ. ఇంతకుముందు జరిపిన లావాదేవీలు ఈ సమయంలో అసంతృప్తికరంగా కనుపిస్తవి. వారం రెండవభాగంలో అధికారులతో మైత్రి లభిస్తుంది. క్రొత్త పనులయందు పెట్టుబడిపెట్టగలుగుతారు. మాటలలో ఉద్రేకొన్ని తగ్గించుకొనటం అవసరం. రాజకీయాలలో అభిప్రాయ భేదాలు రాగల అవకాశాలున్నవి. మీ అజాగ్రత్తవల్ల వస్తు నష్టం కలుగవచ్చు. 7, 8 తేదులలో వృత్తిలో ప్రతిబంధకాలు, లాభ వార్తలు.

* * *

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

వీలయినంతవరకు నిష్కర్షగా వ్యవహరించటం అవసరం. పైకి మాత్రం మిమ్ములను గౌరవించినట్లు కనుపించినా మీవల్ల పని జరుపుకొనటం నిమిత్తమేకాని, యథార్థం కాదని నమ్మండి. వ్యవహారరంగంలో జయం పొందగలుగుతారు. బంధువులవల్ల ఖర్చులు పెరిగినా, ఆదరణ, సహాయము లభిస్తవి. వినోదకార్యాలలో పాల్గొంటారు. కుటుంబంలోనివారి ఆరోగ్యాన్ని గురించిన ఆందోళన తగ్గుతుంది. అకస్మాత్తుగా ధనలాభం ఉంటుంది. ఈ సమయంలో ఉద్రేకం అధికం కావటంవల్ల కలహప్రసంగాలు రావచ్చు. వృత్తిలో అవతలివారివల్ల జరిగే పొరపాట్లను సర్దుకుని పోవలసివస్తుంది. ఉత్తరదిక్కునుంచి ధనలాభం ఉంటుంది. 6, 7 తేదులలో శత్రువిజయం, తలవని తలంపుగా ధన లాభం, క్రొత్తవారి స్నేహం.

* *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారం శ్రమ, సంచారము, అధికం. ఏ పనీ చురుకుగా తెమలదు. ముఖ్యంగా ఫలితంలేని ఆడంబరం మాత్రం మిగులుతుంది. ఎప్పుడూ పదిమంది మీ మాటను అనుసరిస్తుంటారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. ఫలితం చేతికి వచ్చేటట్లు కనుపిస్తు ఉంటుంది. కాని, రాదు. ప్రయాణం చేయవలసి వస్తుంది. సాహస కార్యాలకు పోతగిన సమయంకాదు. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. తరచు సందేహాలు మిమ్ములను వెంటాడుతుంటవి. ఆస్తులమీదగాని, యంత్రాలమీదగాని డబ్బు పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. 5, 6 తేదులలో చోరభయం, వృత్తిలో అభివృద్ధి. పడమరదిక్కునుంచి లాభ వార్తలు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఈవారం మీ కోరికలు ఫలించగల అవకాశాలున్నవి. మీ క్రింద పనిచేసేవారు మీ మాటను సక్రమంగా నెరవేర్చగలుగుతారు. డబ్బు ఇబ్బంది కొంతవరకు తగ్గుతుంది. కాని, మరొక విధంగా భారం పెరగగల అవకాశాలున్నవి. మీ స్నేహితులను గురించి మధ్యవారు చెప్పే మాటలను పట్టించుకోవద్దు. వృత్తిలో ధైర్యంతో చేసిన ప్రయత్నాలు ఈ సమయంలో బాగా లాభిస్తవి. సాహస కార్యాలలో ప్రవేశించగలుగుతారు. లాటరీవంటి వాటిలో ప్రయోజనం పొందగల అవకాశాలున్నవి. ఒకానొక సమయంలో న్యాయం నిమిత్తం స్నేహాన్ని వదులుకొనవలసివస్తుంది. 4, 5 తేదులలో పుణ్యకార్యాలు, ఇతరుల నిమిత్తం శ్రమ, స్వల్ప లాభం.

* * *

మకరం.

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఎన్ని మాటలు చెప్పినా డబ్బులేనిదే ఏ పనీ సాగదు. ఇంతకుముందు మీరు ఎంత జాగ్రత్తగాఉన్నా ఈ సమయంలో మరొకరి సహాయం లభించేదాకా శ్రమ పడతారు. వ్యాపారవ్యవహారరంగాలలో శ్రమపడి మాట చెల్లించుకోవలసి వస్తుంది. అధికారులవల్ల వత్తిడి అధికం కావచ్చు. కాని, అందువల్ల ఆందోళన చెందవలసిన అవసరంలేదు. స్త్రీరాసులకు సంబంధించిన కార్యకలాపాలలో దండగ ఖర్చులకు అవకాశం ఉన్నది. దూరపు ప్రయాణం చేస్తారు. బంధుమిత్రుల సలహాలు ప్రస్తుతం వ్యతిరేకంగా తోచినా అనుసరించటంవల్ల ముందు ముందు మేలు పొందగలుగుతారు. 5, 6 తేదులలో అకస్మాద్ధన ప్రాప్తి. విలువగలవస్తువులు కొంటారు. త్రిప్పట

*

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

పదిమందిలో ప్రముఖస్థానం పొందగల సమయం. తలచుకున్న పనిని సమయంలో ఆచరించగలుగుతారు. ధైర్యంతో నిర్మొహమాటంగా మాట్లాడి కార్యరంగంలో విజయం పొందగలరు. కార్యభారంవల్ల విశ్రాంతి లభించకపోవచ్చు. కాని, ఆ యా సమయాలలో ఫలితం సంతృప్తిగా లభిస్తుంది. వారం మధ్యభాగంలో కష్టవార్తలు తెలుస్తవి. కాని, అందువల్ల మీకు ఏ విధంగాను చిక్కు ఉండదు. ఇతరులకు ధనసహాయం చేయటంవంటి బాధ్యతలు పైన పడవచ్చు. సాధ్యమైనంతవరకు ఇరుకుని పడకుండా చూచుకొనండి. మీ ఆదాయం మామూలుగా ఉంటుంది. 7, 8 తేదులలో శుభవార్తలు, తోటివారితో అభిప్రాయ భేదాలు, ఆదాయ భంగం.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ముందు ఏదో సాధించగలమని అనుకుంటూ మీ ప్రయత్నాలను కొనసాగిస్తు ఉంటారు. శుభ కార్యముల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. వృత్తి వ్యాపారాలలో మిమ్ములను కష్టపెట్టటానికి ప్రయత్నించేవారుంటారు. అయితే సమర్థతతో నిర్వహించి గౌరవం కాపాడుకోగలుగుతారు. ఉత్తమ తరగతికి చెందినవారి ప్రోత్సాహము, సహాయము లభిస్తవి. బంధువులకు మీయందు మంచిభావం కలుగుతుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. వారాంతంలో మనశ్శాంతిని చెడకొట్టే వార్తలు తెలుస్తవి. వ్రాత పనులలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి. 9, 10 తేదులలో వృథా కలహాలు, కార్యభంగం. ★

ఈవారము ధరలు

బంగారు ధర వారాంతంలో పెరుగుతుంది. వెండిధర వారం ఆరంభంలోతగ్గి 7 వ తేదీ తరువాత పెరుగుతుంది. పసుపు ధరలో పెద్ద హెచ్చు, తగ్గులు ఉండవు. నూలు, నూలు వస్త్రాల ధరలు పెరుగుతవి. నూవుల ధర మందీ వచ్చి తిరిగి కొద్దిగా పెరుగుతుంది. నూవులనూనె ధరలో మందీమాత్రం కనుపిస్తుంది. వేరు శనగపప్పు ధర తేజీ అవుతుంది. వేరుశనగనూనెధర మామూలుగానే ఉంటుంది. కందులధర తగ్గే అవకాశాలున్నవి. మినుముల ధర కొద్దిగా పెరుగుతుంది.



"ఒరేయ్! శేఖరూ! మేనేజరొచ్చాడని మళ్ళా నన్ను ఏప్రిల్ ఫూల్ ను చేస్తావ్రా! నేనేం వెర్రివాణ్ణనుకొన్నావా?"


అగ్గిరాముడు
బొమ్మల కథ
సత్యమూర్తి
4
అబ్బ! లాడి దొంగదారుల్లో తీసుకు వచ్చి ఇలా మోసం చేస్తావేరా డేమ్ ఫూల్
ఇక చాల్లేవయ్యా. నీ సోది ఆపి నీ దగ్గరున్న సొమ్ము, గొలుసులూ ఉంగరాలు ఇక్కడ పడేసి పోతావా, పొడిచేయమంటావా?
ఈ దౌర్జన్యం చూస్తూ సహించలేకపోయాడు
వెంటనే ఒక్క ఊపులో ఊడ పట్టుకుని
వాళ్ళమీదికి దూకి
తగిన శాస్తి చేశాడు
ఆరోజే తెలుసుకున్నారు - దొంగాళ్ళు - "రాకెట్టు" కంటే ఎక్కువ స్పీడుగా తాము పరుగెత్తగలమని



జరిగిన కథ

పోలయ్య అంటే ఆ ఊళ్ళో చాలా మందికి అభిమానం, గౌరవం. కొంతమందికి అతనిపై అయిష్టం కలగడానికి కూడా కారణం లేక పోలేదు. నరసింహప్ప చలమయ్య ఒకరినొకరు సాధించుకోవాలని ఎత్తులు వేస్తూ ఉంటారు. నరసింహప్ప పోలయ్యను తన పక్షంలో చేర్పించటానికి ప్రయత్నిస్తాడు. ఇందిర చెల్లెలు లలిత రాజారావును ప్రేమిస్తుంది. రాజారావును మంచిచేసుకునేందుకు చలమయ్య అలివేణిని నియోగిస్తాడు. ఎన్నికలలో పోటీ చెయ్యమని పోలయ్యను రాజారావు ప్రోత్సహిస్తాడు. చలమయ్య ఏర్పాటు చేయించిన మిల్లు కార్మికుల సభ పోలయ్య ప్రసంగంతో అభాసు అవుతుంది. అలివేణి రాజారావును ప్రేమిస్తుంది. మిల్లు కార్మికులలో రెండు వర్గాలు ఏర్పడుతాయి. ఇందిర, లలితలనుగూర్చి చలమయ్య చేస్తున్న ప్రచారాన్ని మునసబు నరసింహప్పకు తెల్పుతాడు. మెట్రిక్ పరీక్షకు హాజరయ్యేందుకు ఇందిర, పోలయ్య విజయవాడ వెడతారు. వారి వెంట సీతారామయ్య, రాజారావు ఉంటారు. దారిలో ఒక తండ్రీకూతుళ్ళు పరిచయం అవుతారు. ఆ అమ్మాయికూడా మెట్రిక్ పరీక్షకే వెడుతోంది. విజయవాడలో అంతా ఒకే హోటలులో దిగుతారు.

రాజారావు పోలయ్యను తీసుకొని పరీక్షలకు విజయవాడ వెళ్ళడం, నరసింహప్పగారు కంపెనీ డైరెక్టర్ల మీటింగుకని హైదరాబాదు వెళ్ళడంతో ఊళ్ళో చలమయ్యదొరకి మంచి అవకాశం చిక్కింది. మిల్లు కార్మికులలో ఏర్పడిన రెండవ వర్గాన్ని కూడా ఏదోవిధంగా కూడగట్టుకోవాలని కరణం సలహాతో చలమయ్య రంగపాండు ద్వారా మంతనాలు జరిపాడు. రెండవవర్గం నాయకుడైన మల్లేశం పట్టుదల చూపాడు. లోపాయకారీగా డబ్బు ఎర చూపి ఆ వర్గంలోని చాలామంది కార్మికులను తమ పక్షం తిప్పుకున్నాడు చలమయ్య. మల్లేశం వర్గంలో మనస్పర్ధ లేర్పడ్డాయి. "ఈ సమయంలో రాజారావుగారూ, పోలయ్యాఉంటే ఎంత బాగుండేది" అనుకున్నాడు మల్లేశం. ఓ పదిమంది కూడిరానంత మాత్రాన ఉద్యమానికేం భంగం లేదనుకొని కార్మికుల కోరికలను మిల్లు యాజమాన్యానికి తెలుపుతూ, పదిహేను రోజుల గడువులోపల కార్మికుల కోరికలను అంగీకరించక పోయినట్లయితే సమ్మెకు పూనుకుంటారని కూడా మెమొరాండంలో పేర్కొన్నారు

రాజారావు, పోలయ్యలు వూళ్ళోకి వచ్చిన మరునాడే మల్లేశంవెళ్ళి అన్ని విషయాలు చెప్పాడు.

"పరిస్థితి చేయిజారిపోయింది" అన్నాడు రాజారావు.

"ఇల్లు అలుకంగానే పండుగ అయిందా ?" రోషంగా అన్నాడు పోలయ్య.

"ఇంక చేసేదేముంది పోలయ్యా. . . . నీకు ఏనాడో చెప్పాను—డబ్బుతో మనుష్యులను కొంటున్నారని. ఇప్పుడు మనం ఏం చేయగలం. . . . చలమయ్యగారికి మంచి బలగంఉంది. డబ్బుంది—విరజిమ్ముతాడు" అన్నాడు రాజారావు.

(43-వ పేజీ చూడండి)



సి. రామచంద్రరావు

క్లిఫ్ట్‌సన్ అండ్ కంపెనీ ఎయిర్ కండిషన్డ్ విజిటర్స్ రూములో సోమయ్య పరధ్యాన్నంగా ఫార్చ్యూన్ పత్రిక తిరగేస్తూ కూర్చున్నాడు. ముందుబల్లమీద ఇంకా మెర్క్యురీ, టైమ్స్, న్యూయార్కర్, బిజినెస్‌వీక్ కామర్స్, కేపిటల్‌స్టాక్ మార్కెట్ బులిటెన్లూ, ఎయిరిండియా ఇంటర్నేషనల్ ప్రకటన కాగితాలూ కొల్లలుగా పడిఉన్నాయి. అతని మనసు వాటిమీదలేదు. త్వరగావచ్చిన పని ముగించుకుని వెళ్ళిపోవాలని ఉంది.

గత ఆరేడు సంవత్సరాలుగా కాఫీ పంటకి లభిస్తున్న అధిక వెలలవల్లనైతేనేం, కంపెనీ అవలంబిస్తున్న ఉత్కృష్ట వ్యవసాయ పద్ధతులవల్లనైతేనేం, పాలిబెటా ఎస్టేటు విపరీతమైనలాభాలు గడించింది. అందుకు తగ్గట్టుగా ఉద్యోగస్తులకి పెద్ద బోనస్ ఇచ్చింది. కాని చిన్న ఉద్యోగులు బోనస్‌తో తృప్తిపడలేదు. ఎంతో కాలంగా వాయిదా పడుతున్న సౌకర్యాలు ఈ మంచి రోజుల్నిపురస్కరించుకుని తమకి కల్పించవలసిందిగా కంపెనీకి రాయమని మేనేజరుకి విజ్ఞప్తి చేసుకున్నారు. సోమయ్యకి సానుభూతి కలిగింది. బ్రిటిష్ పరిపాలనలో కాబట్టి వాళ్ళ పరిస్థితి ఎంత హీనంగాఉన్నా సరిపోయింది. స్వాతంత్ర్యం వచ్చింతరవాత కొంత మెరుగేకాని, ఇంకా వాళ్ళకి చెయ్యవలసినవిచాలా ఉన్నాయి. పాపం, ఎండనక, వాననక రోజస్తమానూ కాఫీ చెట్లల్లో తిరుగాడుతూ ఉంటారు.



తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది



గాలి దేవరు

ఇంటికిపోతే రాత్రి ఎలక్ట్రిక్ దీపమయినా ఉండదు. చాలామటుకు యిళ్ళు కూలిపోతున్నట్టుంటాయి. వర్షాకాలం కప్పంతా కారుతూనే ఉంటుంది. వర్షాకాలమంటే కొండకిందలాగా నాలుగు రోజులుండిపోయేదికాదు. నాలుగు మాసాలు ఏకధారగా కుండపోత. ఇంట్లో సరయిన స్నానాలగది ఉండదు. ఉన్నా అందులో అన్ని సదుపాయాలూ ఉండవు. ఎప్పుడూ చెమ్మగిల్లి ఉంటుంది. కాలకృత్యాలు తీర్చుకోడానికి అంత వర్షంలోనూ చిన్నా పెద్దా ఇంటి వెనకాల దూరంగా కట్టిన రేకులచూరు కిందకి పరిగెత్తవలసిందే. కంపెనీ అభివృద్ధికి పాటుపడుతున్న వీళ్లెందుకు ఇంత కష్టపడాలి ? అధిక లాభాలు గడిస్తున్నప్పుడు కొంత ఖర్చుచేసి వాళ్ళ సౌఖ్యాల్ని గమనించడం కంపెనీ విధి అనిపించింది సోమయ్యకి

చిన్న ఉద్యోగుల కష్టాలు వివరించి—ముఖ్యంగా వాళ్ళ యిళ్ళయినా బాగుచేసి నూతన వసతులు కల్పించమని కంపెనీని కోరేడు సోమయ్య. ఎలక్ట్రిసిటీ కూడా యిస్తే బాగుంటుందని రాయబోయాడు. మేనేజిమెంటుకీ, తక్కిన చిల్లర ఉద్యోగులకీ ఉండే వ్యత్యాసం సన్నగిల్లిపోతుందేమోనని భయంవేసింది. తనకీ, తన యిద్దరి అసిస్టెంట్ మేనేజర్లకీ విశాలమైన చక్కని బంగళాలున్నాయి. వాటికి వేరే వేరే జెనరేటర్ల ద్వారా ఎలక్ట్రిసిటీ సరఫరా అవుతుంది. ఇటువంటి ఆధిక్యత ఉండబట్టేగదా కింద ఉద్యోగులకీ, కూలీలకీ మేనేజిమెంటంటే భయం, భక్తీ ఉన్నాయి. ఈ విభేదాలు తీసిపారేస్తే ? సోమయ్యకి అనుకోకుండా చిక్కుసమస్య ఎదురుపడింది. ఈ తేడాలు కృత్రిమంగా కల్పించినవేనా ? తాము చూపించే ఠీవీ, అధికారం, కార్యసాధన, ఉద్యోగం అంతస్థువల్ల సంపాదించినవా ? ఇప్పుడిప్పుడు చిన్న ఉద్యోగాల్లో చేరుతున్న కొందరు చదువుకున్న యువకులతో తమ స్థానాల్ని నింపితే వాళ్ళు కూడా తమంత చాకచక్యంతో ఎస్టేటు నడపగలరా ? మహా ప్రయత్నంమీద ఆలోచనల్ని పరిపరి విధాలా పోకుండా అణిచిపెట్టుకుని, ఎలక్ట్రిసిటీ ప్రసక్తి ఎత్తకుండా ఉత్తరం ముగించాడు సోమయ్య.

తన ప్రతిపాదన లన్నిటినీ కంపెనీ ఆమోదించినప్పుడు అతని మనస్సు ఆనందంతో నిండిపోయింది. కింది ఉద్యోగులమీద వాత్సల్యం పెల్లుబికింది. వెంటనే ఇంటికప్పుల్నీ, గోడల్నీ బాగు చెయ్యడానికి ఎస్టేటు కాంట్రాక్టర్ని నియమించాడు. నూతన పద్ధతిలో స్నానాల గదులు కట్టడం, పాత గచ్చు మార్చి మొజాయిక్ గచ్చు వెయ్యడం చుట్టుపక్కల ఎవరివల్లాకాదు. బెంగుళూరులో కిల్లిక్‌నన్ అండ్ కంపెనీ సేనిటరీ ఫిట్టింగ్సులోనూ మొజాయిక్ గచ్చుచెయ్యడంలోనూ పేరుపొందింది. వాళ్ళకే ఈపని పురమాయించడానికి నిశ్చయించుకున్నాడు. కిల్లిక్‌నన్ కంపెనీతో బేరసారాలుండవని తెలిసినా మేనేజింగ్ ఏజన్సీలకి తగ్గింపు ధరలు చెప్పవచ్చనే ఆశ కొద్దీ వాళ్ళకి రాయడానికి పూనుకున్నాడు. ముప్పై యిళ్ళకి స్నానాల గదులు, ఒక్కొక్క గదికీ వాష్

బేసిన్, ఫ్లష్ఔట్, షవర్, నేలకీ, గోడలకి గది అరడుగుల ఎత్తువరకూ మొజాయిక్ పెంకులూ, ఇవికాక డ్రాయింగ్ రూముకీ, భోజనాల గదికీ, మొజాయిక్ గచ్చు. ఉత్తరం పూర్తిచేసి చదివిం తరవాతకాని యింత భారీ పని అనిపించలే దతనికి పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నప్పుడు తనే బెంగుళూరువెళ్ళి ఎందుకు సంప్రదించకూడదూ ? కారు మైలేజీకి తను తీసుకునేది ఏపాటి ? రెండు నెలల్నించి ఎస్టేటు కదిలి బయటికిపోక విసుగు పుడుతున్నదని భార్య ఒకటేగోల. తను కూడా ఈ మధ్య ఎస్టేటు వ్యవహారాల్లో ఎక్కువగా చిక్కుపడి నలిగిపోయాడు. రెండు రోజులు తిరిగివస్తే ఉత్సాహం పుంజుకుని మళ్ళీ బాధ్యతలు నెత్తిమీద వేసుకోడానికి తయారయి రావచ్చుననిపించి బెంగుళూరు వచ్చాడు.

"ఇలా రోజంతా నాలుగ్గోడల మధ్య కాచుక్కూచుంటూ గడిపేస్తే నేం తేరుకుని ఇంటికి వెళ్ళి వళ్ళే" పుస్తకం మడిచి బల్లమీదకి విసిరికొట్టి, ఒళ్ళు విరుచుకుంటూ అనుకున్నాడు సోమయ్య. ప్యూన్ తలుపు తోసుకునివచ్చి "మీరు లోపలికి పోవచ్చు" అన్నాడు.

సోమయ్యలేచి మేనేజింగ్ డైరెక్టరు గదిలోకి వెళ్ళాడు. ఏంథోనీ చిన్నప్ప కరచాలనంచేసి అతను కూర్చోడానికి మెత్తని కుర్చీ చూపించాడు. చిన్నప్పది రంగైన విగ్రహం, చక్కని కనుముక్కు తీరు అన్నిటికీమించి మిసమిసలాడుతున్న యౌవనం. "ఇంత చిన్న వయసులో ఎంత అధికారం చెలాయిస్తున్నాడు" అనుకోకుండా ఉండలేకపోయాడు సోమయ్య.

"నేను మీ కేం చెయ్యగల్ను ?" అన్నాడు చిన్నప్ప. టెరిలీన్ షర్టుమీద తోపు రంగు టైని సర్దుకుంటూ. సోమయ్య వచ్చినపని వివరించాడు. పెద్ద కాంట్రాక్టు ఇవ్వబోతున్నాడని విన్న చిన్నప్ప ఇలా అన్నాడు:

"అన్నట్టు అడగడం మర్చిపోయాను. ఏం పుచ్చుకుంటారు ?"

"ఏమీ ఒద్దు. థాంక్స్" అన్నాడు సోమయ్య.

"అదేవిటి, చల్లని కొండల్లోఉండే మీలాంటి అదృష్టవంతులు మా ప్రాంతాల ఎండలు భరించలేకుండా ఉండాలి. దాహమయినా తీరుతుంది. బీయర్ పుచ్చుకోండి" అంటూ ప్యూన్‌కోసం బజ్జర్ నొక్కాడు చిన్నప్ప.

సోమయ్య బట్టలు మాత్రం ఎండలు తట్టుకునేందుకు ఉపయోగపడేలాలేవు. బరువైన ట్వీడ్ సూటు వేసుకున్నాడు. వెడల్పాటి టైని మూడు వంతులు వెయిస్ట్‌కోటులోకి తోసేశాడు.

"క్షమించాలి. బయట కార్లో నాభార్యని కూర్చోపెట్టి వచ్చాను. సాధ్యమయినంత త్వరగా పని ముగించుకొని వెళితే బాగుంటుంది" అన్నాడు సోమయ్య.

"అయ్యో ! ఎందుకావిడ్ని లోపలికి తీసుకురాలేదు ? ఇప్పుడయితేనేం పిలుద్దాం" అన్నాడు చిన్నప్ప.

"ఒద్దొద్దు. ఆడవాళ్ళు చుట్టుపక్కల చేరితే పని తెవిలినట్టే" అడ్డుపడ్డాడు సోమయ్య.

"వ్యాపారం వాళ్ళరంగం కాదుగదా, " లౌక్యంగా నవ్వాడు చిన్నప్ప. లోపలికి వచ్చిన ప్యూన్ వైపు తిరిగి అన్నాడు "ఆళ్వారిని ఇక్కడికి రమ్మను."

"మేనేజరు ఆఫీసులో లేనట్టున్నారు" అన్నాడు సోమయ్య.

"ఆఁ, మర్చిపోయాను ఆళ్వార్ ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లాడు. అతని అసిస్టెంటుని పిలుస్తాను."

చిన్నప్ప ఇంటర్ కమ్యూనికేషన్ ఫోన్ అందిపుచ్చుకున్నాడు.

"ఆయన కూడా లేరనుకుంటా. వాళ్ళు లేరని నన్ను మీ దగ్గిరకి తీసుకొచ్చారు" అన్నాడు సోమయ్య.

"గోపీనాథ్ కూడా వెళ్ళాడన్నమాట మా ఎరువుల డిపార్ట్‌మెంట్ మేనేజర్ అమెరికానుంచి ఈరోజు నాలుగుగంటల్ల విమానంలో వస్తున్నారు" ఆఫీసర్లు లేకపోడానికి కారణం చెప్పాడు చిన్నప్ప.

"వివరాలు నాకు చెప్పండి, రాసుకుని ఆళ్వారుకిస్తాను" అన్నాడు మళ్ళీ.

"నేను కొలతలు తీసుకురాలేదు. మీ ఆఫీసు నుంచి ఎవ్వరైనా వచ్చి చూడ్డానికి వీలుండదా ?" అన్నాడు సోమయ్య

"ఓ, దానికేం" చిన్నప్ప అన్నాడు "మీ ఎస్టేటు ఎక్కడున్నారు ?"

"మార్కారాకి పదిమైళ్ళదూరంలో మేంగళూర్ రోడ్డుమీద."

చిన్నప్ప మెమోపేడ్‌మీద రాసుకున్నాడు.

"నా మతిమరుపు క్షమించాలి. ఎస్టేటు పేరు?" చిన్నప్ప అడుగుతూనే సోమయ్య సంపించిన విజిటింగ్ కార్డుకోసం బల్లమీద వెదికాడు.

"పోలి బేటా ఎస్టేటు," అన్నాడు సోమయ్య.

"పోలి బెటా. ఎక్కడో విన్నట్టు జ్ఞాపకం." కళ్ళు చికిలించి, శబ్దాన్ని అరికట్టడానికి గది గోడల కతికిన థెర్మాకోల్ లోపలికి చూస్తూ ఆలోచనలో మునిగిపోయాడు చిన్నప్ప.

"తప్పకుండా విని ఉంటారు. ఈమధ్య షేర్స్ మంచి ధరలో ఉన్నాయి. ఎస్టేటంతా ఏరెబికా కాఫీయే. . . . . . ."

ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు సోమయ్య.

"మేంగిల్స్ బ్రదర్స్ ఎస్టేటుకదా" అడిగాడు సోమయ్య

"వాళ్లెప్పుడో అమ్మేశారు. గ్రీన్‌ఫుడ్స్ కంపెనీ ఇప్పుడు మేనేజింగ్ ఏజెంట్స్."

"అదే ఎస్టేటన్నమాట"

సోమయ్యకి అతని మాటలు బోధపడలేదు.

"ఏవిటి ?" అన్నాడు.

"గాలిదేవరు వెలిసింది మీ ఎస్టేట్లోనే నన్న మాట"

"ఔను"

"ఐతే వేరే మనుషులెందుకు, నేనే వస్తాను"

చిన్నప్ప మొహం వికసించింది

"తప్పకుండారండి" ఆహ్వానించి సోమయ్య అన్నాడు

"గాలిదేవరుమీద మీకు గురి ఉన్నట్టుంది"

"కావలసినంతఉంది" చిరునవ్వునవ్వాడు సోమయ్య. ఇన్నిమైళ్ళదూరంలో ఉన్నవాళ్ళకి కూడా గాలి దేవరు మహిమ పాకినందుకు సోమయ్యకి ఆశ్చర్యం వేసింది

ఎస్టేటులోనే వెలిసినందుకు కొంత తృప్తీ, గర్వం కూడా కలిగాయి. టీ టయిముకి అనుకున్న ప్రకారం భార్యని స్నేహితురాలి ఇంటికి తీసుకు వెళ్లకపోతే జరిగే రాద్ధాంతాన్ని తలుచుకుని ఎంత ఉబలాటంగా ఉన్నా గాలిదేవరు ప్రశంసకి పూనుకోకుండా అక్కణ్ణుంచి బయటపడ్డాడు.

* * *

"ఇక్కణ్ణుంచి జీప్ పోదుసార్" అన్నాడు డ్రైవరు.

"ఐతే ఆపు" ఆజ్ఞాపించాడు సోమయ్య.

విస్టేదు జీపుకవాలీల యిళ్లసుందు ఆగింది. పిల్లలు దాని చకుట్టు ముట్టేశారు. డ్రైవరు పొమ్మని కసరుతున్నాడు సోమయ్య, ఏంథోని చిన్నప్ప, అతని పరివారం యిద్దరు ముగ్గురు జనం, జీపులోనుంచి కిందకి దుమికారు దూరంగా పోయి నుంచున్న పిల్లలకి చిన్నప్ప వేసుకున్న రంగు రంగుల బొమ్మల చొక్కా వినోదంగా ఉండి కిలకిల లాడుతున్నారు. ఇళ్లల్లోనుంచి కొందరు కూలీలు వచ్చి సోమయ్యకి సలాం చేశారు.

"అడుగో మాంకూ ఇక్కడే ఉన్నాడు" అన్నాడు సోమయ్య. మాంకూ పళ్లికిలిస్తూ ముందుకు వచ్చి చేతులు కట్టుకుని నుంచున్నాడు. మొహం ముడతలు పడిపోయింది. తెల్లటి వెంట్రుకలు కావిరంగుతలగుడ్డ కిందనుంచి అక్కడక్కడా బయటికి కనిపిస్తున్నాయి. మోకాళ్ల కిందకి జీరాడుతున్న

ఒక ఇంటికి ఒక వైదికి ఒక నియోగి, ఒక దరిద్రుడైన క్షత్రియుడు యాయవారము (ముష్టి) నకు వెళ్లారు.

వైదికుడు!- "సీతా రామాభ్యాన్నమః" అంటూ యాచించాడు.

ఇంటావిడ బియ్యం తెచ్చి అతనికి వేసింది.

అంతట్లో ఆ నియోగి. ఆ చేత్తోనే నాకూ కాసిన్ని తగలెయ్యవమ్మా" అన్నాడు. అతనికికూడా ఆఇల్లాలు వేసింది. అప్పుడు ఆ క్షత్రియుడు మీసం దువ్వుకుంటూ "మరి మేమెందుకొచ్చామో తెలుసా?" అన్నాడు. ఆ ఇల్లాలు విస్తుపోయింది.

ద్విభాష్యం సూర్యనారాయణమూర్తి,
(యలమంచిలి)

అడ్డపంచె రంగు తెలియనంతగా మాసిపోయింది.

"ఇక్కడేం చేస్తున్నావ్ ? దొంగసారా కాస్తున్నావా, బద్మాశ్ ?" అన్నాడు సోమయ్య.

"రామరామ, దొరపాదాలంటి సెబతా ఆయేల దొర కూకలేసినకాణ్నుంచీ మళ్లీ ఆ యెదవ పనికాడికెళ్లనేదు."

సోమయ్య పాదాలు ముట్టుకోడానికి ఒంగాడు మాంకూ. మేకులుకొట్టిన బూట్సు కాళ్లు దూరంగా జరిపి వారించాడు సోమయ్య.

"దొంగ వెధవ, అన్నీ అబద్ధాలే" నవ్వి అన్నాడు. "సరేకాని కూడా రా, ఈ పెద్దమనుషుల్ని గుడి దగ్గరికి తీసుకెళ్దాం"

"సిత్తం"

చిన్నప్పవైపు తిరిగి సోమయ్య చెప్పాడు. "గాలిదేవరు హడావిడంతా వీడిదే. గుడి దగ్గరే పడుకుంటాడు. పూజల్లోనూ, జాతరల్లోనూ చూడాలి వీడి ప్రతాపం."

"ఎస్టేట్లో పనిచెయ్యడం లేదా ?" అడిగాడు చిన్నప్ప

"వాడి మొహం పని. ఈ ఎస్టేటు వేసినప్పణ్నుంచి ఇక్కడున్నట్టున్నాడు. ఒక్కరోజయినా పని చేసేడంటే నాకు నమ్మకంలేదు"

"ఒయసయిపోయిందిగందా" మాంకూ వేలాడుతున్న చేతి కండరాల్ని తడిమి చూసుకుంటూ అన్నాడు.

"బలంగా ఉన్నప్పుడు మహాపనిచేసినట్టు" అన్నాడు సోమయ్య.

"సెయ్యికుంటానే తోటింత ఉద్దినోకొచ్చినాది కావోసు" చేతులు తిప్పాడు మాంకూ.

చిన్నప్ప నవ్వాడు. మాంకూ అతనివైపు తిరిగి అడిగాడు

"ఏ యేలకి దొరా యేర్కీదీ ?"

"రాస్కెల్, ఇప్పుడే" అన్నాడు సోమయ్య "ఎందుకొచ్చే వనుకుంటున్నావ్ యింతదూరం. నిన్ను చూట్టానికా ?"

సోమయ్య తిట్లు మాంకూని బాధ పెట్టినట్టులేవు నవ్వేడు

"దొర్ల సేతుల్లో ఏటిదీ ఏసుకురాలేదేటా అని అడిగేను"

"ఏవి(ట్రా తీసుకొచ్చేదీ ?" అరిచాడు సోమయ్య.

"దేవోరుకాడికి నెయివేద్దెం నేకంటా యెల్లటవా దొరా" బుర్ర గోక్కుంటూ నేలచూపులు చూశాడు మాంకూ. "పెద్ద దొరోల్లని ఎంటేసుకొత్తే వో యేట పోతేనా ఎయ్యొద్దేటిది ?"

"ఏడిశావ్, తొరగారా" అన్నాడు సోమయ్య.

"ఇదో ఒచ్చేత్తాను" మాంకూ ఇళ్లల్లోకి పరిగెత్తి మూడు కోడిపెట్టలు తీసుకొచ్చాడు.

"ఎంత డబ్బోసినా యియ్యనని కూసున్నారు. కాళ్లట్టుకుని బెతిమాలేను"

"ఛా, ఛా, దొంగ వెధవా ఎన్నేళ్లొచ్చినా బుద్ధులు మాత్రం మార్లేదు" అన్నాడు సోమయ్య.

చిన్నప్ప కలగజేసుకొని అడిగాడు.

"ఎంతకి బేరవాడేవ్ ?"

"పదేనురూపాయ లిప్పించిసేయండి" అన్నాడు మాంకూ

"ఈ కోళ్లని గాలిదేవరుకి నన్ను సమర్పించనియ్యండి" సోమయ్యతో అన్నాడు చిన్నప్ప. జేబులో నుంచి డబ్బుతీసి, పదిహేను రూపాయలు లెక్కపెట్టి మాంకూ కిచ్చాడు. తలపాగా మడతల్లో నోట్లు దాచుకుంటూ మాంకూ అడిగాడు. "ఈటెల్ని మనం తీసికెల్దారా ? దొర్లు తొందరడిపోతావుండారు. పూజి సేయిచ్చేతలికి టయివవుద్దంటే ఆనాకా ఒచ్చి నే నట్టేంచుకెల్లి దేవోరుకిత్తాను"

సోమయ్య మాంకూని మళ్లీ తిట్టబోయాడు

"అదీ మంచిదే" అన్నాడు చిన్నప్ప "ముసలాడు ఆ బరువు కూడా యిప్పు డెక్కడ మోసుకురాగలడు ?" మాంకూ నవ్వుతూ కోళ్లని యిళ్లల్లో ఒదిలేసి చేత కత్తిపట్టుకుని వచ్చాడు.

ముందు మాంకూ వెనక సోమయ్యా, చిన్నప్పా, అతని బృందం కూలీల యిళ్లపక్క నుంచి కొండలోయలోకి పోతున్న కాలిబాటలో నడక సాగించారు. కాఫీచెట్లు రెండువైపులా దట్టంగా మనిషెత్తున పెరిగి ఉన్నాయి. చెట్లనిండా కాఫీ పిందెలు. వాటి బరువుకి కొమ్మలు ఒరిగి నేలని తాకుతున్నాయి. కొన్ని బాట కడ్డం పడ్డాయి. వాటిని ఎత్తి పట్టుకుని వెనకవాళ్లకి దారి చేస్తున్నాడు మాంకూ. అక్కడక్కడ ముళ్ల చెట్లని నరికి దూరంగా పారేస్తున్నాడు. సన్నటి జారుడు బాటలో ప్రతిక్షణంమీద పడకుండా నడుస్తున్న చిన్నప్పని ముసలివాడి దేహదార్ఢ్యం ఆశ్చర్యపరిచింది మేనేజింగ్ డైరెక్టరే వెళుతున్నప్పుడు ఏమీ మాట్లాడలేక వెనక ఉన్న పట్నం మనుషులు నెమ్మదిగా అడుగుతీసి అడుగేస్తున్నారు. వాళ్ళు తొడుక్కున్న తెల్లచొక్కాలూ, పేంట్లూ పసరూ, జిడ్డూ పులుముకున్నాయి. ఆఫీసుకి వేసుకునే సున్నితమైన జోళ్లమీద మందంగా బురద అంటిపెట్టుకుని ఉంది. వాళ్ల పరిస్థితి చూస్తే సోమయ్యకి నవ్వాగలేదు.

"ఇప్పుడీ బాట ఇలా ఉంది కానీ వేసంకాలంలో ట్రంకురోడ్‌లాగా ఉంటుంది" అన్నాడు. అతను ఖాకీచొక్కా, నిక్కరూ వేసుకొని, నెత్తిమీద టోపీ పెట్టుకుని ఎస్టేటు దుస్తుల్లో సుఖంగా ఉన్నాడు

"అదేటి సాపెత్తం దొరా. ఆ దారే యేరు. ఏనకియేలు జనం ఒత్తారుగందా అంతలక్క సుబ్బరం యిప్పుడెట్టా ఒత్తాదీ ?" అన్నాడు మాంకూ.

"వేసంకాలంలో ఏవిటి విశేషం ?" అడిగాడు చిన్నప్ప.

"అప్పుడు గాలిదేవరు జాతర జరుగుతుంది." అన్నాడు సోమయ్య.

"ఎండ కాత్తంటే సరిపోద్ది కాని వానల్లో ఎవురొత్తారు దొరా," మాంకూ అన్నాడు. "సలికాలం మాత్తరం రాటాని కవుద్దేటి ?"

"అహ అలాకాదు. కాఫీ పూతకి ముందు వర్షాల కోసం దేవర్ని ప్రార్థించడానికి ఒస్తారు" అన్నాడు సోమయ్య.

మార్చి ఏప్రిల్ మాసాల్లో అనుకూలమైన వర్షాలు పడితేనే కాని కాఫీచెట్లు పూత పట్టవు. ఆ ఒక్క పూతమీద సంవత్సరం పంట ఆధారపడి ఉంటుంది ఒక్కొక్కప్పుడు వర్షాలు ఆలస్యమవుతూ ఉంటాయి. అప్పుడు పంట దెబ్బ తింటుంది. ఎప్పుడయినా పడకపోవడం కూడా కద్దు. ఆ యేడాదికి పంటమీద ఆశ ఒదులుకోవాలిసిందే ఈ అవాంతరాలనుంచి తప్పించమని కూర్గు ప్రజలు దేవర్ని కొలుస్తారు. జాతర జరుపుతారు. గాలిదేవరు గాలిదేవత, వర్షం దేవత. పెనుగాలులలో ఋతుపవనాల్ని లాక్కొచ్చి సకాలంలో వర్షాలు కురిపించే ఆప్తబంధువు. అయిదారు ఎకరాల కాఫీ తోటలున్న సామాన్యుడికైనా, అయిదారువేల ఎకరాల్ని కనిబెడుతున్న కంపెనీ మేనేజర్లకైనా గాలిదేవరు దయా, సహాయం అవసరం. అందుకే జాతి, మత విచక్షణా, అంతస్థుల భేదాలూ పాటించకుండా అందరూ ఈ ఉత్సవంలో పాల్గొంటారు

"అంత మగాత్తెం ఉండమట్టే గుర్రాల్దొర యీదారి పూరోల్లందరికీ ఒదిలిండు" అన్నాడు మాంకూ

"గుర్రాల్దొరంటే మేంగిల్స్" చిన్నప్పతో చెప్పాడు సోమయ్య.

"ఆ, మంగిలీసుదొరే. మాకండీసను మడిసి గుర్రవెక్కి సొవారీ సేత్తే గెలిసీ వోడీ బూపెపంచకంలో నేడనివోరు. పులియేటకెత్తే కత్తీ, తుపాకి అక్కన్నేదు" అన్నాడు మాంకూ.

ఒకరోజు తోటలోఉన్న ఒక బిల్డింగు రిపేరు చేస్తున్నారు. పొరపాటున పనివాళ్ళు ఒక పిల్లవాడ్ని బిల్డింగుపైన వదలి వెళ్ళిపోయారు. తరువాత వారి ఏడ్పు విని యజమాని బయటకు వచ్చాడు తన ఇంట్లోనించి. సంగతి గ్రహించాడు. ఒక తాడు పైకి విసరివేసి వాడ్ని నడుముకు కట్టుకోమన్నాడు. తాడు కట్టుకున్న తరువాత క్రిందికి లాగాడు. అంతటితో వాడు క్రిందపడ్డాడు. కాలు విరిగింది. అందరూ పోగై "ఏమయ్యా ఇట్లా చేశావు" అని అడిగితే "ఏమిటయ్యా మహామాట్లాడ్తారూ? ఒకసారి ఒకపిల్లాడు బావిలో పడితే ఇలాగే తీశాను"అన్నాడు యజమాని.

భవాని (మేడ్చల్)

"అందుకే ఇంటికి పరుగుచ్చుకున్నాడు" అన్నాడు సోమయ్య.

"పోన్నేదొరా, ఆ మారాజు వెళ్ళిపోటవే నెయ్యం. దొరసానమ్మకి యీ వోనలూ, ఒరదలూ పట్టేయి కావు. సీవగడ్డనే వుంటూ ఒక్కోతలికి ఒచ్చిపోతా వుండీవోరు" అన్నాడు మాంకూ.

"అప్పుడి తోట అమ్మకుండానే వుంటే కాఫీ తెస్తున్న దొరలకి కుబేరుడై పోయేవాడు" అన్నాడు సోమయ్య.

"యొదవ డబ్బు. ఆరికున్నాది సొత్తేటి ?"

కాలిబాట వాళ్లని చదునైన ప్రదేశంలో పెద్ద వృక్షం కిందకి తీసుకొచ్చింది. చెట్టుకింద మూడడుగుల ఎత్తున రాతిముక్కలూ మట్టీ కలిపి దిమ్మ వేసి ఉంది. దానిమీద చతురస్రాలగా పగలగొట్టిన తెల్ల రాళ్లతో కట్టిన చిన్నయినప్పెట్టెలాంటి చీకటిగది. లోపల విగ్రహం రూపురేఖలు చెక్కని ఒక రాయి. దానిపక్కన త్రిశూలం రాతిమీద పెద్ద విడుపాటి ఎర్రని కుంకుంబొట్టు.

"సెప్పులిడిసేసి దేవొరుకి దన్నవెటుకోండి" అన్నాడు మాంకూ. చుట్టుపక్కల మొలిచిన బంతి చెట్లనుంచి పువ్వులు తెంపుకువచ్చి తలొకటీ పంచిపెట్టాడు.

"ఇప్పుడియ్యెట్టండి. అనాకా దొర్లపేరు సెప్పి కోడి పెట్టకెళ్తా" అన్నాడు. అంత దగ్గిరగా మాట్లాడుతోంటే మాంకూ నోట్లో నుంచి సారా వాసన గుప్పుమని కొట్టింది.

"ఇదేనా గాలిదేవరు గుడి ?" అప్పటివరకూ నోరు మెదపని తెల్లబట్ట మనుషుల్లో ఒకతను ఆశ్చర్యంగా అడిగాడు.

"ఇదే, నమ్మకంలేకుండా ఉన్నారా ? పట్నాల్లో గుళ్లలాంటి పెద్ద కట్టడాల్ని వూహించుకున్నట్టున్నారు" నవ్వాడు సోమయ్య.

"సిన్ని గుడి గందా అని ఎగతాళి సెయ్యబోకండహో. మరి గంటే దేవొరిక్కను కొచ్చెనా మగాత్తెం సూపగల్డు రు" అన్నాడు మాంకూ.

'ఎవరేమన్నారా ?"

సోమయ్యకి తన మాటల్లో ఎక్కడైనా అపరాధం స్ఫురించిందేమోనని భయంవేసింది.

"ఆశ్రయిస్తే ఎంత దయగా వరా లిచ్చినా, ఆగ్రహం వస్తే అంతకి రెట్టింపు పట్టుదలా ఉంది గాలిదేవరుకి" అన్నాడు తక్కినవాళ్ళ వైపు తిరిగి. అతనికి మేంగిల్స్ పడ్డ కష్టాలు జ్ఞాపకం వచ్చాయి. వాటిగురించి మాట్లాడకుండా ఉండలేకపోయాడు.

మేంగిల్స్ కట్టించిన పెద్ద బంగళా పూర్తవొస్తున్న రోజులు. అంతవరకూ అతను శిథిలమై పోతున్న పాత యింట్లోనే ఉండేవాడు. అసలు మేంగిల్స్ బ్రదర్స్ కొన్నప్పుడు ఎస్టేటు మంచి స్థితిలో లేదు. కాఫీ మొక్కలు తిండిమొహం ఎరగనట్టు ఒడిలిపోయి ఉండేవి. వాటిని సంస్కరించి కొంత డబ్బు చేసుకొనేవరకూ మేంగిల్స్ భార్యాపిల్లల్ని ఇంగ్లండులో తన అన్న దగ్గర నిడిచి పెట్టేడు. వాళ్లనీ ఆశ్చర్యపరిచేటంత పెద్ద బంగళా కట్టి గాని ఎస్టేట్లో ఉంచననేవాడు. చివరికి బంగళా కట్టగలిగాడు కాని, దాని భోగం అనుభవించలేకపోయాడు. ఆ బంగళాలో వంటగది నుంచి వాడిన నీళ్ల పోడానికి కట్టిన సిమ్మెంటు కాలవ గాలిదేవరు విగ్రహం పక్కగా పోయేది. అది దేవరుకి అపచారమని, వంటగదిని మార్చమనీ కూలీ జనం మేంగిల్స్ని ప్రాధేయపడ్డారు. అతను నవ్వి వాళ్లని పొమ్మని కసిరాడు. దేవరు కాగ్రహం కలుగుతుందనీ, అప్పుడు కీడు మూడడం తప్పదనీ హెచ్చరించారు. మేంగిల్స్ లెక్కచెయ్య లేదు. మూఢనమ్మకాలని విసుక్కున్నాడు. పైగా అనుకున్న రోజుకి ముందే,— వెయ్యదలుచుకున్న కుర్చీలూ, బల్లలూ ఇతర సామాన్లతో యిల్లు నిండకముందే, కొత్త బంగళాకి మారాడు. ఆరోజు నుంచీ అతని కష్టాలు మొదలయ్యాయి. గుర్రపు స్వారీకి వెళ్ళినవాడు చెయ్యి విరక్కొట్టుకుని వచ్చాడు. • తరవాత తరవాత అతను తాగుతున్న గ్లాసులు మాయమయ్యేవి. ప్లేట్లల్లో భోజనం బదులు రాళ్ళు కనిపించేవి. తలుపులు జాగ్రత్తగా బిగించిన గరాజ్ లో కారు రాత్రిళ్ళు స్టార్టయి, హారన్ మోగడం ప్రారంభించేది. ఇటువంటివే ఇంకా లెక్కలేనన్ని. గాలిదేవరు నిదర్శనాలని అందరూ పోరు పెట్టారు. మేంగిల్స్ భయపడ్డాడు. కాని తొందరగా లొంగలేదు. ఇల్లు మారిన పదవ రోజున తన చిన్నకొడుకు హఠాత్తుగా చచ్చిపోయాడని ఇంగ్లండునుంచి కేబుల్ వచ్చినప్పుడు మాత్రం అతని ధైర్యం సడలిపోయింది. దానికి తోడు ఆ యేడాది సకాలంలో వర్షం పడక కాఫీ చెట్లు సరిగ్గా పూత పుయలేదు. వెంటనే ఎస్టేటు బేరానికి పెట్టి పాత యింట్లోకి మారిపోయాడు.

"ఏటి సేత్తాం, రాతట్టాగుంటే. ఆయేల ఒచ్చేతలికి బుద్ధి అట్టా సేయిస్తది. దరమరా జంటి పెబువులికి పెడసరం బుద్ధి వుడతాదని కలగాత్తేవా ?" అన్నాడు మాంకూ.

"గుడి కట్టమని పురమాయించేడని మేంగిల్స్ మీద వీడికంత అభిమానం" మాంకూవైపు తిరిగి అన్నాడు సోమయ్య,

"దాంట్లో ఏమాత్రం మిగిల్చేవురా ?"

"దొర్లు పరాసికా లాడతన్నారు" అన్నాడు మాంకూ.

"ఈ గుడి నువ్వు కట్టేనా ?" చిన్నప్ప అడిగాడు.

"ఔనుదొరా. తప్పుసేసిండని సిచ్చకి గుడి లేపిండు గుర్రాల్దొర. నన్ను సూత్తానికి ఉండమనిండు. కానా డబ్బుయి పోనాది. నాదీ కాంతో కూంతో అడ్డాది" అన్నాడు మాంకూ. సోమయ్య నవ్వాడు.

"మేంగిల్స్ ఒదిలేసిన బంగళాకి వెళ్లడానికి ఇక్కణ్ణుంచి దారుందా ?" సోమయ్యని చిన్నప్ప అడిగాడు.

"ఏరా ?" మాంకూ వైపు చూశాడు సోమయ్య.

"అదేటి దొరా, యీ పెబ్బినకాల గుట్టమీదున్నాది, అదిగదే బంగలా. కొట్టిన దారేటీ నేదు."


"పోగలమా ?" అన్నాడు చిన్నప్ప.

అందరూ బంగళాకి బయల్దేరారు. చిన్న గుట్టమీద విశాలమైన భాగం చదునుచేసి ఉంది. ముళ్ల తుప్పలూ, అడివి మొక్కలూ ఇంటి చుట్టూ దట్టంగా పెరిగి ఉన్నాయి. ఇంటి తలుపులు ఎవరో పీకేసినట్టున్నారు. గుమ్మాలు సగం పైగా చెదలు తినేసో, వూడిపోయో ఉన్నాయి. అక్కడక్కడా కిటికీలకు ఒక్కొక్క గాజుపెంకు వేలాడుతూంది. కప్పుమీద మచ్చుకైనా ఒక్క పెంకు లేదు.

'పెంకులన్నీ మాంకూ పట్టుకుపోయి ఉంటాడు' అన్నాడు సోమయ్య.

"అమ్మో, యీ బంగలా సరుకు అంటుకోటవే?" అన్నాడు మాంకూ.

"నీ యింటికి పెంకులూ కలపా ఎక్కణ్ణుంచి వచ్చినయ్యిరా ?" మాంకూ యింటివైపు చూపించాడు సోమయ్య. వాళ్లొక్క ఒచ్చిన దారికి ఎడంగా అరటిచెట్ల మధ్య కనిపించింది. కూలీల యిళ్లలా లేదు. కొంచెం పై అంతస్థుకి చెందినట్టుంది.



"వీడు కాంట్రాక్టరయ్యాకా స్వయంగా కట్టుకున్నాడు" అన్నాడు సోమయ్య మళ్ళీ.

"రగతం వోడ్చి గడిచ్చిన సొమ్మెట్టి కట్టిచ్చీసు" అన్నాడు మాంకూ. సోమయ్య పెద్ద నవ్వు నవ్వాడు.

కూలిపోయిన ముందు గుమ్మంలోనుంచి చిన్నప్ప బంగళాలో ప్రవేశించాడు. తక్కినవాళ్ళు అనుసరించారు.

"పెద్ద బంగళా."

"మేంగిల్స్‌కి చాలామంది పిల్లలుండేవారట. అరుగు రనుకొంటాను. తలొక గదీ కట్టించి, అతిథులకి యింకో రెండు కట్టించాడు" అన్నాడు సోమయ్య.

"ఇది స్నానాలగదిలా ఉంది" రెండో తెల్లబట్ట మనిషికి స్నానాలగది చూస్తే ప్రాణం లేచివచ్చింది. దాని పొడుగూ, వెడల్పూ, ఎత్తూ చూసి ఎన్ని మొజయిక్ పెంకులు వెయ్యాలో ఒక్క నిముషంలో అంచనా వేసేశాడు.

"స్నానాల గదులూ, మొజాయిక్ పెంకులూ ఉంటే నీ కింకేవీ అక్కర్లేదు" నవ్వాడు చిన్నప్ప.

మేనేజింగ్ డైరెక్టరు మెప్పు అతన్ని సంతోషంలో ముంచి ఎత్తింది.

"అన్నేళ్ళ క్రితం కూడా యింత విశాలంగా స్నానాల గదులు కట్టేరంటే నమ్మలేకుండా ఉన్నాను" అన్నాడు.

"గింట్లో వేసిన తొట్లె లవీ చూస్తే మరీ ఆశ్చర్యపోదురేమో మీరు. ఇంగ్లీషు తయారీలో ప్రత్యేక రకానివట" అన్నాడు సోమయ్య.

"సూత్తే కల్లు జిగేల్మనీది. సవద్రం నడాన్ని ముంచేసిన్రు" అన్నాడు మాంకూ.

"ఆఁ" తెల్లబట్ట మనిషి ప్రాణం కొట్టుకుపోయింది.

"అవును, మేంగళూర్ సముద్రంలో పారేయించేశాడు మేంగిల్స్". అన్నాడు సోమయ్య.

"ఎందుకు ?"

"వాటికి గాలిదేవరు శాపం తగిలింది. మళ్ళీ సీత ఇంటికిపోతూ మేంగిల్స్ కొత్త బంగళా స్నానాల గదుల్లో తొట్లెలూ, షవర్లూ, అద్దాలూ, అప్పటికి తయారై వచ్చిన కొద్దిపాటి కుర్చీలూ, సోఫాలు వంటి విలువైన సామాన్లూ రెండు రెండెడ్ల బళ్ళకేసి పట్టుకుపోదామనుకున్నాడు. మొదటి బండి వంద గజాలు నడవకుండానే ఒక యెద్దు కూలిపోయి చచ్చిపోయింది. ఈ అపశకునంతో సామాన్లు ఎస్టేట్లో ఉండడానికి వల్లకాదు, దూరంగా పారెయ్యాలని గోల బయల్దేలింది."

"అమ్మెయ్యకపోయారా ?" అడిగాడు తెల్లబట్ట మనిషి

"అమ్మడంలాగే ఉంది. పడిపోయిన బండిలో వస్తువులు తిరిగి బంగళాకి జేరవెయ్యడానికే ఎవ్వర్నీ ఒప్పించలేకపోయాడు మేంగిల్స్. ఎంత డబ్బాశ చూపించినా ఒక్క లారీ డ్రైవరూ బండివాడూ బరువు తీసుకెళ్ళి పారెయ్యడానికి ధైర్యం చెయ్యలేదు."

"సిగురుకి ఆ కిరస్తానీ బొట్నేరు తోలుకెళ్ళిండు. అల్లంతెత్తుకెరటం లెగిసిందంట ఆటిన్ని గిరాటేసేతలికి" అంది పుచ్చుకున్నాడు మాంకూ.

గాలిదేవరు

"నిజంగా సముద్రంలో పారెయ్యలేదటగదా?" అన్నాడు చిన్నప్ప. మాంకూ ఒకటి రెండు నిముషాలు సంకోచించాడు.

"ఏటో దొరా, నాకు తెల్దు. ఆడయ్యన్నీ అట్టుకెల్లి యాపార వెట్టిండని యిక్కడోల్లు గుసగుసలాడుకునేవోరు" అన్నాడు.

"మీరెవరూ మళ్ళీ బట్లర్ని చూళ్ళేదా ?"

"ఏటిదికి ? ఆడు బాగడిపోనాడంటూ యేడుత్తా వుంటానికి ఆడముండోడ్నేటి నేను ? సేవుంటే నివ్వూ సంపాదిచ్చాల."

"వాడు డబ్బు గడించిన విషయం నిజమేనన్నమాట" అన్నాడు సోమయ్య.

రాజారావు మిత్రుడు రాఘవరావింటికి వెళ్లేప్పటికి రాఘవరావు నేలమీద గెంతుతూ వుండడం చూసి ఆశ్చర్యపోయాడు.

రాజారావు:—ఒరేయ్ రాఘవా ఎందుకురా అలా గెంతుతున్నావు నిష్కారణంగా? భద్రం! ఏమైనా ప్రమాదం అయ్యేను?

రాఘవరావు:-(రిస్టుచూపిస్తూ) ఈ వాచీ చూశావా వరాలి దగ్గర చవగ్గా పాతికరూపాయిలకి కొన్నాను.

రాజారావు:- ఊఁ అయితే.

రాఘవరావు:- నే గెంతడం మానేస్తే వాచీ ఆగిపోతుంది.

బు. బాబీ (విశాఖపట్నం)

"అదేవో, నాకెట్టా తెలుస్తది ? ఎట్టా గడించిండో, ఏపాటి గడించిండో నే నాడికాడికిపోనేదు, ఆడ్నాకు సెప్పనేదు-ఈకు సుద్దపు యెదవలు కూసిందే. ఆయెన కాల ఆడింకా పెద్దోడయిపోయిండంటూ యేడిసేవోరు. తెలకడుగుతాను దొరా, పుంజిడు పింగానీ సిప్ప లుచ్చుకుని లచ్చలు గడిచ్చటానికీ, ఆడి సేతిలో మాయ మంతరం వుందేటి ?"

"పింగాణీ చిప్పలా ? వాటి విలువ నీకు తెలిసినట్టు లేదు." తెల్లబట్టమనిషి మనస్సు చివుక్కుమంది.

"పోన్లే. మాంకూకి మనం ఇప్పుడుద్యోగం ఇవ్వటం లేదుగా. వాటిగురించి బోధించనక్కర్లేదు" నవ్వాడు చిన్నప్ప.

"మీరు ఉద్యోగం ఇస్తానంటేమటుకు వస్తాడేటివాడు ?" అన్నాడు సోమయ్య.

"దొర్లకి మునలోడ్నిసూత్తే ఆసికంగా వున్నాది. వచ్చే పాణం, పోయే పాణం గాల్దేవురి పాదాల కాడ వగ్గేయాలిసిందే" అన్నాడు మాంకూ

"చూశారా, వాడి కిక్కడ కొండంత వ్యాపారం ఉంటే ఒదులుకుని మీ దగ్గరికెలా రాగలడు ?" అన్నాడు సోమయ్య.

"ఒద్దులే మాంకూ, మేం పెట్టుబట్టడంలేదులే" అన్నాడు చిన్నప్ప.

"అంతేసి ఊసులాడమాకండిదొరా" మాంకూ చేతులు జోడించి చిన్నప్పకి దణ్ణం పెట్టాడు.

స్నానాలగదినుంచి బయటవరండామీదకీ, అక్కణ్ణుంచి బంగళా వెనకభాగంలోకీ కదిలారంతా.

"దిట్టమైన కట్టడం" అన్నాడు తెల్ల బట్ట మనిషి.

"కలకాలం ఉండాలని కట్టించిందికాని ఇలా అవుతుందనుకోలేదుగా" అన్నాడు సోమయ్య.

"మేంగిల్స్‌ని భయపెట్టింది బట్లరేనట ?" మాంకూ వైపు తిరిగి చిన్నప్ప అడిగాడు

"ఆడేంసేసిండు ?" అన్నాడు మాంకూ, "దొర బంగలా యిడిసిపెట్టి యెల్లిపోతంటే బెయమాద్దని పోరెట్టేండు. ఆ మారాజింటేనా ? ఆతలికే ఆరిగుండె బేజారెత్తిపోనాది. ఈ యెదవ హొలహొలా యేడిసిండు."

"తమాషాలన్నీ అతనేచేసి దేవరు మహాత్యం అని మేంగిల్స్‌ని నమ్మించాడంటారే ?" అన్నాడు చిన్నప్ప మళ్ళీ.

"అదేటి సాబువు, గుర్రాల్దొర సేసింది తప్ప యిదేవోరుకాగ్గరంవాత్తేనీ."

"కనిపించిన వాణ్ణాంతా అల్లరిపెట్టి ఏడిపించడం అతనికి సరదాఅటగదా ?"

"ఆడికాగొనం వున్నది. ఓపాలి యేటిసేసిండూ, మా యింటిది అమ్మోరుకి కోడిపెట్టకోసెట్టింది. పూనకంఅంటా యీడొచ్చి తలకాయకాణ్ణుంచి సొంతంబొంచేసిపోయిండు."

చిన్నప్ప నవ్వాడు.

"మేంగిల్స్‌ని కూడా ఒక్క ఆట ఆడించాడని చెప్తారు" అన్నాడు.

"అబద్దం. ఎవోరుదొరా సెప్పేదీ ? ఈ తోట్లో ఒక్క గాడిది కొడుకుని సెప్ప మనండిసూత్తా. నాలికి సీలిపోద్ది" అన్నాడు మాంకూ.

"మరి మెంగిల్స్ తాగుతున్న గ్లాసు తీసేసి మాయమైపోయిందని పుకారు పుట్టించలేదూ?" అన్నాడు చిన్నప్ప.

"అది సత్తెవేదొరా" మాంకూ ఒప్పుకొన్నాడు.

"నిజంగానా ? ఏం జరిగింది ?" ఆత్రుతగా అడిగాడు సోమయ్య.

"ఆయాల దొర సీకాగ్గా ఎగిరిపడతండాడు. సెయ్యిరిగి కట్టేస్కుని ఆసుపత్తిరినించి వత్తానే పిచ్చోడ్నాగా యిల్లంతా గాలిచ్చేత్తా గళాసుమీద గళాసు యిస్కీ ఎక్కిచ్చేత్తండాడు. ఆతలికి కూలోల్లం సూట్టానికెల్లాం. ఎట్టాగీనా వొంటెల్లు ఆకాడ్నుంచి తప్పిచ్చెయ్యటానికి ఒప్పించాలా అని."

"వంటిల్లు మార్చడవెందుకు, నీళ్ళ గుడి

దగ్గిరకి పోకుండా చెయ్యాలేరా ?" తెల్లబట్టల మనిషికి సందేహం వచ్చింది.

"బెమ్మాండవేటిగాని, కొండవాటం అట్టాగున్నాది. సిమ్మెంటూ సున్నమూ యేసికట్టేచ్చిన తూవు యిరగ్గొట్టనంటా పంతవట్టి కూసున్నాడు దొర. మాయన్నీ తెలింతక్కువ నమ్మకాలంటూ కూకలేసిండు."

"తరవాతేవయిందో చెప్పు" తొందరపెట్టేడు సోమయ్య.

"ఏటవుద్ది. మైకవులో వున్నాడేమో, పూట్టానికీల్లేదని గసిరిపొమ్మనేసిండు. కూలోల్లం ఒగ్గనేదు యిసురుగావచ్చి మీదపడిపోయిండు. నోపల బొట్లేర్లూ, వంటోడూ దొర యిడిసేసిన కొంత యిస్కీఉంటే, తాగేస్రీను. దొర తాగటం అయిపోవాదని అల్లరబెవు. ఆనాకా దొర కూకలేత్తే బొట్లేరు బెయంపడిపోనాడు. అడికి తెలవదంటా బొంకిండు. వంటోడూ అట్టానే బుకాయించిండు. పొద్దు పొడిసేయేలకి దొర తాగే గలాసు గాల్దేవరు మగాత్తాన్న మాయవయిందంటా వోర్త గుప్పు మన్నాది.

"నిజం బయటపడకుండా ఉందా ?" అన్నాడు తెల్లబట్టల మనిషి. ఏ విషయాన్నీ తర్కించకుండా నమ్మడం అతని కలవాట్లేదు.

"మాలాటోల్లు నలుగురి సెవులుకాడి కెట్టాగో వత్తాది, కూలోల్లందరికీ యెట్టా తెలుత్తాదీ ? ఆ యేడవ లిద్దరూ అడల్తా వొనికిపోతండారుగందా వోరిప్పుతారో యేవో"

"ఒకళ్ళకి తెలుస్తే అందరికీ తెలిసినట్టే" అన్నాడు తెల్లబట్టల మనిషి.

"గుర్రాల్దొరమాత్తరం నమ్మేరేటి? మోసవయిపోనాదంటాశొన్నాల్లు సీదరిచ్చుకునీవోరు. కడం మగోత్తాల సందట్లో యిదీ కమ్ముకుపోనాది" అన్నాడు మాంకూ.

"తక్కిన నాటకం కూడా బట్లరాడిందేనట" అన్నాడు చిన్నప్ప.

"మీ కిదంతా ఎలా తెలుసును ?" అడిగాడు సోమయ్య.

"విన్నాను" అన్నాడు చిన్నప్ప.

తను విన్నది చెప్పాడు.

గాలిదేవరు మహిమవల్ల విస్కీగ్లాసు మాయమయిందని మేంగిల్స్ నమ్మనిమాట నిజమే. ఇది జరిగిన మర్నాడే బంగళా ఆవరణలో పెద్దచెట్టు విరిగిపడి అతని పెంపుడుకుక్క చచ్చిపోయింది. దీంతో మెంగిల్స్ మనస్సు కలవరపడడం మొదలుపెట్టింది. దానికితోడు కూలీల గోల. అయినా జడిసినట్టు ఎవరికీ తెలియకుండా ఉండాలని చాలా ప్రయత్నించాడు. ప్రతిపనిలోనూ అధైర్యం అపోహ, భయం కమ్ముకువచ్చేవి. వింతగా ప్రవర్తించేవాడు. యజమాని నిర్బలత్వాన్నిచూస్తే బట్లరుకి నవ్వాగేదికాదు. దొర పిరికితనాన్ని ఆసరాగా తీసుకుని అల్లరిపెట్టి వినోదించకుండా ఉండలేకపోయాడు. భోజన సమయంలో వాయికీ వాయికీ పళ్లేలు మార్చేటప్పుడు పిలు చూసుకొని అన్నం పళ్లేంమార్చేసి నేర్పుగా రాళ్ళు పెట్టిన పళ్లెం ఇరికించేవాడు. మెంగిల్స్ పడకగది డ్రాయర్లో దాచుకున్న మారుతాళంతీసి, గరాజ్ పైకప్పు నుంచి లోపలికిదిగి కారు స్టార్టుచేసి హారను వాయించి పారిపోయేవాడు. ఇంకా ఇటువంటివే ఎన్నో. మేంగిల్స్ కంగారుపడుతుంటే, హడలిపోతుంటే, యితనికి ఆటగా ఉండేది. తమాషాల్ని నిజం అని నమ్మించగలిగానని మురిసిపోయేవాడు. అయితే, అవి వింత పరిణామాలకి దారి తీస్తాయనుకోలేదు. అంతా జరిగిపోయింతరువాత చెప్పడానికి ధైర్యం చాల్లేదు.

"దొర సెటతావుంటే నమ్మడానికిల్లేకంటూ సిత్తరంగా వున్నాది" అన్నాడు మాంకూ.

"నాకూ అలాగే అనిపిస్తూంది" అన్నాడు సోమయ్య.

కొంతసేపు జీపులో తిప్పి ఎస్టేటు చూపించి, గాలిదేవరు దర్శనం చేయించి ఫోటో విస్కీకీ, కులాసా కబుర్లకీ తిరిగి అతిథుల్ని బంగళాకి తీసుకుపోదామనుకున్న సోమయ్య తను ఊహించలేని విషయాల ఒత్తిడికి తట్టుకోలేకపోయాడు.

"వంటిల్లెటువైపు?" అన్నాడు చిన్నప్ప. అప్పటికే యిల్లంతా కలయజూసి చదరపు గజాలూ ఘనపరిణామాలూ లెక్కకట్టిన తెల్లబట్టలమనిషి "ఈ చివర" అంటూ దారి తీశాడు. చిన్నప్ప వంటగదిలో ప్రవేశించి, పాత్రలు కడిగే తొట్టిని పరీక్షించడం ప్రారంభించాడు. తొట్టి సిమ్మెంటు చాలావరకూ పగిలిపోయిఉంది. లోపల ఇటికలు కూడా మూడు వంతులు కరిగిపోయాయి. మీద ఒకప్పుడు కొళాయి ఉండేదనడానికి ఆనవాలుగా



విరిగిపోయిన రేకు ముక్కలు ఇక్కడా అక్కడా గోడకి అంటిపెట్టుకుని ఉన్నాయి. తొట్టికింద నీళ్ళు పోడానికి చేసిన కన్నం పూర్తిగా పూడుకుపోయింది. నేలమీదపడున్న ఒక పుల్లనితీసి కన్నం కెలికాడు చిన్నప్ప.

"ఇక్కణ్ణుంచేనా నీళ్ళు గాలిదేవరు విగ్రహం దగ్గిరకి పోయేది ?" అన్నాడు మాంకూని చూసి.

"అవును."

వంటగది బయటకివచ్చి సిమ్మెంటు కాలవకోసం చూశాడు చిన్నప్ప. గడ్డి మట్టితో కప్పబడిపోయి ఉంది. ఇక్కడా అక్కడా కొంతరాయి బయటకి కనిపిస్తూంది. దాని వారన కాలిజోడుతోకొట్టి వర్షాలకి మెత్తబడిన కొంతమట్టిని పైకి లాగాడు.

"ఆ కత్తితో కాస్త పాడు మాంకూ" అన్నాడు.

మాంకూ మట్టిబెళ్ళల్ని పెళ్ళగించడానికి ఉపక్రమించాడు సోమయ్య కేవీ అర్థం కాలేదు. కూడా తీసుకువచ్చిన కర్రతో తనూ కాలవ శుభ్రం చెయ్యడం మొదలుపెట్టాడు.

"ఇక్కడ చూడు మాంకూ" అన్నాడు చిన్నప్ప ఉత్సాహంగా. మాంకూ వెనక్కి తిరిగాడు. సిమెంటుకాలవ అక్కడ కొట్టేసిఉంది. ఆ పైన నీళ్ళ పోకుండా రాళ్ళు ఒకదానిమీద ఒకటి పేర్చి ఉన్నాయి. అక్కణ్ణుంచి మలుపు తిరిగి కొండకి రెండవ వైపు నీళ్ళ పారడానికి కట్టిన సన్నకాలువ ఆనవాళ్ళు చూచాయగా కనిపిస్తున్నాయి. "ఈకాలవ ఎక్కడికి పోతుంది మాంకూ ?" అన్నాడు చిన్నప్ప.

మాంకూ ముసలి కళ్ళు మిలమిలా మెరిసాయి. చిన్నప్పని పరిశీలించి చూశారు.

"ఏం మాంకూ" అన్నాడు చిన్నప్ప మళ్ళీ.

"దొర్లకి తెలీని యిసయవేటి ?"

ఆ పక్కనే తవ్విన గోతిలోదిగి నుంచున్నాడు మాంకూ.

"ఇక్కడికి" అన్నాడు.

అతను లోపలనుంచి చేకపోతే అది గొయ్యని తెలియడం కష్టం. కలుపు మోకాళ్ళదాకా మాంకూని కప్పేసింది.

సోమయ్యకి చెప్పలేనంత ఆశ్చర్యం వేసింది. చరచరా గొయ్యి దగ్గిరకి వెళ్ళాడు.

"వంటింట్లో నీళ్ళు విగ్రహం దగ్గరికి వెళ్ళవే లేదన్నమాట !" అన్నాడు.

మాంకూ ఉన్న పళ్ళన్నీ బయటపెట్టి నవ్వాడు.

"అంతా తెలునుండే దాచిపెట్టేవురా ?" ఉరిమాడు సోమయ్య.

"నేనుదొరా" అన్నాడు మాంకూ.

"ఇంకా అబద్ధాలే. వెధవా"

"సత్తెంతొరా, అడుసోయేటలికి నాకు తెల్దు" అన్నాడు మాంకూ.

"ఎవరు ?"

"ఆడే, కిరస్తానీ బొట్లేరు"

"వాడు తవ్వేడా ఈ గొయ్యి ?"

"ఆడేమరి. వంటింట్లో అయ్యా ఇయ్యా కడిగినోడాళేగందా" అన్నాడు మాంకూ.

"వాడెళ్ళిపోయింతరవాత తెలిసిందని దొరతో చెప్పడం మానేస్తావ్రటా రాస్కెల్...... స్కౌండ్రల్......"

సోమయ్య తిట్లతో గుక్క తిప్పుకోలేక ఉక్కిరి బిక్కిరయ్యాడు. అది మాంకూ వ్యక్తిగత సంబంధమైన విషయం అన్న తలపు అతనికి రాలేదు. జరిగింది ఎన్నో ఏళ్ళ క్రితంఅనీ, తనకి పరిచయమైనాలేని మెంగిల్స్కనీ, దానివల్ల తనకే నష్టమూ కల్గలేదనీ కూడా అనిపించలేదు. కింద పనిచేసే కూలీమీద ఎస్టేటు నడిపే దొరల పక్షాన్న అతడు క్రోధుడైపోయాడు.

"దొర్ల కోంపడమాకండి" అన్నాడు మాంకూ, "గాల్దేవరు పూసు సెప్పుకుంటా బతికీ మొదవని."

"మాంకూ" పిలిచాడు చిన్నప్ప. అతని గొంతులో మార్దవం ఆవరించింది.

మాంకూ తలెత్తిచూశాడు.

"నీ గురించి మా తాత నా కెందుకు చెప్పలేదో తెలియడంలేదు" అన్నాడు.

"ఏటిదొరా! తవురనేది, తాతా ?" ఆశ్చర్యపోయాడు మాంకూ

"అవును చిన్నప్ప"

"కిరస్తానీ బొట్లేరు !"

ఆప్యాయంగా ఏందోనీ చిన్నప్ప దగ్గిరకివెళ్ళి ఒళ్ళు నిమిరి చూశాడు మాంకూ. నచ్చినట్టు తృప్తిగా కనుబొమ లెగరేసి బుర్ర ఆడించాడు. ఆసాన్నిహిత్యానికి అతనిలో విగ్రహం కట్టలు తెంచుకుంది. గట్టిగా నవ్వాడు.అ నవ్వు పెద్దదై ఇంకా పెద్దదై లోయ మారుమోగింది. వారించాలని ఎవరికీ తోచలేదు. ★

దేవయ్య కథ

(27-వ పేజీ తరువాయి)

కాసులు గుప్పిళ్ళతో విసరడం మొదలుపెట్టాడు. అందరికీ ఎంతో ఆశ్చర్యంవేసింది. తమతమ తాహాతులుకూడా మరిచి ఏరుకోవడం మొదలుపెట్టారు. వాళ్ళ తాపత్రయం, ఆత్రుత చూసి దేవయ్య నవ్వుకున్నాడు. అంతా అయ్యాక "యిప్పటి కింతే! తరవాత కావలిస్తే మళ్ళీ ఇంకోసారి" అంటూ ముందుకు పోయాడు.

ఒకచోట కొంతమంది కలిసి పాటలు పాడుతున్నారు. వారి దగ్గరకివెళ్ళి కొంతసేపు పరకాయించాడు. పెదవి విరిచి "అబ్బే! ఇవేం పాటలూ?" అన్నాడు.

"మరి యింకెలా పాడాలేమిటి?" అని నీలిగారు వాళ్ళు.

"చూపించనా? ఉండండి"అంటూ జొన్నకుప్ప దగ్గరకిపోయి, ఒక కంకి తీసి నేలకేసి కొడుతూ,

ఓ కంకీ! ఓ కంకీ!
నా బానిస ఆనతి యిది
ఇందులోని గింజలన్ని
సిపాయిలుగ మారుగాక!

అని మంత్రం చదివాడు. మరుక్షణంలో ఒక పటాలం ముందు వాద్యగాంద్రతో, అక్కడ తయారైంది. వాద్యగాళ్ళని వాయించమని, ఆ పటాలాన్ని తీసుకుని వీధులవెంట తిరగడం మొదలుపెట్టాడు. ఊరు ఊరంతా ఈ విడ్డూరం చూడడానికి వచ్చేశారు. అందరూ ముక్కుమీద వేలువేసుకోవడమే! అంతకు ముందు పాడిన అమ్మాయిలు కిమ్మనకుండా ఊరుకున్నారు.

అలా ఊరంతా త్రిప్పి, ఎవరినీ కూడా రావద్దని, మళ్ళీ ఆపటాలాన్ని తీసుకుని అడవిలోకిపోయి, మళ్ళీ అందర్నీ జొన్నకంకులుగా మార్చేశాడు. ఏమీ తెలియనట్లు యింటికి వచ్చేశాడు దేవయ్య.

7

ఈ విషయాలన్నీ విన్న వస్తాదు వాకయ్య ఆశ్చర్యానికి మేర లేదు. ఆ ఆశ్చర్యంలోనే అతనికి ఒక మంచి ఆలోచన కలిగింది. అందుకని దేవయ్య దగ్గరకి వెళ్ళి "ఏరా తమ్ముడూ! అంత పటాలాన్ని ఎక్కడనుంచి రప్పించావురా? నాకు చెప్పవూ?" అని అడిగాడు.

"ఆగొడవ యెందుకూ నీకిప్పుడు? వాళ్ళతో నీ కేంపని?"



"నా కేంపనా? భలేవాడివే! పటాలం ఉంటే ఎన్నిపనులైనా చేయవచ్చునుగదరా? అవసరం అయితే రాజ్యాలే జయించి పారవేయవచ్చు." దేవయ్య ఆశ్చర్యపోయాడు.

"నిజంగా?"అన్నాడు, "మరి ఈ విషయం యింతకుముందే యెందుకు చెప్పలేకపోయావ్? నీకెన్ని పటాలాలు కావాలంటే అన్ని రప్పించి ఉండేవాణ్ణి కదా? ఇప్పుడైనా పరవాలేదు కాని, మారమ్మా, నేనూ చాలమటుకు గింజలు రాల్చేశాం."

దేవయ్య వాకయ్యని కుప్పఉన్న చోటకి తీసుకువెళ్ళాడు "ఇదిగో అబ్బాయి ఒకషరతు. నేను రప్పించే ఈ పటాలాలని తీసుకుని నువ్వు ఎక్కడికేనా వెళ్ళిపోవాలి. వాళ్లు యిక్కడే ఉండిపోతే, తిండిపేరుతో ఊరంతనీ ఊదిపారేస్తారు." అని ఒప్పించాడు దేవయ్య పటాలాలని రప్పించాడు. రప్పించాడు; ఆ ప్రదేశం అంతా నిండిపోయేటన్ని పటాలాలని రప్పించాడు.

"ఏం చాలునా?" అని అడిగాడు.

వాకయ్య సంతోషం పట్టపగ్గాలు లేకుండా పోయింది. చాలు "చాలు ప్రస్తుతానికి చాలు దేవయ్యా! నువ్వు ఎంతమంచి వాడివిరా!"

"దానికేంలే వీటిని తీసుకుని బయలుదేరి వెళ్ళిపో అంతగా అవసరంఅయితే మళ్లీ రా. అప్పుడూ మళ్లీ రప్పించి యిస్తాను. ఇంకా జొన్నకంకులు బోలెడన్ని ఉన్నాయి."

ఆ పటాలాలని క్రమశిక్షణలో పెట్టాడు వస్తాదు వాకయ్య. వాటికి తానే నాయకత్వం వహించి నడిపించుకుపోయాడు, యుద్ధాలు చేయడానికి.

వస్తాదు వాకయ్య అలా వెళ్లాడో లేదో, లావుపాటి రామయ్య యిలా ఊడిపడ్డాడు ఎక్కడనుంచో. దేవయ్య దగ్గరకి వచ్చి "ఏరా తమ్ముడూ? కాసులు ఎక్కడనుంచి తెచ్చావురా? నా దగ్గరే అటువంటి కాసులుంటేనా ఈ ప్రపంచంలోని కాసు లన్నింటినీ సంపాదించి ఉండేవాణ్ణి."

దేవయ్యకి ఆశ్చర్యం కలిగింది. "నిజంగా? ఇంతకుముందే ఈ విషయంచెప్పి ఉండవలసింది. అయినా ఫరవాలేదు. నీకెంత కావాలంటే అంతా తెచ్చిపెట్టగలను"

"ఓ మూడు గంపలు చాలు ప్రస్తుతానికి."

"ఓ దానికేం మహాబాగు. నాతో కూడా అడవికి రా. పోనీ ఓ

గుర్రాన్ని కూడా తీసుకువస్తా వేమిటి ఒక్కడివీ మోసకురాలే వేమో?"

లావుపాటిరామయ్య ఆ విధం గానే ఒక గుర్రాన్ని తీసుకుని వెళ్లాడు. దేవయ్య ఆచెట్టు ఆకుల్ని చేతితో నలపడం మొదలుపెట్టాడు. కాసులు కురియడం ప్రారంభం అయింది. మొత్తం కాసులు పెద్ద కుప్పగా తయారయ్యాయి.

"ఏం చాలునా?"

రామయ్య సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు.

"ఆ, ఆ. చాలు ప్రస్తుతానికివి చాలు దేవయ్యా! నువ్వు ఎంత మంచివాడివిరా?"

"దానికేంలే. మళ్లా నీకు కావలిస్తే రా. యింకా తెచ్చిపెడతాను. అడివిలో ఆకులకేం కొదవ?"

లావుపాటిరామయ్య ఆకాసుల్ని మోసుకొనిపోయాడు దూరదేశాలకి వ్యాపారం చేయడానికి.

ఆవిధంగా యిద్దరన్నలూ వెళ్ళిపోయారు-వస్తాదువాకయ్య యుద్ధం చేయడానికీ; లావుపాటి రామయ్య వ్యాపారం చేయడానికీని. వస్తాదు రామయ్య ఒక రాజ్యాన్ని జయించి ఆక్రమించుకున్నాడు. లావుపాటి రామయ్య లక్షలకి లక్షలు గడించేశాడు.

ఒకసారి ఆ యిద్దరూ కలుసుకున్నప్పుడు, ఒకరికొకరు చెప్పుకున్నారు తమకి తమవస్తువు లెలా వచ్చాయో! వాకయ్య అన్నాడు: "నాకు రాజ్యం అయితే ఉందికాని పటాలాలని పోషించుకోడానికి డబ్బే లేదు."

"నా పనీ అలాగే వుంది. నాకు లక్షలకొద్దీ డబ్బు ఉంది కాని దానిని జాగ్రత్తపెట్టకోడనికి పటాలాలు లేవు."

"అయితే ఓ పని చేద్దాం. మళ్ళీ మన దేవయ్య దగ్గరకి వెడదాం. నేను యింకా పటాలాలని రప్పించమంటాను. నువ్వింకా కాసులు తెప్పించమను. నా పటాలాలని నీకిస్తా. నీ కాసులు నాకు యిద్దువుగాని."

"భేషుగ్గా ఉంది ఆలోచన. అలాగే కానియ్యి."

ఆ విధంగానే వాకయ్య దేవయ్య దగ్గరకి వచ్చి "ఒరే తమ్ముడూ! నువ్వు యిచ్చిన పటాలాలు సరిపోలేదురా? ఇంకా మరికొన్ని రప్పించి యివ్వవూ? నీకు పుణ్యం ఉంటుంది." అన్నాడు.

"ఉఁహుఁ! ఇంక పటాలాలు రప్పించను."

"ఏం? ఎందుకని? నువ్వేగా మాట యిచ్చావు?"



"ఇచ్చాను. అయినాసరే పటాలాలని రప్పించను. అంతే."

"ఎందుకు రప్పించవోయ్ వెర్రి మొహం?"

"ఎందుకా? నువ్వు చేసినపనికి! పటాలాలతో యింకా పాటలు పాడించుకుంటావనుకున్నాను. కాని మనుష్యుల్ని చంపిస్తావనుకోలేదు."

"అంతే?"

"ఏముంది? మొన్న చేలోపనిచేస్తున్నాను. ఆ దారివెంబడే ఒక శవం, దానివెనకాల యేడుస్తూపోతున్న ఒక ఆడమనిషి కనిపించారు. ఆమె యేడుపుకి కారణం యేమిటని విచారిస్తే అప్పుడు తెలిసింది, ఆమె భర్తని నీ పటాలం చంపేశారని ఇంకా పటాలాలు పాటలు పాడతారనుకున్నా. మనిషినే చంపేశారు. అందుకని యింక ఒక్క పటాలాన్నైనా రప్పించను."

అన్నమాటమీద అలాగే నిలబడ్డాడు దేవయ్య; పటాలాన్ని రప్పించలేదు.

ఆ తరవాత లావుపాటి రామయ్య వచ్చాడు. ఈ తెలివి తక్కువ దేవయ్యని బ్రతిమిలాడాడు యింకా కొన్ని కాసులు తెప్పించమని.

"ఉఁహుఁ! యింక ఒక్కకాసు కూడా తెప్పించను."

"ఏం? ఎప్పుడు కావాలంటే అప్పుడు రమ్మన్నావుగా?"

"అన్నాను. అయినాసరే ఒక్క కాసు తెప్పించను?"

"ఏం వచ్చిందోయ్ తెలివితక్కువ మొహమా?"

"ఏం రావడమేమిటి? నీకాసులు పెట్టి వీరయ్య తాతకూతురి ఆవుని కొనివేశావుటగా? అందుకని!"

"అయితే ఏం?"

"పాపం ఆ అమ్మాయికి ఒకే ఆవు ఉంది. దానిపిల్లలు ఆపాలు త్రాగే బ్రతికేవారు. ఒకనాడు వాళ్లు యేడుస్తూ వచ్చారు పాలు కావాలని. "మీఆవుయేమయింది?" అని అడిగాను. వాళ్లు "లావుపాటి రామయ్య బేరగాడువచ్చి అమ్మకి మూడుకాసు లిచ్చాడు. అమ్మ ఆవుని యిచ్చేసింది. మాకు పాలు లేకుండాపోయాయి" అని చెప్పారు. ఇంకా కాసులతో ఆడుకుంటారనుకున్నాను కాని నువ్వు పిల్లలకి పాలిచ్చేఆవుని వాళ్ళకి దూరంచేస్తావనుకోలేదు. అందుకని ఒక్కకాసు కూడా తెప్పించేది లేదు."

ఆ మాటమీదే ఉండిపోయాడు దేవయ్య; కాసులు రాలేదు.

అన్నలిద్దరూ వెళ్ళిపోయారు. వాళ్ళల్లోవాళ్ళు తర్కించుకుని చివరకి తమ యిబ్బందులు గడుపుకొన

దానికి ఒక నిర్ణయానికి వచ్చారు. వస్తాదు వాళయ్యే చెప్పాడు "ఇదిగో చూడు రామయ్యా! మనం ఒకలా చేద్దాం. నీ కాసుల్ని నాకియ్యి మా పటాలాలని పోషించుకోడానికి. మా పటాలాలని నీకిస్తా నీ ఆస్తి పాస్తుల్ని రక్షించడానికి" దానికి రామయ్య అంగీకరించాడు.

ఆ విధంగా అన్నలిద్దరూ తమ తమ ఆస్థులనిపంచుకున్నారు. దాంతో యిద్దరూ జాగీరు దారులయ్యారు; ఇద్దరికీ బోలెడంత ధనం ఉంది.

8

ఆ తరువాత కొంతకాలంవరకూ దేవయ్య పొలంపని చూసుకుంటూ, తల్లిదండ్రుల్ని పోషిస్తూ, చెల్లెలికి సహాయపడుతూ కాలం గడుపుతూ వచ్చాడు. ఒకనాడు అతని పెంపుడు కుక్కకి జబ్బుచేసింది. ఆజబ్బు క్రమేణా దాని ప్రాణం తీసేటంతగా ముదిరిపోయింది. ఆ కుక్కగోల చూడలేక, దానికి అన్నం పెడదామని దేవయ్య కొంత అన్నం తలపాగ గుడ్డలో మూటకట్టుకుని బయలుదేరి పొలం వెళ్లాడు. అక్కడ ఆ అన్నం కుక్కముందు దులిపాడు. అలా చేయడంలో ఆగుడ్డకొంగునే మూటకట్టి ఉన్న రెండు వేరు కణుపుముక్కల్లోనూ ఒకటి ఆ అన్నంతోబాటు కలిసిపోయింది. ఆ కుక్క దానిని తినివేసింది కూడా! ఆ మరుక్షణమే అంత జబ్బుగానూ ఉన్న కుక్క లేచి కూర్చుని, తోక ఆడిస్తూ, గంతులువేయడం మొదలు పెట్టింది. దేవయ్యకి ఎంతో సంతోషం కలిగింది. ఈవిషయం అంతా చూసిన అతని తల్లిదండ్రులకి ఆశ్చర్యంకలిగి "దేనితో నయంచేశావురా నీ కుక్కని?" అని అడిగారు.

"నాదగ్గర ఎటువంటి రోగాలను అయినా కుదిర్చే వేరు కణుపులు

రెండున్నాయి. అందులో ఒక దానితో నయంచేశా."

సరిగ్గా అదేసమయానికి ఆ ప్రాంతంలో ఒక చాటింపువచ్చింది. ఆదేశపు రాజుగారి అమ్మాయికి ఏదో తెలియనిరోగం పట్టుకుందిట. దానిని తగ్గించినవారికి అర్ధరాజ్యం యిస్తాననీ, అతనికి పెళ్ళికాకపోతే, కూతుర్నియిచ్చి పెళ్లికూడా చేస్తామనీ చాటింపించారు, మూలమూలలా వాడవాడలా! ఆవిషయం జ్ఞాపకంవచ్చిన దేవయ్య తండ్రి అన్నాడు "ఏరా అబ్బాయి! రాజుగారి చాటింపువిషయం నీకు జ్ఞాపకం ఉందా? ఎలాంటి రోగాలైనా తగ్గించే కణుపు ఉందంటున్నావు. పోనీ దీనిసహాయంతో ఆ అమ్మాయి రోగం తగ్గించవచ్చునేమో వెళ్ళి రాకూడదూ?"

"ఓ! దానికేం. మహాబాగు"

ఆ తల్లిదండ్రులు ఎంతో సంతోషంతో అతనిని ముస్తాబు చేయడం మొదలుపెట్టారు, రాజుగారి యింటికి వెళ్ళతగినవానిలా. చక్కగా ముస్తాబై వీధిలోకివచ్చిన దేవయ్యకి ఒక ముష్టిది ఎదురై "బాబ్బాబు! నాచేయి విరిగిపోయింది. అన్నం తినే వీలుకూడ లేదు. నువ్వు ఎటువంటి రోగాన్నైనా నయంచేస్తావని విన్నాను. నాచేయి నయం చేయవ్? నీకు పుణ్యం ఉంటుంది" అని దీనంగా వేడుకుంది.

దేవయ్య కాదనలేకపోయాడు. వెంటనే తనదగ్గర మిగిలిఉన్న ఆ ఒక్కకణపూ యిచ్చేశాడు. ఆ ముసలిముష్టిది దానిని మింగేసింది. ఆ తక్షణమే దానిచేయి బాగు పడిపోయింది. ఎంతోసంతోషంతో, దేవయ్యని మనసారా దీవిస్తూ అముసలిది యింటికిపోయింది.

కొడుకుని సాగనంపుదామని వీధిలోకివచ్చిన దేవయ్య తల్లిదండ్రులు ఈ విషయం చూశారు. అతని తండ్రి మండిపడ్డాడు. "ఈముష్టి ముండ ఆ రాచకూతురుపాటి చేయలేదన్నమాట నీకు. ఉన్న మందు కాస్తా యిచ్చేశావు ఇంకేం చేస్తావు తెలివితక్కువ దద్దమ్మా!" అని కేకలేశాడు. దేవయ్యకూడా విచారించాడు జరిగిపోయిన దానికి. అయినా ప్రయాణం మానలేదు. బండికి ఎడ్లని కడుతున్నాడు.

"ఎక్కడికిరా ప్రయాణం?"

"రాజుగారి దివాణానికి!"

"ఎందుకు? మందులేం లేవుగా?"

"అయినా ఫరవాలేదులే"

అంటూ ముందుకు సాగిపోయాడు.

రాజుగారి దివాణందగ్గర బండి దిగాడు. గుమ్మాలు దాటి లోపలికి వెళ్లాడు. అతడు రాజుగారి అమ్మాయిగది దగ్గరకి వచ్చాడు. అంతే! అమ్మాయికి యేరోగంలేదు. లేచికూర్చుంది. అదిచూసి రాజుగారు ఎంతో ఆనందించారు. "నాయనా! నా కూతుర్ని వివాహం ఆడాలి."

"ఓ దానికేం. మహాబాగు"

అఖండ వైభవంతో దేవయ్యకి పెళ్లి అయిపోయింది. అన్నమాట ప్రకారం అర్ధరాజ్యంతో బాటు, మిగిలినదికూడా దేవయ్యకే యిచ్చేశాడు ఆ మహారాజు. అతనికి యింక కొడుకులెవరూ లేరు మరి. ఆవిధంగా దేవయ్య దేశానికి రాజయ్యాడు.

అతని అన్నలు అంతకుముందే జాగీరులు, రాజ్యాలు సంపాదించి, రాజరికంచేస్తూనే ఉన్నారు.

మొత్తంమీద ముగ్గురూ రాజులయ్యారు. (సశేషం)

"అంతేనంటారా ?.....అన్యాయం జరుగుతుంటే చూస్తూ వూరుకోవాల్సిందేనా ?" ఆవేశంగా అన్నాడు పోలయ్య.

"మంచో—చెడ్డో, అందరూ ఒక్క మార్గం మీద పోవడం మంచిది—ఫలితం ఎట్లాఉన్నా.... ఇప్పుడు మనం కల్పించుకుంటే పరిణామాలు బాగుండకపోవచ్చు" అన్నాడు రాజారావు

"మీ రన్నది నాకు అర్థం కావడంలేదు" అని మల్లేశం సందేహం వెలిబుచ్చాడు.

"చలమయ్యగారి ధర్మమా అని యజమానులకు, కార్మికులకు అభిప్రాయ భేదాలు ఏర్పడడమే గాక, కార్మికులలో కూడా కలతలు వచ్చాయి డబ్బుతో కొందరిని తిప్పుకున్నాడు. పరిస్థితి విషమించిన తరువాత మనం కల్పించుకుంటే కార్మికులలో వి భేదాలు ఏర్పడుతాయి ఈర్ష్యా—అసూయలు ఎక్కువవుతాయి. కొట్లాటలు—తలలు పగులకొట్టుకోవడాలదాకా వస్తుంది" అన్నాడ రాజారావు.

"మిల్లు యజమానులు కార్మికుల కోరికలను ఒప్పుకుంటారంటారా ?" అన్నాడు పోలయ్య

"అది మనమేం చెప్పగలం ?.....మనం చేయవలసిందల్లా వీలైనంతవరకు మంచి వాతావరణం ఏర్పరచడమే !" అన్నాడు రాజారావు.

మల్లేశం రాజారావుదగ్గర సెలవు తీసికొని వెళ్ళిపోయాడు.

పోలయ్య ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"రాజారావు రాట్నంమీద నూలు తీస్తూ కూర్చున్నాడు."

కొన్ని క్షణాలు గడచిపోయాయి.

"ఏమిటి పోలయ్యా—ఆలోచిస్తున్నావు ?" అని ప్రశ్నించాడు రాజారావు.

"మిల్లు యజమానులు కార్మికుల కోరికలను ఒప్పుకోమనీ, మిల్లు మూసివేస్తామనీ అంటే చలమయ్యదొరవారు ఏం చేస్తారంటారు ?"

"ఆయన చేసేది ఏమున్నా లేకపోయినా ముందు కార్మికులకు నోటి దగ్గరి తిండిపోతుంది నీ ఆలోచన సరియైనదే కావచ్చు పోలయ్యా. నరసింహప్పగారుమిల్లు యజమాన్యంలో ముఖ్యభాగస్వామి. పట్టుదలగలవాడు. చలమయ్యగారు ఈవిధంగా కీర్తి సంపాదించాలని చూస్తున్నాడని ఆయన మిగతా భాగస్వాములకు నచ్చచెప్పి మిల్లు మూసివేస్తామని ప్రకటిస్తారు అందువల్ల చలమయ్యగారి పరపతికి భంగం కలగడమేకాక, కార్మికులకు గత్యంతరంలేక కాళ్ళ బేరానికి వస్తారని కూడా ఆయన అందుకు పూనుకోవచ్చు" అన్నాడు రాజారావు.

"ఒక పట్టాన కాళ్ళ బేరానికి పోనిస్తారా చలమయ్యదొరవారు." సందేహంగా ప్రశ్నించాడు పోలయ్య

"క్రొత్తగా పారిశ్రామిక న్యాయస్థానాలు ఏర్పడ్డాయి కాబట్టి కోర్టుకు పోతామంటాడు కోర్టుకు పోతే ఎప్పటికి పరిష్కారంకాను ? అందాకా కార్మికుల జీవితాలు ఎలా గడుస్తాయి ? చలమయ్యగారు ఎన్నాళ్ళని వాళ్ళను పోషించగలుగుతాడు ?"

"ఇంతకూ ఎటూ చెడిపోయేదీ, నష్టపడేదీ

ఆదర్శాలు-ఆంతర్యాలు

(31-వ పేజీ తరువాయి)

మిల్లు కార్మికులు చలమయ్యగారు ఇంతదూరం ఆలోచించిఉండరు."

ఇంతలో శాయిలు అక్కడకువచ్చి రాజారావుకు దణ్ణం పెట్టాడు.

"ఏం శాయిలుమావా !.....ఇట్లావచ్చావు" అన్నాడు పోలయ్య.

"ఇందిరమ్మగోరు అయ్యగోర్ని ఓసారి రమ్మన్నారు" అన్నాడు శాయిలు.

"ఎందుకు శాయిలూ—నిన్ననేగా మేమంతా కలిసి వచ్చాము....మీ దొరవారున్నారా ?" రాజారావు ప్రశ్నించాడు.

"జరుగురు పనుందని దొరవారు మొన్న రేత్రి పట్నం పోయిండ్రు... . లలితమ్మగోరికి జర మొస్తాన్నది.

"జ్వరమా... .ఎన్నాళ్ళనుంచి ?" ఆదుర్దాగా ప్రశ్నించాడు రాజారావు.

"ఇందిరమ్మగోరు పరీచ్చలకెల్లినసంది జర మొస్తాన్నది బాబూ !.....డాకటేరు మంది స్తాన్నడు."

"సర్లే.... నేను వస్తాలే పో" అన్నాడు రాజారావు

"ఏం అల్లుడా — పరీచ్చలు రాసొచ్చినవంటనే" పోలయ్యను పలుకరించాడు శాయిలు.

"అవును మావా !" అన్నాడు పోలయ్య.

శాయిలు రాజారావుకు దణ్ణంపెట్టి వెళ్ళిపోయాడు

రాజారావు రాట్నంమీద నూలు తీస్తున్నాడు మళ్ళీ. మనస్సులో లలితవచ్చి కూర్చుంది. ఆమెను గూర్చిన ఆలోచనలు రేగుతున్నాయి. మనస్సు పరాయత్తం కావడంవల్ల రాట్నం వడి తగ్గింది. దారం తెగింది. ఆ కాస్త ఏకు పూర్తి చేద్దామని ముడిపెట్టి మళ్ళీ రాట్నం తిప్పటం ప్రారంభించాడు. దారం మళ్ళీ తెగింది.

ఇదంతా పోలయ్య కనిపెడుతూనే ఉన్నాడు.

"రాజారావుగారికి లలితమ్మగారంటే ఎంత ప్రేమో ?" అనుకున్నాడు మనస్సులో.

"ఎట్లావుందో ఏమో, లలితమ్మగారిని వెళ్ళి చూసిరారూ ?" అన్నాడు పోలయ్య.

రాజారావు పోలయ్య ముఖంలోకిచూసి "నీవు చాలా సూక్ష్మగ్రాహివి పోలయ్యా" అని నవ్వుకుంటూ రాట్నం యథాస్థానంలో ఉంచాడు.

"నరసింహప్పగారు పట్నం ఎందుకు వెళ్ళుటారు " అని ప్రశ్నించాడు రాజారావు.

"బహుశా మిల్లు వ్యవహారంలోనే వెళ్ళారనుకుంటాను....దొరవారు ఇప్పటినుంచే జాగ్రత్త పడుతున్నారు" అన్నాడు పోలయ్య.

"నీవు సరిగ్గానే ఆలోచించావు పోలయ్యా ! ఇంకో భాగస్తుడు హైదరాబాదులోనేగా ఉండేది. ఆయనతో మాట్లాడి, వకీలు సలహా కూడా తీసుకుంటానికి అయివుంటుంది" అంటూ రాజారావు తలుపుకు తాళంపెట్టి బయలుదేరాడు.



ఈ నాటకంలో హిరణ్యకశిపుడికి నేనైయ్యాను, ఆ నరసింహుడికేసేవాడు నాకు పరమ శత్రువు.

"నేను సెలవు తీసుకుంటా"నంటూ పోలయ్య వెళ్ళిపోయాడు.

రాజారావు వీధివెంట తలవంచుకొని నడుస్తున్నాడు. "లలితకు జ్వరంవస్తే ఇందిర నన్ను పిలిపించడంలో కారణం ఏమిటి ? ఇంట్లో ఉన్న పెద్దవాళ్లు ఆమె తల్లి, ముత్తవ ఏమనుకుంటారు ?" అని ఆలోచిస్తూ నడుస్తున్నాడు రాజారావు.

"లలితకు జ్వరం వస్తున్నది వినగానే తనెందుకు కలవరపడ్డాడు ? అంతర్గతంగా లలితను తను ప్రేమిస్తున్నాడా ? అందుకనే ఇందిర కబురు చేయంగానే వెడుతున్నాడా ?" అని ప్రశ్నించుకున్నాడు రాజారావు. "తను వెడితే లలిత నామీద కల్పించుకున్న అభిప్రాయానికి బలం కూర్చినవాడనవుతానేమో. . . . .వెళ్ళడం మానేస్తేనే నయం. . . . . . .వెళ్ళకపోతే ఇందిర ఏమనుకుంటుంది ? తనను చూడాలని అనుకున్న లలితకు ఆశాభంగం కలుగుతుంది. అసలే జ్వరంతో ఉండె ఈ మనోవైకల్యంతో ఆరోగ్యం ఎలా ఉంటుందో ?"

"నమస్కారం రాజారావుగారూ" అన్న కంఠం విని తలెత్తి చూశాడు రాజారావు.

ఎదురుగ్గా రంగపాండు నిలబడి "ఎటో వెడుతున్నారే ?" నవ్వుతూ ప్రశ్నించాడు.

ఆ నవ్వు సహజమైందిగా తోచలేదు రాజారావుకు. "కొంచెం తొందర పనిమీద వెడుతున్నా" నంటూ రంగపాండుకు మరోమాటకు అవకాశం ఇవ్వకుండా ముందుకు అడుగువేశాడు రాజారావు.

రాజారావు నరసింహప్పగారి ఇంట్లో అడుగు పెట్టేప్పటికి మునసబు ఎదురయ్యాడు క్షణకాలం ఆశ్చర్యంతో రాజారావువంక చూస్తూ నిలబడ్డాడు మునసబు.

"ఎందుకువచ్చి ఉంటాడితను ?. . . . . .ఒకవేళ దొరవారితో లాలూచీ పడటానికేమో" అనుకున్నాడు మునసబు.

"ఈ శకునపక్షి గుమ్మంలోనే ఎదురయ్యాడే" అనుకున్నాడు రాజారావు

"రండి రాజారావుగారూ—కూర్చోండి. . . . . . ఏమిటి దారితప్పివచ్చారు ?" అంటూ మునసబు కచేరీ సావిట్లోకి రాజారావును పిలిచాడు.

రాజారావేమీ మాట్లాడలేదు.

"కూర్చోండి . . . . నిలబడే ఉన్నారేం ?.... దొరవారితో మాట్లాడుదామని వచ్చారా. . . . . చాలా సంతోషం రాజారావుగారూ . . .మీరూ దొరవారూ ఒక్క పార్టీవారు ! అప్పుడేదో దొరవారు వ్రాయమన్నది మీరు వ్రాయనన్నారని వారికి కోపం వచ్చిందికాని లేకపోతే మీరంటే దొరవారికి ఎంత గౌరవం అనుకున్నారూ" అంటున్నాడు మునసబు.

"ఏమిటీ ధోరణి" అనుకున్నాడు రాజారావు

"ఆ చలమయ్యగారు చూడండి. . . . .అన్యాయంగా అమాయకులైన కార్మికులను ఎలా రెచ్చగొడుతున్నారో. . . . . .ఎన్నికలు కూడా రాబోతున్నాయి. మీరూ, దొరవారూ ఒక్కటైతే చలమయ్యగారిని ఏడిపించి ఎర్రమన్ను చేయవచ్చు."

ఆదర్శాలు-అంతర్యాలు

"నన్నేమైనా మాట్లాడనిస్తారా ? లేకపోతే మీరే అంతా మాట్లాడేస్తారా ?" కొంచెం విసుగ్గా అన్నాడు రాజారావు.

"ఓ. . . . . .మీరూ చెప్పవచ్చు—దానికేం. అనుకోకుండా మీరు దొరవారితో రాజీ పడదామని వచ్చారు సమయానికి వారు వూళ్ళోలేరు. అయినా ఫర్వాలేదు నా మాట దొరవారు తీసిపారెయ్యరు. మీరు దొరవారిపక్షంఉంటే ఆ వచ్చిన సంబంధం కాస్త తప్పించి లలితమ్మగారిని మీకిచ్చే ఏర్పాటు నేను చేయిస్తాగా" అన్నాడు మునసబు

"సంబంధం ఏమిటి ?"

విస్సప్ప రోడ్డుమీది నడుస్తో ముందు వెడుతోన్న ఇంకొకరిని చూసి చరచరా వెళ్లి ఫెడేమని నెప్పెట్టేలా చరిచాడు వీపు మీద.

ఆవ్యక్తి వెనక్కి తిరిగి విస్సప్పవైపు మింగేసేలా చూసి అన్నాడు "ఎంగకయ్యా అలా చచ్చేలా కొట్టేవ్ ?"

విస్సప్ప:- క్షమించండి మా బావమరిది కృష్ణమూర్తి అనుకున్నాను. పొరపాటయింది.

ఆవ్యక్తి:- నేను మీ బావమరిది కృష్ణమూర్తినే అనుకో, అయితేమాత్రం అంత చచ్చే దెబ్బ కొడతావటయ్యా?

విస్సప్ప:- నేను మా కృష్ణమూర్తిని ఎంతదెబ్బ కొడితే మాత్రం, మీకెందుకండీ!

"బుచాబీ" (విశాఖపట్నం)

"మీకు తెలియదేమిటి ?. . . అప్పుడే. . . ఎట్లా తెలుస్తుంది ? బెజవాడ వెళ్ళొచ్చారుకదూ దొరవారు లలితమ్మగారికి సంబంధం తెచ్చారు. పెళ్ళిచూపులు కూడా అయిపోయాయి."

రాజారావు మునసబు మాటలు వినడంలేదు. ఏదో ఆలోచిస్తున్నాడు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు ?. . . . .నేనున్నాగా మీరేం దిగులు పడక్కరలేదు. . . . అందతా నేను చూస్తా. . . .మీరు దొరవారిపక్షం చేరినట్టేగా" అన్నాడు మునసబు.

"ఇక చాలించండి మీ మాటలు నేను మీ దొరవారిపక్షం చేరేందుకుగాని, వారితో మాట్లాడేందుకుగాని రాలేదు" కోపంతో అన్నాడు రాజారావు.

"మరెందుకు వచ్చారు తమరు ?" మునసబు మాటల్లో వ్యంగ్యం ధ్వనించింది.

"లలితను చూడటానికి వచ్చాను—ఆమెకు జ్వర మొస్తున్నదటగా."

"మీరు డాక్టరు కాదుగా—ఆమెను చూడటానికి"

"ఇందిర శాయిలుతో కబురు చేసింది—వచ్చి లలితను చూసిపొమ్మని.

"ఓహో. . . . . .అదా సంగతి. అయితే ఇక తమరు వచ్చినదారిని వెళ్ళవచ్చు."

"నేను లలితను చూడాలి" అంటూ లేచాడు రాజారావు

"వీల్లేదు !" గట్టిగా అన్నాడు మునసబు.

రాజారావులో అవమానం, కోపం, లలితను చూడాలనే పట్టుదల ఎక్కువై "మీ రెవరు వీల్లేదనడానికి ? నా అంతట నేను స్వయంగా రాలేదు.... పిలిపిస్తే వచ్చాను" అనిపించాయి.

"నీ వెవరు అన్నదాకా వచ్చిందీ వ్యవహారం . . నేను నరసింహప్పగారి అనుచరుణ్ణి. ఈ ఇంటి గౌరవ మర్యాదలను కాపాడవలసిన బాధ్యత నాకు ఉంది. అది నా ధర్మం—తెలిసిందా. . . . ఇక దయచెయ్యండి" మునసబునుంచి వచ్చే ఒక్కొక్క మాట ఎంతో కటువుగా అనిపించింది రాజారావుకు.

"నేను రావడంవల్ల ఈ ఇంటి గౌరవ మర్యాదలకు లోటు కలుగుతుందా? నేనంత గౌరవ హీనుడినా మీ ఉద్దేశం ?"

"ఓహోహో. . . .ఏం గౌరవమో గౌరవం . ఎవరికి తెలియదూ. . . . .లలితమ్మగారికి దొరవారు సంబంధం సిద్ధపరుస్తున్నారు. ఈ పరిస్థితిలో ఆమెను చూడటం గౌరవనీయులైన మీకు తగదు" అంటూ వ్యంగ్యంగా నవ్వాడు మునసబు.

"క్షమించండి మునసబుగారూ. . . . . . నాకు మరో ఉద్దేశంలేదు. ఈ ఇంటి గౌరవ మర్యాదలను కించెపరుద్దామనిగాని, లలితకు కళంకం తెద్దామనిగానీ నా ఉద్దేశంకాదు. . . . .కాని ఒక్కసారి లలితను చూడనివ్వండి" వినయంగానే అన్నాడు రాజారావు.

"లలితమ్మగారికి అసలే జ్వరం తగులుతున్నది..... ఆమెకు విశ్రాంతి అవసరం. . . .వీల్లేదు" ఖండితంగా అన్నాడు మునసబు.

"సరైతే—వెడతాను" అంటూ రాజారావు బయలుదేరాడు. ఇంతలో ఇందిర అక్కడకు వచ్చింది "అదేమిటి—వెడుతున్నారేం రాజారావు గారూ !" ఆశ్చర్యంగా అంది.

రాజారావు వెనక్కు తిరిగి చూశాడు. అతని ముఖంలో విచార రేఖలు స్పష్టంగా కనిపించాయి ఇందిరకు. "అనుకున్నంతా అయింది. . . . .ఈ మునసబు అంతా కైట పెట్టేశాడు" అనుకుంది ఇందిర.

"నన్ను అవమానపరచడానికే పిలిపించావా ఇందిరా !" అంటూ చరచర వెళ్ళిపోయాడు రాజారావు.

అతను వెళ్ళినవంకే చూస్తూ నిలబడిపోయింది. ఇందిర.

మునసబు పగలబడి నవ్వాడు.

మునసబువంక చురచురచూస్తూ ఇందిర లోపలకు వెళ్ళింది. (సశేషం)

తర్వాత యింటికి వచ్చారు బాబుగారూ ! వాళ్ళ పరీక్షలు తెలిశాయిగా నిన్న !" అన్నది. కాళిదాసు చొక్కా వంకెకు తగిలించబోతూ ఆగిపోయాడు. ఆమె మళ్ళీ "మీకు తెలీదా బాబూ ! ఇద్దరూ ప్యాసైనారు" అని చెప్పింది. కాళిదాసు తనలో తను నవ్వుకున్నాడు. "పాపం ! రాత్రింబగళ్ళు కష్టపడి చదివి మొత్తానికి 'అవున'నిపించుకున్నారు" అనుకున్నాడు.

ఆమె మళ్ళీ "అమ్మగారూ, అక్కయ్యాఅంతా బాగున్నారా బాబూ ! అమ్మగార్ని వెంటతీసుకు రాలేదేం ?" అని అడిగింది.

కాళిదాసునవ్వి "వస్తుందిలే. మరో రెండు మూడునెలలు అక్కడేవుండి మా అక్కగారిని కూడా యిక్కడికి తనవెంట తీసుకుని వస్తా నన్నది" అని చెప్పాడు కాళిదాసు. ఆమె అర్థం చేసుకుని "అలాగా బాబుగారూ !" అన్నది సంతోషంతో.

కాళిదాసు వళ్ళు విరుచుకుని పడుకున్నాడు. అతనికి నిద్ర ముంచుకుని వచ్చింది. మళ్ళీ మెలకువ వచ్చేసరికి మురళీ, రూబెనూ ఉయ్యాలలోవున్న పసివాడితో ఆడుకుంటున్నారు. అప్పలమ్మ పెరటిలో పని ముగించుకునివచ్చి "అయ్యో ! పెళ్ళి కొడుకుగారూ ! పెద్దగా మాట్లాడకండి. అయ్యగారు రాత్రి అంతా నిద్ర లేకుండా యిప్పుడే వచ్చి పడుకున్నారు" అంటున్నది. కాళిదాసు పక్కకు వత్తిగిలి "ఇంకా ఏం నిద్రలే" అన్నాడు. మురళి వెనక్కు తిరిగి "అదేమిటి మేష్టారూ ! నాకు చీమ చిటుక్కుమన్నా మెలకువ వస్తుందే అలాంటిది నాకూడా నిద్రాభంగం కాకుండా ఎలా రాగలిగారు ?" అన్నాడు రూబెన్, "మీరు నిన్ననే వచ్చివుంటే మే మిద్దరమూ పరీక్ష ప్యాసైన సందర్భాన్ని పురస్కరించుకుని సమిష్టిగా చక్కని టీ పార్టీ యిచ్చివుండేవారం. మీరు కొద్దిలో 'మిస్' అయినారు. పట్టాభి మేష్టారు ఊళ్ళో వుండి కూడా రాలేదు" అన్నాడు.

కాళిదాసు నవ్వి "అలాంటివేమీ అక్కరలేదులే. ప్యాసయినారు అంతే చాలు. పది టీ పార్టీలు యిచ్చినంత ఫలం అబ్బుతుందిలే. అన్నట్టు మురళీ ! మీ వాళ్లెవరైనా వచ్చారా ?" అని అడిగాడు.

మురళి "ఇదుగో యిప్పుడు మీరు వచ్చారు నాలుగు రోజుల క్రిందట మా అక్కయ్యా, బావా వచ్చారు. అంతే యిక రావలసినవారు కూడా ఎవరూలేరు" అని జవాబు చెప్పాడు

కాళిదాసు "మీ అక్కయ్య అంటే . . . ?" అని అడిగాడు.

"మా పినతండ్రి కూతురండి. . . . ." అని జవాబు చెప్పాడు. మురళి 'వారే పీటలమీద కూర్చుంటారన్నమాట' అనుకున్నాడు కాళిదాసు.

అతడు తర్వాతలేచి పెరటిలో బావి దగ్గర స్నానం చేశాడు. తెల్లవార్లూ నిద్రలేనందువల్ల కలిగిన మత్తు అంతా ఆ చన్నీటి స్నానంతో వదిలిపోయింది. అతడు ఉత్సాహంగా యీలవేసుకుంటూ ముందుగదిలోకి వచ్చాడు. అప్పలమ్మ కుంపటి అంటిస్తున్నది. పసివాడు ఉయ్యాలలో పైన కట్టివున్న బొమ్మలను చూస్తూ కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నాడు.

ధ్రువతార

(22-వ పేజీ తరువాయి)

మురళీ, రూబెనూ, కాళిదాసుతో తాము సెలవులలో అంతవరకూ చదివిన పుస్తకాల వివరమూ, అవి ఎంత తేలికగా అర్థమయింది చెబుతూ వుండగా, అతడు దుస్తులు మార్చుకున్నాడు. తర్వాత మురళి "నే నింటికిపోయి మీరు వచ్చిన విషయం మా అమ్మకు చెబుతానండీ. నిన్ననే మీ'రింకా రాలేదే' అని అనుకున్నది కూడా" అన్నాడు. అతనితోపాటు రూబెన్ కూడా వెళ్ళిపోయాడు.

అప్పలమ్మ పాలవాడియింటికిపోయి కుంపటిలోవుంచిన నీళ్ళు కాగేలోగా పాలు పోయించుకుని వచ్చింది. కాళిదాసు పాలుకాచి కాఫీ కలుపుకు త్రాగిన తర్వాత ఆమె "నేను మళ్ళీ సాయంకాలం వస్తాను బాబూ" అని చెప్పి వెళ్ళిపోయింది.

దాదాపు తొమ్మిదిగంటలవేళ మురళి మళ్ళీ వచ్చాడు. రాగానే "మా అమ్మ మీరు వచ్చారని విని ఏదో బరువుదింపినట్టు 'అమ్మయ్య' అనుకున్నదండి" అని చెప్పాడు.


కాళిదాసు జాలిగా "అవును మరి. ఎవరూ మొగదిక్కు అంటూ లేకపోతే అలాగే అనిపిస్తుంది" అన్నాడు. మురళి కాస్సేపాగి "మీ రీపూట వంట చేసుకునేందుకు వీల్లేదు. మా యింటికి తీసుకుపోదామని వచ్చాను" అన్నాడు. కాళిదాసు తల వూపి "సరేలే బాగానేవుంది. ఇవాళే ఏం తొందర రేపెలాగూ తప్పదుగా ? ఇవాళ్టికి నన్ను వదిలెయ్యి" అన్నాడు. తర్వాత ఒకసారి లోపలికివెళ్ళి వచ్చి అతని చేతికొక సంచి యిస్తూ, "మార్కెట్టుకువెళ్ళి ఏదైనా కూర తీసుకురా" అన్నాడు. జేబులోనుంచి చిల్లర డబ్బులుకూడా తీసియిచ్చాడు.

మురళి సంచీ, డబ్బులూ అందుకుని వీధి గుమ్మందాకా వెళ్ళి మళ్ళీ తిరిగివచ్చి "మేష్టారూ ! తొందరగా వాకిట్లోకి ఒకసారిరండి" అన్నాడు. అతని గాభరాచూసి కాళిదాసు అదిరిపడి 'ఏమిటోయ్ అది ?' అంటూ అతనివెంట వాకిట్లోకి వచ్చాడు. మురళి అప్పుడే వీధిమలుపు తిరిగి పోతున్న ఒకామెను చూపించి "చూశారా ?" అని అడిగాడు. కాళిదాసుకు ఆమె ఎవరో కనిపించనేలేదు. ఆమె కట్టుకున్న తెల్లని చీర మాత్రం ఒక్కక్షణం కనుపించి మాయమైంది. అతడు మురళిని "ఏమిటోయ్ ?" అని అడిగాడు.

మురళి నెమ్మదిగా "వారం పది రోజులనుంచి చూస్తున్నామండీ. ఈమె ఎందుకో మనింటి చుట్టూ తిరుగుతున్నది. ఒకనాడు రాత్రి ఎనిమిది గంటలవేళ రూబెన్ ఎందుకో బయటికి వచ్చేసరికి ఈమె యిక్కడనిలబడి లోపలికి తొంగిచూస్తున్నదిట. వాడు "ఎవరు నువ్వ"ని అడిగితే సమాధానం చెప్పకుండా గబగబా నడిచి వెళ్ళిపోయిందండీ. నాలుగురోజుల క్రిందట ఒకనాడు మధ్యాహ్నం నేను భోజనంచేసి వస్తూవుండగా మళ్ళీ మన గుమ్మంముందే కనిపించిందండీ. నేను 'ఎవరికోసమ'ని గద్దించి అడిగితే ఏదో చెప్పబోయి ఊపిరాడనంతగా దగ్గిందండీ. పాపం ! అర నిముషం సేపు ఊపిరాడక అల్లాడిపోయి కొద్దిగా దగ్గు తగ్గిన తర్వాత ఏమీ మాట్లాడకుండా నెమ్మదిగా నడిచి వెళ్ళిపోయిందండీ. నాకామెను చూస్తే భయంపుట్టింది. ఆమె మొహం పాలిపోయి తెల్లగా వుంది మేష్టారూ !" అన్నాడు.

కాళిదాసు అతని భుజంతట్టి నవ్వుతూ "ఛీ ! ఎవరో అడుక్కుతినే మనిషయివుంటుంది. ఏదన్నా జబ్బుతో బాధపడుతున్నదేమో ? ఇప్పుడు ఎక్కడ చూసినా అచ్చువేసిన కరపత్రాలతో యిలాంటివాళ్లే కనిపిస్తున్నారు. 'చదువుకుంటున్నాను. సహాయం చేయమ'ని కొందరూ. 'జబ్బుతో బాధపడుతున్నాను, మందులకు లేద'ని కొందరూ యిలా చాలామంది తయారవుతున్నారు. ఇంతమాత్రానికే భయపడితే ఎలా ? అడుక్కుతినేవారు యిళ్ళ వెంబడి తిరగరూ ? అంతకన్నా మరేమీలేదు. వెళ్ళి కూర తీసుకురా" అన్నాడు

మురళి వెళ్ళిపోయాడు. కాళిదాసు లోపలికి



వెళ్ళి అన్నంగిన్నెదింపి పట్టాభిని జ్ఞాపకం చేసుకున్నాడు. "మధ్యాహ్నంనుంచి వెళ్ళి అతని కూతుర్ని చూసిరావాలి. శంకరశాస్త్రిగారి యింట్లో ఎంత హడావిడిగావుందో. వాళ్ళ యింటికి కూడా వెళ్ళి రావాలి" అనుకున్నాడు.

మురళి కూరతీసుకువచ్చి "నే నింటికిపోతున్నాను మేష్టారూ !" అని చెప్పి వెళ్ళిపోయాడు. కాళిదాసు కూర వండుకుని భోజనం ముగించేసరికి అతనికి నిద్ర ముంచుకుని వచ్చింది.

అతడు లేచేసరికి నాలుగుగంట లవుతున్నది. బావిదగ్గర చల్లని నీళ్ళతో కాళ్ళూ చేతులూ మొహమూ కడుక్కుని, కాఫీ పెట్టుకునిత్రాగి అతడు తలుపుకు తాళంవేసి బయలుదేరాడు

దోవలో అన్యమనస్కంగానే నడుస్తున్నప్పటికీ నిరంజనశర్మగారి యింటిముందుకు వచ్చేసరికి అతన్ని ఎవరో తట్టి ఆపినట్టయింది. అతడు ఆగిపోయి చూశాడు నిరంజనశర్మగారు పంచలో కుర్చీలో కూర్చునివుండి దినపత్రికను కళ్ళకు మరీ దగ్గరగా వుంచుకుని చదువుతున్నాడు కాళిదాసు గేటు తీసుకుని లోపలికి వెళ్ళాడు. ఆయన అతన్ని గుర్తించి "నువ్వా ? కాళిదాసూ ! ఇన్నాళ్ళూ కనిపించనేలేదేమయ్యా" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుని "చూశావా ? మా అమ్మాయి ఎంత అఘాయిత్యం చేసిందో ! ఈ ముసలితనంలో దేవుడు నా పాలిట యింతటి కష్టం ఎందుకురాశాడో అర్థం కావటంలేదు. పైగా నెల రోజులపాటు పోలీసులూ విచారణలూ .. అడుగో రాధ. . . . .పిచ్చి వెధవలా ఎలా వున్నాడో చూడు. . . . . ." అన్నాడు.

కాళిదాసు కూర్చుని "నేను ఇక్కడ వుండగా జబ్బుపడ్డాను . . . .ఆ వెంటనే మా అక్కగారివూరికి వెళ్ళాను. అయితే యిప్పుడు యింట్లో వంటా వార్పూ. . . . .ఎవరు చేస్తున్నట్టు ?" అని అడిగాడు. ఆయన కొద్దిగా దగ్గి "మా దూరపు బంధువొకామె వచ్చిందిలే. ఆమెకూ ఎవరూలేరు. ఏదో అలా నర్దుకుపోతున్నాం" అన్నాడు. ఆయన మూర్తీభవించిన దైన్యంలా వున్నాడు. రాధ లోపలినుంచి వచ్చి పంచలో కూర్చుని సీమచింతగింజలతో ఆడుకోవటం ప్రారంభించాడు. వాడు మునుపటికన్నా కొద్దిగా చిక్కిపోయాడేగాని శుభ్రంగా వున్నాడు. కాళిదాసులేచి సెలవు తీసుకుని వీధిలోకి వచ్చాడు.

పట్టాభి యింట్లోనే వున్నాడు. కాళిదాసును చూసి "అరె ! నువ్వా ! కబురైనా లేకుండా యిలా వూడిపడ్డావేం ? ఇవాళేనా రావటం ? మీ అమ్మగారు వచ్చారా ?" అని అడిగాడు.

కాళిదాసు కూర్చుని, "పొద్దునే వచ్చాను. మా అమ్మగా రింకా రాలేదు. ఇక్కడి విశేషా లేమిటి ? నీ కూతురు ఎలావుంది ?" అన్నాడు.

పట్టాభిలేచి "అన్నట్టు నువ్వు చూడనేలేదుగా! ఉండు తీసుకుని వస్తాను. . . . ." అంటూ మధ్య గదిలోకి వెళ్ళాడు. అతని భార్య కాబోలు అంటున్నది. . . . . ."ఇప్పుడే పడుకున్నదండీ.

పాపం. పోనీ జాగ్రత్తగా ఎత్తుకోండి. . . . . . మెడక్రింద చెయ్యివెయ్యండి. . . . . .” పట్టాభి “అలాగేలేవే. మహా చెబుతున్నావు” అంటూ పిల్లను ఎత్తుకుని ముందుగదిలోకి వచ్చాడు. పిల్ల అచ్చు తండ్రి పోలిక. . . . . .“పద్మావతి” అని పేరు పెట్టాం” అన్నాడు పట్టాభి.

కాళిదాసు తలవూపి “శేష్. ఫస్టుగావుంది. పాపం నిద్రపోతున్నట్టున్నది, తీసుకునిపోయి పడుకోబెట్టు” అన్నాడు. పట్టాభిలేచి లోపలికివెళ్ళి పిల్లను ఉయ్యాలలో పడుకోబెట్టి మళ్ళీ ముందుగదిలోకి వచ్చాడు. ఇద్దరూ దాదాపు ఒక అరగంటసేపు కబుర్లు చెప్పుకున్నారు.

కాళిదాసు “అన్నట్టు. . . . . .పట్టాభీ ! నీ కామె జ్ఞాపకంవుందా ? ఆనాడు ‘అమ్యూజ్‌మెంట్ సెంటర్లో’. . . . .నీ క్లాస్‌మేట్. . . .” అని అడిగాడు. పట్టాభి జ్ఞాపకం చేసుకుని “హుష్! నెమ్మదిగా మాట్లాడవయ్యా ! శ్రీమతిగారు వినగలరు. ఆడవాళ్ళకు పాము చెవులుంటాయని పెద్దలంటారు. ఆమె గుర్తులేకేం ? ఏమిటి సంగతి ?” అని ప్రశ్నించాడు.

కాళిదాసు కుర్చీలో వెనక్కువాలి, “నేను బయలుదేరిన బండ్లోనే ఆమె కూడా ఎక్కింది. ‘థర్డుక్లాసు’ టిక్కెట్టు తీసుకుని ఎక్కడా చోటులేక ‘ఇంటర్’లో ఎక్కింది. వెంట పిల్ల కూడా వుంది. పాపం చాలా దీనావస్థలోవుంది. . . ఇక్కడి వ్యవహారం చెడింది. . . . అక్కడి వారెవరో ఒక షావుకారును తీసుకువచ్చి ఆమెను బలవంతం చేశారట. . . . . .ఆమెకు యిష్టంలేక కాదనగానే అప్పటివరకూ ఇవ్వవలసిన డబ్బుకూడా ఎగగొట్టి మరొకామెను పిలిపించుకుని యీమెను వెళ్ళిపొమ్మన్నారుట. ఇక యిలా జీవితం గడపటం దుర్భరమని ఆమె ఎక్కడో పల్లెటూళ్ళోవున్న ఒక దూరపు పినతండ్రి దగ్గరికి వెళ్ళిపోతున్నది. ఏదో కొద్దిగా చదువుకున్నది కాబట్టి, ఆ చిన్న వూళ్ళో నలుగురు పిల్లలకు చదువు చెప్పుకున్నా, ఆ పినతండ్రి నీడలో జీవితం గడుస్తుందని ఆమె భరోసా. రైల్లో నాకు నిద్ర పట్టింది. ఆమె ఏ స్టేషనులో దిగిపోయిందో తెలియదు. నేను మేలుకునేసరికి ఆ తల్లీ, పిల్లా యిద్దరూ లేరు.....” అన్నాడు.

పట్టాభి నిట్టూర్చి “పోనీలేపాపం” అన్నాడు. లోపలినుంచి కాఫీకి పిలుపు వచ్చింది. పట్టాభి లోపలికివెళ్ళి రెండుగ్లాసులలో కాఫీ తీసుకుని వచ్చాడు. “నే నొకసారి కాఫీ పుచ్చుకునే బయలుదేరానోయ్” అంటూనే కాళిదాసు గ్లాసు అందుకున్నాడు. పట్టాభి, “కాఫీకి అలాంటి పట్టింపు లేమీలేవు లేవోయ్. పుచ్చుకో. అన్నట్టు మీ శిష్యుడి పెళ్ళిటగా ? మనకు ఆడపెళ్ళివారినుంచీ, మొగపెళ్ళివారినుంచీ కూడా శుభలేఖలూ, పిలుపులూ అందినయ్” అన్నాడు.

కాళిదాసు “అసలు నే నిక్కడికి త్వరపడి వచ్చింది కూడా యిందుకే. పైగా అక్కడ ఏమీ తోచేదికాదు. ఆ పల్లెటూళ్ళో అంతా నిశ్శబ్దంగా వుండేది. పలికే దిక్కయినా వుండేది కాదు. అటువంటి వాతావరణంలో నిజానికి మన బోటివాళ్ళం బ్రతకలేమోయ్ ! ఆ ప్రశాంతతకు భయపడిపోయాను. మరికొన్నాళ్ళంటే పిచ్చెత్తుతుందేమో అని భయం పుట్టింది. ఇప్పుడు కూడా వాళ్ళు రానియ్యలేదు. ఈ శుభలేఖలు రాగానే యీ నెపంతో బయలుదేరి వచ్చాను” అన్నాడు.

తర్వాత యిద్దరూ బయలుదేరి శంకరశాస్త్రి యింటికి వెళ్ళారు. ఆయన నలుగురు బంధువులు కలవాడు. ఇల్లంతా బంధువులతో హడావిడిగావుంది. ఆయన వీళ్ళిద్దర్నీచూసి యివతలికి వచ్చి “నువ్వెప్పుడు దిగావయ్యా మహానుభావా ? మొన్ననే మీ యింటికి వద్దామనుకున్నాంగాని, మీ శిష్యరత్నం ‘మీరింకా వూరినుంచి రాలేదన్నాడు’” అన్నాడు.

కాళిదాసునవ్వి ‘నిజమే. ఇవాళ ‘పొద్దునే వచ్చాను” అన్నాడు. రుక్మిణి ఏదో పనిమీద పంచలోకివచ్చి వారినిచూసి ఆగిపోయింది. కాళిదాసు ఆ పిల్లను పలకరించి, “పెళ్ళిలో నీ పాట వినాలని వుంది. వినిపిస్తావా ? పాడమంటే మొండికేస్తావా ?” అని అడిగాడు. ఆ అమ్మాయి సిగ్గుపడి లోపలికి పరిగెత్తిపోయింది. శంకరశాస్త్రి మూడోకూతురు శకుంతల కొత్తపరికిణీ, జాకెట్టూ వేసుకుని అటూ యిటూ తిరుగుతున్నది

ఆ తర్వాత రెండు మూడు రోజులూ హడావిడిగా గడిచిపోయాయి. ఏ అడ్డంకులూ లేకుండా పెళ్ళి నిర్విఘ్నంగా జరిగిపోయింది. కాళిదాసు మంగళసూత్రధారణ జరిగే సమయంలో చేతిలో అక్షింతలు వుంచుకుని ఆ వధూవరులను మనసారా ఆశీర్వదించాడు. మురళితల్లి కళ్ళు మాటిమాటికీ నీళ్ళతో నిండుతూ వుండగా, వుండి వుండి కళ్ళొత్తుకుంటూ, వెనకగా కూర్చుని, ఆ కార్యక్రమం అంతా చూసింది. రూబెన్ కూడా వచ్చి కాళిదాసు ప్రక్కగా కూర్చున్నాడు.

పెళ్ళి అయిన తర్వాత నాలుగైదు రోజులు గడిచిపోయాయి. ఆనాడు కాళిదాసు సాయంకాలం అయిదు గంటలదాకా నిద్రపోయి లేచాడు పిల్లవాణ్ణి ఉయ్యాలలో పడుకోబెట్టి అప్పలమ్మ పెరట్లో పని చూసుకుంటున్నది. కాళిదాసు స్నానం చేసి వచ్చేసరికి మురళీ రూబెనూ పట్టాభీ ముందు గదిలో కూర్చునివున్నారు. చాపమీద క్యారంబోర్డు వున్నది. కాళిదాసు దోవతి కట్టుకుని బోర్డుముందు కూర్చున్నాడు.

ఇంతలో ఒక వ్యక్తి పంచలో “కాళిదాసుగారి యిల్లిదేనాఅండీ ?” అని అడుగుతూ నిలబడివున్నాడు. కాళిదాసులేచి యివతలికివచ్చి “ఎవరు మీరు ?” అని అడిగాడు. అతడొక చీటీని కాళిదాసుకు అందిస్తూ, “మీకు పరంధామయ్యగారు ఈ చీటీ యిమ్మన్నారండి. పొద్దుటినుంచి తిరుగుతున్నాను. మీరు కనిపించనేలేదు.” అన్నాడు.

పరంధామయ్య అంటే ధర్మవైద్యశాలలో ప్రధానవైద్యుడు. ఆయుర్వేదమూ, అల్లోపతీ రెండుపద్ధతులలోనూ ఆరితేరినవాడు. ‘ఆయనకు తనతో పని ఏమిటా’ అని ఆశ్చర్యపోతూ కాళిదాసు చీటీవిప్పి యిలా చదువుకున్నాడు ‘సుమారు పది రోజుల క్రిందట మన వైద్యశాలకు ఒక క్షయ పేషెంటు మందుకోసమని వచ్చింది. ఆమెకు ఇరవైయేళ్ళ వయస్సుంటుంది. అంత చిన్నవయస్సులోనే ఆ భయంకరవ్యాధి ఆమె వూపిరితిత్తులను తినివేసింది. ఇన్నాళ్ళూ ఎక్కడెక్కడ తిరిగిందో తెలియదు. రాగానే నేను పరీక్ష చేశాను. ‘ఏమీ లాభం వుండద’ని అప్పుడే అనిపించింది వ్యాధిసోకిన వెంటనే సరైన చికిత్స చేయించుకునివుంటే ఎలా వుండేదో ! కాని శరీర తత్వం మరీ సుకుమారమైనది కావడంవల్ల జబ్బు మరింత తీవ్రంగా ఆమెను లొంగదీసుకున్నది. ఆమె కెవరూలేరు. ఇక్కడే ‘నర్సింగ్ హోమ్’లో చేర్చుకున్నాను. నాలుగు రోజుల క్రిందట రక్తం వమనం చేసుకున్నది. మరి రెండు మూడు రోజులనుంచి స్మారకం లేకుండా పడివున్నది. నేనూ, సుబ్రహ్మణ్యంగారూ వంతులు వేసుకుని కనిపెట్టివుండి శతధా ప్రయత్నిస్తున్నాము. అయినా ఏమీ లాభం వుండేట్టు కనిపించటంలేదు. వుండి వుండి నాలుగైదు గంటల కొకసారి స్పృహ వస్తున్నది. . . . .మళ్ళీ అయిదారు నిముషాల్లోనే స్మారకం తప్పిపోతున్నది.”

కాళిదాసు ఆశ్చర్యంతో తలయెత్తి “ఏమిటీ, మెడికల్ రిపోర్టు ? ఈ విషయాలన్నీ నా కెందుకు” అన్నాడు. ఆ వ్యక్తి “ఆ చీటీ రెండోవైపున చదవండిసార్” అని చెప్పాడు. కాళిదాసు “అలాగా” అనుకుని మళ్ళీ చీటీ విప్పి రెండోవైపు చదివాడు.

(సశేషం)

తొందరమనిషి

(16-వ పేజీ తరువాయి)

“ఏం స్వామీ ! మా సంగతేమిటి ? ఇంకా ఎంతసేపు కాచుకూర్చోమంటారో ?” సుబ్రహ్మణ్యం డబ్బు తీసుకొనటానికి వచ్చిన వారందరి తరఫున వకాలతు పుచ్చుకున్నవాడిలా వ్యంగ్యంగా అడిగాడు. చంద్రమౌళి ఒకసారి అతనివైపుచూసి మౌనంగా తన పనిచేసుకుంటూ పోయాడు.

“సర్లెండి. ఇవ్వాళ తెమిలినట్టే. మొదలియారుగారు అర్జంటుగా చెక్కు మార్చుకు రమ్మన్నారు అనంతరావుగారికి చెప్తానుండండి.” చంద్రమౌళి త్వరత్వరగా “ రిసీట్సు ” పుచ్చుకుంటూ పనిలో మునిగిపోయాడు.

ఏమిసార్ రెండూ మీరే చూస్తున్నారే ! ఇంత పెద్ద బ్యాంకుకి ఇంకోక్లర్కే లేడా !” అని డబ్బు మార్చుకోవటానికి వచ్చిన వారిలో ఎవరో అన్నారు.

“ఉండవయ్యా ఏమిటీ నీ గొడవ ! అంత ఆగలేనివాడివి పోయి ఏజంటుతో కంప్లయింటు చేసుకో !” చంద్రమౌళికి వళ్ళు మండిపోయింది. ఇంతలో ఎటెండర్ తిరువెంగడం వచ్చి

“సార్ సుబ్రహ్మణ్యంగారి చెక్కు ముందు మార్చి పంపించేయమని ఏజంటు చెప్తున్నారు సార్” అని చెవిలో వూదాడు

“మరి వీళ్ళందరి మాటేమిటి ? ఏటిలో దూకమంటావా ?” అన్నాడు చంద్రమౌళి కోపంగా.

“ఆయన చెప్పింది చెప్పానుసార్. మీ యిష్టం” తిరువెంగడం మరికొన్ని చెక్కులతని బల్లమీద

పెట్టి వెళ్ళిపోయాడు. అప్పటికి డబ్బు కట్టేవారి సంఖ్య తగ్గిపోయింది. చంద్రమౌళి ఒక మనిషి దగ్గర పైకం తీసుకుంటూండగా అనంతరావు గబగబా అక్కడకువచ్చి "ముందు సుబ్రహ్మణ్యాన్ని పంపించేసేవోయ్" అని మెల్లెగా చెప్పి తిరిగి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

చంద్రమౌళి వచ్చినకోపం దిగమ్రింగుకుని మాట్లాడకుండా డబ్బు తీసుకొనటం ఆపి, సుబ్రహ్మణ్యం తెచ్చిన చెక్కు మధ్యలోంచి తీశాడు. వీలైనంత త్వరగా ఎదురుగావచ్చి నున్చున్న సుబ్రహ్మణ్యానికి డబ్బు ఇచ్చి పంపించేశాడు. సుబ్రహ్మణ్యం వెక్కిరించినట్టుగా నవ్వి వెళ్ళిపోయాడు.

*　　　*　　　*

సాయంత్రం నాలుగుగంటలయింది. పని ముగించేసుకుంటూన్న చంద్రమౌళికి తను ఆవేళ పెందరాళే ఇంటికి వచ్చేస్తానని పార్వతి కిచ్చిన మాట జ్ఞాపకం వచ్చింది. అప్పుడే విడుదలయిన సినీమాకి కొంచెంముందు వెళ్తేగాని టికెట్టు దొరకదు. తను ఒక గంటముందే వెళ్ళదలచుకున్న సంగతి అనంతరావుకి చెప్పాలనుకుంటూ కాష్ బాలన్స్ తనిఖీ ప్రారంభించాడు. పైకం లెక్కపెట్టి పుస్తకంలోని సంఖ్యతో పోల్చాడు.

ఐదు వందల రూపాయలు తక్కువయ్యాయి. ఎక్కడో తప్పు చేశానని విసుక్కుంటూ మళ్ళీ తనిఖీ చేశాడు. కాని అదే తేడా వచ్చింది. తన లెక్క సరిగ్గా లేదేమోనని మెయిన్ కాష్‌బుక్ గుమాస్తా దగ్గిరకి వెళ్ళి దాన్ని కూడా పరీక్షించాడు. ఐదు వందలు తగ్గాయి. చంద్రమౌళి కంగారుపడి పోయాడు. తొందరలో ఎవరికో ఎక్కువ మొత్తం ఇచ్చేసి ఉంటాడు. ఏం చేయాలో తోచక దిగాలు పడి తన సీటులో కూర్చున్నాడు. లాభం లేదని తెలిసినప్పటికీ పైకం ఇంకోమారు లెక్కపెట్టాడు.

"ఏం చంద్రమౌళీ! కాష్ క్లోస్ చేశావా? చెకింగ్‌కి రమ్మంటావా?" అంటూ అనంతరావు అక్కడికి వచ్చాడు. చంద్రమౌళి సరియైన సమాధానం ఇవ్వలేకపోయేసరికి, అతని పాలకం కొద్దిగా కనిపెట్టిన అనంతరావు "ఏమిటోయ్ కుదరలేదా?" అని అడిగాడు.

"ఐదొందలు తగ్గుతోందండీ!"

"ఏదీ పుస్తకం ఇలా ఇయ్యి, నే చూస్తాను" అంటూ అనంతరావు పేజీలు ఇటూ అటూ తిరగేసి అప్పుడే అటువైపోస్తున్న క్లర్కుని పిలిచాడు.

"వెంకట్రామన్, ఈ మొత్తం కాస్త వెరిఫై చెయ్యి" అన్నాడు.

"ఐదొందలు షార్టేజి సార్" వెంకట్రామన్ లెక్కలన్నీ పరిశీలించి చెప్పాడు.

అనంతరావు చంద్రమౌళిని తన గదిలోకిపిల్చి "ఏం చేయమంటావోయ్. హెడ్డాఫీస్‌కి రిపోర్టు ఇచ్చితీరాలికదా! రెండు మూడు రోజుల్లో సర్దేసెయ్యి. ఎవరికో ఎక్కువ ఇచ్చేసుంటావ్. అయినా ఏం చెప్పగలం. వాడే తిరిగి ఇచ్చెయ్యొచ్చు. అనకూడదుగాని మరీ తొందర మనిషివోయ్" అన్నాడు.

చంద్రమౌళికి అంత అయోమయంలోను, ఈ చివరి మాటలు చికాకు కలిగించాయి.

"రిసీట్సు మధ్యలో సుబ్రహ్మణ్యానికి పేమెంటు చేశానండి. వాడికే ఇచ్చేశానేమో!"

"అదే పనికిరాదు. వాడంటే ఇష్టంలేనంత

తొందర మనిషి

మాత్రాన వాడిని అనుమానించటం బాగుండ్లేదు. మందలింపుగానే అన్నాడు అనంతరావు. చంద్రమౌళి మాట్లాడకుండా వూరుకున్నాడు.

"ఇంకేంచేస్తావ్! ఇవాల్టికి పైకం లోపల పెట్టేసి ఇంటికెళ్ళిపో. రేపు చూసుకోవచ్చు" అని చంద్రమౌళి భుజంతట్టి పంపించేశాడు.

*　　　*　　　*

పార్వతి ముఖం చూడగానే తను ఆలస్యంగా రావటం ఆమెకు కోపం తెప్పించిందని చంద్రమౌళి గ్రహించాడు.

"ఏదో ఆలస్యం అయిపోయింది పార్వతీ, ఇప్పుడే వచ్చేస్తా. "బయలుదేరి పోదాం" అని లోనికి వెళ్ళాడు. పార్వతి కాఫీతెచ్చి ఇచ్చింది.

"ఇప్పుడు కాఫీ దేనికి? బయట తాగొచ్చుగా! అనడిగాడు చంద్రమౌళి.

"ఎందుకులెండి. సినిమా కాలస్యం ఎలాగూ అయిపోయిందిగా.

"ఏం పర్వాలేదు వెళ్దాం రా" అన్నాడు చంద్రమౌళి. పార్వతి ఇక అడ్డు చెప్పలేదు.



యాంత్రికంగా తెరమీది బొమ్మలు చూస్తున్నాడేగాని, చంద్రమౌళి కనలేమీ తల కెక్కటంలేదు. ఇంటర్‌వెల్‌లో కూడా ఇద్దరు ఏమీ మాట్లాడుకోలేదు సినీమా మళ్ళీ ప్రారంభించారు.

"మీకేమీ తోచనట్టుంది. ఇంటికెళ్ళిపోదాం రండి" అన్నది పార్వతి ఆకస్మికంగా తన వైపు తిరిగి.

"అదేంలేదు నీకు వెళ్ళిపోవాలనుంటే రా పోదాం"

"పదండి" ఇద్దరూ ఇంటికి వచ్చేశారు.

జరిగినదంతా పార్వతికి చెప్దామనుకున్న చంద్రమౌళి ఆమె వైఖరిచూసి వూరుకున్నాడు పార్వతి ముభావంగానే ఉండిపోయింది.

*　　　*　　　*

మర్నాడు చంద్రమౌళి బ్యాంకికి బయలుదేఱుతూండగా "పై శుక్రవారం మీ వదినగారబ్బాయి పెళ్ళి గామోసు" అన్నది పార్వతి.

"ఊఁ"

"ఏమీలేదు. జ్ఞాపకం చేశాను"

"సరేలే" అని చంద్రమౌళి వెళ్ళిపోయాడు

రోజంతా ఏ విశేషమూ జరక్కుండా గడిచిపోయింది. డబ్బు విషయం అనంతరావు జ్ఞాపకం చేయలేదు. కొందరు స్నేహితులువచ్చి చంద్రమౌళికి తమ సానుభూతిని తెలియజేశారు. మధ్యాహ్నం అనంతరావు వచ్చి సుబ్రహ్మణ్యానికి టెలిఫోన్ చేశానోయ్. అతనదేం లేదన్నాడు" అని చెప్పాడు.

ఇంటికి వెళ్తుండగా పార్వతి అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి. ఆమె ఉద్దేశ్యమేమిటో తన కర్థం కాకపోలేదు. ఒకప్పుడు డబ్బుపెట్టి పేకాడే అలవాటు తనకుండేది. పెద్ద మొత్తాలు రెండు మూడుసార్లు పోగొట్టుకున్నాడు. చివరకు పార్వతికి ఇక మళ్ళీ పేక జోలికి వెళ్ళనని మాట ఇచ్చాడు. ఇప్పుడు బయటి కనలేకపోయినా, ఈ విషయంమీదే లోలోపల అనుమానం పడుతున్న దని గ్రహించాడు. జరిగినదంతా ఆమెకు చెప్పేద్దామనుకుంటే అభిమానం అడ్డు వచ్చింది. దీనికితోడు ఈ పెళ్ళి ఖర్చు వేరే తగిలేటట్టుంది. తన దగ్గిరఉండే డబ్బుతో వీటి రెండింటినీ ఎలాగూ సరిపెట్టలేడు. అసలు ఈ ఐదొందలకే పార్వతిని అడగాలి. ఆమె దగ్గిర కొంత ఉంది. కాని అడగటం నామోషీగా తోచింది

*　　　*　　　*

భోజనాలు ముగిసిన తర్వాత చంద్రమౌళి పార్వతిని అడిగేశాడు.

"కొంత డబ్బు అవసరం వచ్చింది పార్వతీ!"

"పెళ్ళికోసమేనా?"

"పెళ్ళికోసం అయితే చెప్పేవాడినేగా!" ఇది మరొకందుకు కావాలి"

"సరే మీ ఇష్టం"

"నా ఇష్టమేమిటి? నువ్వేమనుకుంటున్నావో నాకు తెలుసు. నాకా ఐదొందలూ చాలా అవసరం. పెళ్ళి సంగతి ఏమీ చెప్పలేకుండా ఉన్నాను.

"అది కాదండీ! మనం పెళ్ళికేమీ పెట్టకపోతే బావుండదని చెప్పాను. అయినా మీ వదినాగరబ్బాయేగా, నాకేం!" పార్వతి వంటింట్లోకి వెళ్ళిపోయింది. చంద్రమౌళికి ఆమె వెంటవెళ్ళి సవివరంగా అన్ని విషయాలూ చెప్పాలనిపించింది. తనేదో జూదంలో పోగొట్టుకున్నానని ఆమె అనుమానిస్తున్నదన్న కోపంమీదనేకదా ఇంతవరకూ తను వూరుకున్నాడు! అయినా చెప్పలేకపోయాడు.

రాత్రి డాబామీద సిగరెట్టు కాల్చుకుంటూ మంచంమీద కూర్చున్న చంద్రమౌళి, మంచినీళ్ళ చెంబు పట్టుకుని పైకి వచ్చిన పార్వతితో "పార్వతీ నిన్నటినుంచి చెప్దామనుకుంటున్నాను. పొరపాటున ఐదు వందలు ఎవరికో ఎక్కువ ఇచ్చేశాను. వెంటనే కట్టేయ్యాలి. నా దగ్గిరంత మొత్తంలేదు. నువ్విస్తే సర్దటానికి వీలవుతుంది" అనేశాడు.

పార్వతి "అయ్యో ఆ సంగతి అప్పుడే చెప్పక పోయారా! దానికేముంది. నా దగ్గిర ఏడొందలదాకా ఉంది" అని చంద్రమౌళి పక్కనేవచ్చి కూర్చుంది చంద్రమౌళి ఆమె చుట్టూ చెయ్యి చేసి "అందుకనే పెళ్ళి విషయం చెప్తే కొంచెం వెనక తీశాను" అన్నాడు.

"భలేవారే! దానికీ దీనికీ సంబంధం ఏమిటి. పొరపాట్లు జరక్కుండాఉంటాయా" అని పార్వతి చంద్రమౌళి భుజంమీద తల ఆన్చింది.

*　　　*　　　*

చంద్రమౌళి బ్యాంకికి వచ్చేసరికి అనంతరావు ఒక్కడే గదిలో కూర్చుని ఏదో రాసుకుంటున్నాడు.

"డబ్బు ఇవాళే కట్టేస్తున్నానండీ" అన్నాడు చంద్రమౌళి. ఆయన కెదురుగా నుంచుని.

"ఆ! డబ్బా . . . .ఏమిటీ ?. . . . . . . ఓహో! మర్చిపోయానోయ్. ఇప్పుడే చెట్టియార్ ఫోన్ చేశాడు. మొన్న అతని మూడొందల చెక్కుకి ఎనిమిదొందలు ఇచ్చావుట! నిన్న తీరికలేక రాలేదుట. ఈ వేళ తీసుకొచ్చి ఇచ్చేస్తానన్నాడు. ఎలాగయినా తొందర మనిషివోయ్! పోన్లే. . . ."

★



జగదేకవీరుని కథలో కమల, సరోజాదేవి, బాల, విజయలక్ష్మి.

చిత్ర సమీక్ష :

జానపద చిత్రం 'జగదేకవీరుని కథ'

సంసారపు బురదలో సతమత మవుతున్న వారిని, చూసినంతసేపు వినోదంకల్గించి ఊహా లోకపు టున్నత శిఖరాలపై అలా అలా విహరింప జేసే తరగతి జానపద చిత్రం 'జగదేకవీరుని కథ'. వీనుల విందైన సంగీతంతో కనువిందువైన ఛాయాగ్రహణం, భారీ సెట్టింగులతో విజయా వారు నిర్మించిన ఈ జగదేకవీరుని కథను వీలు వెంట, విజయా స్టూడియోలో ప్రదర్శించారు.

కథ : తమిళంలో ప్రజామోదం పొందిన చిత్రం 'జగదలప్రతాపన్' కు యథేచ్ఛానుసరణ.

ఉదయగిరిరాజు (ముక్కామల) కు ప్రతాప్ (రామారావు), జగజ్జిత్ (లంకాసత్యం) అనే ఇద్దరు కొడుకులు. ప్రతాపుడు శృంగారలహరీ సంతరణ యోగ్య బాహుప్రతాపుడు. అతగాడి ధ్యాసంతా దేవ కన్యలమీదనే. రెండవవాడు జగజ్జిత్ ఎంతోపిరికో అంత బిత్తులమారి. ఒకానొక పూర్ణిమానిశిన మహా రాజు తన కుమారుల నిద్దరినీ చేరబిలిచి వారివారి కోరిక లడుగుతాడు. అందుకు పెద్దబ్బాయి వరుణ, ఇంద్ర, అగ్ని, నాగకన్యచేరికొలువ శరచ్చంద్ర చంద్రికా ధవళహర్మ్యాల్లో ఆనందం అనుభవిస్తానంటాడు. అందరాని పండుకు అఱ్ఱులుసాచే ఆ రామారాయుని, సఫలమనోరథుడు కానిదే రాజ్యానికి రావద్దని దేశంనుంచి పంపివేస్తాడు తండ్రి.

అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకొని, రాజ్యానికి రాజును కావాలనేవి రెండే చింతలుగల ఓ రెండు చింతలతో ఈ రామా చతుష్టయరావు ప్రతాపుడు పరిచయం చేసుకుని చివరకు ఇంద్ర కన్య జయంతిని (బి. సరోజాదేవి) వశం చేసుకుంటాడు. ఆమెతో సహా వీ రిద్దరు ఇంకో రాజ్యం చేరుకుంటారు.

ఆ రాజ్యాధిపతి త్రిశోకానందులు (రాజనాల) అందమైన కన్యను పెళ్లాడాలనే ఆరాటంతో జయంతిపైన కన్ను వేసి మంత్రి బాదరాయణ ప్రగ్గడ (సి. ఎస్. ఆర్) సహాయంతో ప్రతాప్ తో స్నేహం కలుపుకుంటాడు. ప్రతాప్‌ను మోసం చేయాలని త్రిశోకుడు ప్రయత్నించటం తత్ఫలంగా ప్రతాప్ తాను కోరుకొన్న విధంగా, అగ్ని, వరుణ, నాగరాజుల కుమార్తెలను కూడా వివాహం చేసుకోటం జరుగుతుంది. తాను రాణి కావాలనే ఒకేఆశతో త్రిశోకుని ఆస్థానంలో చేరిన ఏకాశ (గిరిజ) రెండు చింతలు (రేలంగి) తో స్నేహం కలిపి మోహం పెంచుకుంటుంది. రెండు చింతలు పెద్ద పెద్దగా చింతనలు చేసి మంత్రితో సహా త్రిశోకానందులను పితృదేవతల సన్నిధికి పంపి ఏకాశనుపొంది, తనే రాజవుతాడు.

ఈలోగా ప్రతాప్ సోదరుడు జగజ్జిత్ తండ్రిని చెరలో వేసి తానే రాజు గావటం, అతణ్ణి సేనాపతి తన్నితగిలేసి సింహాసన మాక్రమించటం, వృద్ధులైన తలిదండ్రులు చెర తప్పించుకొని ప్రతాప్‌ను చేరటం జరుగుతుంది.

తండ్రి రాజ్యాన్ని తిరిగి స్వాధీన పర్చుకోటానికి ప్రతాపుడు సేనాపతి మీదకు దండెత్తి వెళ్తాడు. దారిలో ఆతని తమ్ముడు కన్పిస్తాడు. అన్నగారి భాగ్యం చూచి సహించలేని తమ్ముడు విష ప్రయోగంవల్ల చంపుతాడు. దేవకన్యలు తమ భర్తను బ్రతికించి, తమకు గడువు తీరినందువల్ల తాము వెళ్లిపోతున్నట్లు ఆతనికి వెల్లడించి వెళ్తారు. అహోరాత్రాలు దేవకన్యలకోసం దేవి రించే ప్రతాపుడు ఇంద్రాది దేవతలు పెట్టిన పరీక్షలు నెగ్గి మళ్లీ తన భార్యలను పొందటం, జగజ్జిత్ అన్నను క్షమాపణ వేడుకోటంతో శుభాంత మవుతుంది.

"జగదలప్రతాపన్" లో సమస్యలుగా ఉన్నవాటికి విజయ నిర్మాతలు తమ జగదేకవీరుని కథలో సమాధానంగా సన్నివేశాలు మిక్కిలి ప్రతిభతో సృష్టించారు.

కవి పింగళి వారి పాళి దేశవాళీ పద్ధతి వదలి పెట్టి కొత్త బాటలో సాగింది. సంస్కృత, ప్రాకృత పదాలు (బత, హలా) అచ్చతెనుగు (నైజము) దోసతోటలో కొత్తపాదు లేస్తాయి. కాని సంభాషణలలో ఒకేపాత్రకు రెండు విధాల భాషను వాడటం కొంత వింత కల్గిస్తుంది. అక్కడక్కడా సంభాషణలు సభ్యతాపరిధిని అతిక్రమించాయేమో నన్న అనుమానంకూడా కల్గించినా మొత్తంమీద సంతృప్తికరమైన స్థాయిలోనే ఉన్నై.

శ్రీ పెండ్యాల కూర్చిన బాణీలు పలు కాపీకన్న లకు పోలి లనిపించినా మొత్తంమీద "జలకాలాటలో" "ఓ సఖి", "ఐనదేమో అయినది"— అన్న పాటలు బాగున్నాయి. ప్రతాపుడు 4 రూపాలు ధరించి పాడిన శివశంకరీ అన్న పాట బాగుంది. కాదిమృదంగం వాయించే ప్రతాపుడు వాద్య మాపిపాడటం విడ్డూరం. ఏకాశ, రెండు చింతలు పాట "అకా—ఏకాశా" అన్న పాట ప్రజామోదం పొందుతుంది.

నటీనటుల విషయం : కథ కింకే పేరన్నా పెట్టివుంటే ఎన్. టి. రామారావు బాగా నటించి నట్లయ్యేది. దేవకన్యలుగా ఎవరూ ప్రశంసనీయంగా నటించకపోయినా నాగినిగా విజయలక్ష్మి నృత్యాలు ఎంతో ఇంపు కలిగించాయి. రాజనాల తన పాత్రను రాజనాల కుండే రుచితో పోషించారు. ఉన్న పాత్ర చిన్నదైనా కన్నాంబ అందరికన్నా మిన్నగా నటించింది. రేలంగి, గిరిజ యథోచితంగా నటించారు.

అన్ని చిత్రాల్లో వలెనేనే ఈ చిత్రంలో కూడా విజయావారి ప్రత్యేక ఆకర్షణ, నేత్రపర్వమైన ఛాయాగ్రహణం, కళాత్మకమైన సెట్టింగులూ చిత్రం చూస్తున్నంతసేపూ ఎంతో హాయినిగొల్పి వీటికోసమే మళ్లీ చూడాలనిపించేటట్లున్నాయి.


చిత్ర జయాపజయ నిశ్చయానంతరమే సమీక్షార్థ ప్రదర్శనం జరిగింది గనుక, బలం, బలగం గల సంస్థ అధ్వర్యాన శ్రీ కె. వి. రెడ్డి తీసిన చిత్రం కనక, అపజయ ప్రసక్తే లేదు. "క్రియాసిద్ధి స్సత్వేభవతి" అని ఊరికే అన్నారా ?

ఏది ఎలా ఉన్నా, పెట్టిన పెట్టుబడి రావాలనే నిర్మాతల, ఏకాశ పూర్తయినా, విజయా లాంటి సంస్థనుండి రాదగ్గ చిత్రం కాదే, ఉన్నంతలోనైనా చిత్రంసంతృప్తికరంగా లేదే అనే 'రెండు చింతలు' మాత్రం ప్రేక్షకులకు మిగుల్తాయి. ★

"నాగరాజ్"

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం
'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.

వరదబాధితులకు
శక్తివంచనలేకుండా సహాయం చేయండి



ప్రధాని

జాతీయ సహాయక నిధికి

విరివిగా విరాళాలివ్వండి

మీ విరాళాలను : కార్యదర్శి, ప్రధాని జాతీయ సహాయక నిధి, ప్రధానమంత్రి సెక్రటేరియట్, సౌత్‌బ్లాక్, న్యూఢిల్లీ అనే చిరునామాకు పంపించండి. మేరుపంపే చెక్కులమీద 'ప్రధాని జాతీయ సహాయక నిధికి చెల్లించవలెను' అని వ్రాయండి.


వచ్చే వారం:

'భూతల స్వర్గం'

శ్రీమతి సావిత్రీ గణేష్
వ్యాసం

మనవాళ్లు...

'ఆంధ్రపత్రిక'లో ప్రతి దినం ప్రఖ్యాత చిత్రకారుల బాపూ పై శీర్షిక క్రింద కార్టూన్‌లు వేస్తున్నారు,



1960 సంవత్సరం చిత్రాల్లో ఉత్తములుగా ఎన్నికైన వారికి ఇటీవల ఉడ్‌లాండ్స్‌లో అభినందన విందు [illegible] ...బహుమానములు పొందిన నటీనటులు

వార్తాభరణం

త్వరలో విడుదల తండ్రులు–కొడుకులు

రఘురాం ఫిలిమ్స్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రం పూర్తయింది. త్వరలో విడుదలకు సిద్ధంగా వుంది. బడిపంతులు జీవితపుగతుకుల బాటలను స్పష్టంగా చూపించే ఈ చిత్రంలో గుమ్మడి వెంకటేశ్వరరావు బడిపంతులుగా వినూత్న భూమిక నిర్వహిస్తున్నారు.

యువదర్శకుడు నూతనుడు శ్రీ కె. హేమాంబరధరరావు సారథ్యం నిర్వహిస్తున్న ఈ చిత్రంలో గుమ్మడి, పద్మనాభం, చలం, చదలవాడ, ప్రభాకర రెడ్డి, కృష్ణకుమారి, నిర్మలాదేవి, శారద (క్రొత్త నటి) పాల్గొంటున్నారు. చిత్రానికి రచన 'భార్యాభర్తలు' ప్రత్యగాత్మ, ఛాయ : సి. నాగేశ్వరరావు నిర్మాత : అట్లూరి పూర్ణచంద్రరావు.

బడిపంతులుగా గుమ్మడి ప్రశంసనీయంగా నటించారని, నూతన నటి శారద నాయికగా పైకి వచ్చే సూచనలున్నాయని ఇటీవల చిత్రం రషెస్ చూచినవారి అభిప్రాయం

'భికారిరాముడు'

సుఖీభవావారు నిర్మిస్తున్న 'భికారిరాముడు' చిత్రం సెట్ షూటింగ్ సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తవుతుంది.

సుఖీభవాబృందం ఔట్‌డోర్ చిత్రీకరణకు త్వరలో హైదరాబాద్ వెళ్ళనున్నారు.

కథా రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కాంతారావు, సి. యస్. ఆర్. నాగభూషణం (ఏది నిజం), రమణారెడ్డి, రాజసులోచన, మీనాకుమారి, జి. వరలక్ష్మి, బుష్యేంద్రమణి పాల్గొంటున్నారు. ఛాయ: బుల్లెబ్బాయి అప్పారావు, సంగీతం : బి. గోపాలం, నృత్యం : పసుమర్తి.

ఈ చిత్రంలో నిర్మాత శ్రీ బి. ఆర్. నాయుడు ఆకాశవాణి గాయని శ్రీరంగం గోపాలరత్నంను నేపథ్య గాయనిగా పరిచయం చేస్తున్నారు.

ఆరాధనలో గేవాకలర్ దృశ్యాలు

జగపతివారు నిర్మిస్తున్న "ఆరాధన" చిత్రం చాల వేగంగా తయారవుతోంది. వీరు ఇటీవల [illegible]రువెళ్ళి రేలంగి, గిరిజల ద్వంద్వగీతాభినయాన్ని గేవాకలర్‌లో చిత్రీకరించారు.

ఇంతవరకు మూడు పాటలను చిత్రీకరించారు. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, శివరామకృష్ణయ్య, రాజారావు, సావిత్రి, గిరిజ, రాజశ్రీ, రీటా ప్రభృతులు పాల్గొంటున్నారు. దర్శకుడు : వి. మధుసూదనరావు కథకు బెంగాలీ చిత్రం 'సాగరిక' ఆధారం. సంభాషణలు : ఆత్రేయ, నార్ల చిరంజీవి, పాటలు : శ్రీశ్రీ, ఆరుద్ర, ఆత్రేయ, సంగీతం యస్. రాజేశ్వరరావు, ఛాయ : పి. నాగేశ్వరరావు, కళ : కృష్ణారావు, నృత్యం : చిన్ని, సంపత్, నిర్మాతలు : రంగారావు, రాజేంద్రప్రసాద్. నిర్మాణం డిసెంబరులోగా పూర్తి కాగలదని తెలుస్తోంది.

* * * *

చత్రపతి ప్రొడక్షన్స్ (తణుకు)అనే నూతనసంస్థ "దున్నేవారికే భూమి" అనే చిత్రం నిర్మిస్తున్నది. కథ : కె. కె. రత్నం, ఛాయాగ్రహణం : మారి, కళ : టి. వి. రత్నం, దర్శకత్వం : టి. రామారావు, సంగీతం : టి. వి. స్వామి.

ఇందరు నూతనులతో చిత్ర నిర్మాణానికి ఉపక్రమించిన నిర్మాత శ్రీ కె. హెచ్. నాయుడు ధైర్యం ప్రశంసనీయం.



ప్రసాద్ ప్రొడక్షన్స్
"ససురాల్"లో బి. సరోజాదేవి

హిందీ చిత్రజగత్

మూడుభాషలో సినిమాస్కోప్ వర్ణచిత్రం 'పకీజా'

"భారీ చిత్రాలను నిర్మించగల తాహతు హాలీవుడ్‌కే కాదు, భారత దేశానికి కూడా వుంది. భారతీయులు కూడా అలా భారీచిత్రాలు లక్షల కొద్ది ధనంతో నిర్మించగలరు"—ఈ ఉద్దేశంతో ప్రముఖచిత్రనిర్మాత — దర్శకుడు కమల్ అమ్రోహి ఐదేళ్ల క్రిందట ప్రారంభించిన చిత్రం 'పకీజా'ను శరవేగంతో కొనసాగిస్తున్నారు.

ఈ అయిదేళ్లకాలంలో సుమారు రు. రు. 1,000,000 ల విలువగల ఫిల్ము చిత్రంలో అత్యున్నత ప్రమాణాలు సాధించేందుకు ఖర్చు చేయటం జరిగింది. ప్రతి దృశ్యంలోనూ, ప్రతి సన్నివేశంలోను అన్నివిధాలా అత్యున్నత ప్రమాణాలు సాధించేందుకు చాలా ఫిల్ము వ్యయం చేశారన్నమాట.

1962 అక్టోబరు నాటికి పూర్తికాబోయే ఈ చిత్రానికి రు. 8,000,000 ఖర్చవుతుందట. ప్రస్తుతం షూటింగు ఫిల్మిస్తాన్ స్టూడియోలో తయారవుతోంది. గులాబీ మహల్ అనే సెట్టుపై చిత్రీకరణంజరుగుతోంది. ఈ సెట్టు నిర్మించటానికి, మూడుసంవత్సరాల పథకం, మూడు నెలలపాటు నిర్మాణం ఎంతో ధనవ్యయం అవసరమైనాయి.

ఈ భవనం(సెట్టు) చుట్టూ అందమైన పూలతోట నిర్మించారు. సెట్టులోపలి సరంజామాకుగాను ఒక్కొక్కటి రు. 25000 — చేసే 4 దీపపు సెమ్మెలను కొనితెచ్చారట.

భారతదేశంలో ఎక్కడా పోటీ కన్పించని ఒక సామాను గది సన్నివేశ చిత్రణం కోసం చిత్ర నిర్మాణ బృందం జర్మనీ వెళ్తున్నారు.

తన భార్య, ప్రసిద్ధ నటి మీనాకుమారి ప్రక్కన నటించేందుకు కమల్ అమ్రోహి నితిన్‌బర్మన్ అనే నూతన ఔత్సాహిక నటుని తీసుకున్నారు.

రాజకపూర్, అశోక్‌కుమార్, కమల్ అమ్రోహి, నదీరా, విజయలక్ష్మి, సి. హెచ్. ఆత్మ, సప్రూ, శైలా కాశ్మీరీ, తబస్సుమ్ ప్రభృతులు, నూతన నటి మహాజబీన్ పాల్గొంటున్న ఈ సినిమాస్కోప్, ఈస్ట్‌మన్ వర్ణచిత్రానికి జర్మను ఛాయాగ్రాహకుడు జోసెఫ్ విర్చింగ్ ఛాయాదర్శకత్వం వహిస్తున్నారు. కథ, చిత్రకథ, సంభాషణలు, కొన్ని పాటలు : కమల్ అమ్రోహి, పాటలు : కైఫ్ భోపాలీ, కైఫ్ అజామీ, మజ్రూసుల్తాన్‌పురి.

ఘులాంమహమ్మద్ సంగీతం కూరుస్తున్న ఈ చిత్రం హిందీ, ఉర్దూ, పర్షియన్ భాషల్లో నిర్మిస్తారు.


* * *


విశ్వకవి రవీంద్రుని కథ ఆధారంగా బిమల్ రాయ్ నిర్మించిన 'కాబూలీవాలాను' భారతదేశమంతటా బాలలకోసం ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు.

పాఠ్య గ్రంథంగా కాబూలీవాలా కథ ఉండటం కారణం గా ఈ ఏర్పాటు జరుగుతోంది.

* * *

మనసు తెలిసిన మనుషులంతా
కలసివుంటే కలదు సుఖం





కొరడావీరుడులో

జానకి

"వీణవాయించె విరిబోడిరో
విందురెవ్వరు వింతపాట"


సెప్టెంబరు 28 విడుదల
రూపక్ మూవీస్ వారి
జగదేకసుందరి
(తెలుగు)
మాటలు... మహారథి * పాటలు. వేటూరి + వరప్రసాదరావు * సంగీతం.. టి.వి.రాజు
NAVIN
పూర్ణా రిలీజ్

తాను అనుకొనినమాట తీరవలయును అనుకొను వట్టివాడు. ఇప్పుడు తాను, నవ్వుటాలకుగా, గురుత్వమునకు నంగీకరింతునన్నమాటను, అతడు తప్పక నిజమనుకొనును అతడు రేపో, ఎప్పుడో తనకు కబురు పెట్టును లేదా రథమునే పంపును అప్పుడు తాను ఏమి చేయవలయును ? మహా వందునకు తెలియలేదు.

మహానందుడు ఆశ్రమములో ప్రవేశించినాడు దీక్షితాయణి యున్నతావునకు పోయినాడు. వానిని చూడగా, వాని అప్పటి స్థితిని చూడగా ఆమెకు నవ్వును వచ్చినది. ఆశ్చర్యమును అయినది. "ఏమిరా! జడుడా ! అట్టులున్నావు ?" అన్నది.

"దీక్షితాయణి ! నీవు నాకు అక్కగారివంటి దానవు. నేను నా కష్టమును నీతోగాక, ఇప్పుడ ఎవరితో చెప్పికొందును. నేను తెలిసి, తెలిసి, ఇప్పుడు అడుసులో కాలు వేసినాను. దానిని తీసికొనుట యెట్లో తెలియుటలేదు. నీవు నాకు ఈ సహాయము చేసి పెట్టవలయును" అన్నాడు.

ఆమె మరియు నవ్వినది "ఓరి! జడుడా! విషయమేమో చెప్పవు ! సహాయముచేసి పెట్టమందువు. అది యెట్టులురా !" అన్నది.

"అవును! దీక్షితాయణి! అవును. మరి ఈ మాటలు నీవు, నా భార్యకు చెప్పరాదు. అది విన్నచో నా మెడలు వంచును. నేను ఈ బహుబంధములను ఎంతగా విడిపించుకొనుచున్నాను, క్రొత్త బంధములు అంతగా సిద్ధమగుచున్నవి.చూచితివిగదా ! యాదవుడు, వాసుదేవుడువచ్చినాడు. వానిని చూడగా నాకు ముచ్చటైనది. అందరికిని ముచ్చటైనది. మరి అతడేమని నీ అభిప్రాయము అతడు వేత్త. భగవంతుడేమో గూడ. సాందీపనికి అతనియందు ఆ ప్రేమము ఏమి ! నీవు మాత్రము ప్రేమము చేయుటలేదా ! నేనును అట్టులే. ఇక్కడే చిక్కు వచ్చినది. నేనై తెచ్చిపెట్టుకున్నాను. నేను ఏల ఈ దినమున వాకిటిలో కూర్చుంటిని ? ఏల ఆశ్రమములో ఏ చెట్టుక్రిందనోపడియుండకపోయితిని. లేక సాందీపని పాఠములు చెప్పుచుండెనుగదా ! అక్కడ కూర్చుండకపోతిని అంతయు ఇట్టులైనది"

"ఓరి ! మూర్ఖుడ! ఏమియైనదో చెప్పక, ఊరికే మాట్లాడెదవేమిరా! నా కెందుకు, నీ భార్యను పిలుతును దానికి చెప్పుము. అది విని నీ ప్రయోజకత్వమునకు సంతోషించును."


"దీక్షితాయణి ! ఉన్నమాట అన్నావు అది నిజముగా సంతోషించును. మీ రందరు వాసుదేవుడు ఒక్కరే అనుకొనుచున్నారు. ఇప్పుడు ఇంకొకడు వచ్చినాడు. వాడు పౌండ్రకుడు. వాని పేరును వాసుదేవుడే. అసలు వాసుదేవుడు. వాడు సాందీపనివద్ద చదువుకొనగా వచ్చినాడు. సాందీపని సంగతి నీకు తెలియదా ! "సంవత్సరం సంవత్సరం" అన్నాడు. ఆ వచ్చిన వాసుదేవుడు అసలు వాసుదేవుడుగనుకసాందీపనినికాదని, నన్ను గురువుగా వరించివాడమ్మా! నేను పరమ జడుడను ఈ బంధమును, తెలియక, నవ్వులకుపోయి ఈ కంఠమునకు వేసుకొన్నాను. నన్నుఇప్పుడు నీవు రక్షించవలయును."

హరివంశం

(15-వ పేజీ తరువాయి)

"నీవు నిజముగా జడుడవురా మహానందా! అతడెవరో రాజకుమారుడు వచ్చుటయేమి ! నిన్ను గురువుగా వరించుట యేమి ! నీవు వద్దనుట యేమి ! వాడు నీకు తృణమో, పణమో విధిగా ముట్టజెప్పును. దానితో నీవు వామాక్షికి పెండ్లి చేయవచ్చును. నీకు తెలియునో తెలియదో, నేను సంబంధము గూడ చూచివుంచినాను. నీవు ఊ అన్నను, అనకపోయినను దానికి పెండ్లి చేతును. కుర్రవాడు గూడ మంచివాడే మనవద్దనే చదువుకొనుచున్నాడు"

ఆమె మాటలు పూర్తికాకమునుపే వామాక్షి వచ్చినది. వామాక్షితో వామాక్షి తల్లియు వచ్చినది. వచ్చి భర్తను చూచినది. చూచి ఇట్టులన్నది. "మీరు ఇక్కడే వున్నారు. ఊరివెంటపోయినారనుకున్నాను. మనకు అది ఒక్కటియేగా పని. భార్య అక్కరలేదు. పిల్లలు అక్కరలేదు" అని దీక్షితాయణినిచూచి "చూడుతల్లి ! ఎవ్వడో రాజట. వాడు రథమును మనలేడిమీదగా పోనిచ్చినాడు. ఈ పిల్లకు ఎన్నిసార్లు చెప్పినాను "ఓసి ! ఆ లేడి చిలిపిది. దానిని వాకిటిలోనికి పోనీయవద్దే" అని విన్నదా ! దానిని వెంటబెట్టుకొని, ప్రక్క హరి



మిశ్రుని ఆశ్రమమునకు పోయినది. తిరిగి వచ్చుచుండగా ఈ పని జరిగినది. మరి ఈ తండ్రి ఉన్నారుగాని ఎందుకు పిల్లలను గూడ సారిగా చూచుట చేతకాదు" అన్నది.

వామాక్షి వెక్కివెక్కి ఏడ్చుచున్నది. దీక్షితాయణి దాని నోదార్చినది ఆశ్రమమృగమును చంపిన ఆ రాజు ఏమి రాజు ఆశ్రమ వాటికలలో రథములను జాగ్రత్తగా తోలవలయునని తెలియదు కాబోలు. దీక్షితాయణి వామాక్షిని ఓదార్చినది "ఏమే ! వామాక్షి ఏమి జరిగినది" అని అడిగినది

"మరే! ఆ రాజులేడు! ఆయన పేరు వాసుదేవుడట. లేడి రథమునుచూచి బెదిరినది. రథమునకు అడ్డము పడ్డది. ఆయన రథమును ఆపచూచినాడు కాని గుర్రములు వెంటనే ఆగలేదు. లేడి రథము క్రింద పడినది. ఆయన రథము దిగి దానిని చేతులలోనికి తీసుకొన్నాడు. అది కొన ఊపిరితో కొట్టుకొనుచున్నది. ఆయన విచారించినాడు. నన్ను చూచి "తల్లీ ! నీవు ఎవ్వరిదానవు!" అన్నాడు. నేను ఏడ్చినాను. ఆయన నొచ్చుకున్నాడు. సారథిని కేకలువేసినాడు. నన్ను చూచి "తల్లీ నీ పేరు చెప్పలేదు. నీవు ఎవ్వరి బిడ్డవు" అన్నాడు. "నేను మహానంద బ్రాహ్మణుని బిడ్డను" అన్నాను. అతడు మరియు సారథి మీద మండిపడినాడు. "ఓరి! దుష్టుడా! మా గురువులకు అపచారము చేసినావురా ! నీ తోలవలచినను పాపములేదు" అని, నన్ను దగ్గరకు తీసుకుని "తల్లీ! వీడు తప్పుచేసినాడు. నేనును తప్పుచేసినాను. నేను నీకు మంచి లేడిని పంపింతును. నీవు నా గురువు పుత్రికవు నాకు చెలియలవు. ఇదిగో ! మా అపచారమునకు పరిహారముగా ఈ హారమును తీసుకొనుము" అన్నాడు. అని మెడలో నుండి హారమును తీసి నాకు ఇచ్చినాడు. నేను హారము వద్దన్నాను. ఆయనకే ఇచ్చివేసినాను. ఆయన చాల విచారించినాడు! "సరిలే! లేడిని పంపెదను. తీసుకొమ్మ"న్నాడు. నేను మాట్లాడలేదు. నన్ను బ్రతిమలాడినాడు. నేను సరే నన్నాను. ఇంటివద్ద దింపెద నన్నాడు. నేను వద్దన్నాను. మాదీక్షితాయణి నిన్ను శపించును అన్నాను. ఆయన నవ్వినాడు. "చెల్లి ! వీడు పౌండ్రక వాసుదేవుడు. మహానంద బ్రాహ్మణుని శిష్యుడు వానిని ఎవ్వరు ఏమియు చేయరు" అన్నాడు. నేను "కాదు మా దీక్షితాయణి సంగతి నీకు తెలియదు. ఆమె శపించును" అన్నాను. ఆయన నవ్వినాడు. "సరే! నేను పోయెదను" అన్నాడు. లేడిని రథముమీద పట్టుకు పోయినాడు. నేను ఇటు వచ్చినాను. అమ్మతో చెప్పినాను"

దీక్షితాయణియు నవ్వినది వామాక్షిని ఓదార్చినది. "వాడు మీనాయనకు శిష్యుడను అన్నాడా ఏమి మహానందా! మాకు చెప్పలేదేమి ఇంకను, అని దీక్షితాయణి మహానందుని భార్యవంక చూచినది.

ఇప్పుడు ఆమె కోపమును మరిచిపోయినది. భర్తను నిందించుట మరిచిపోయినది. ఆమె నవ్వుగా ముఖమై భర్తను చూచినది. "చూచినారా ! తల్లీ ! మీరు ఈయనను జడుడందురు. మంచి శిష్యుని సంపాదించినట్లున్నారు. ఆయన రాజపురుషుడు గూడను. నాతో ఒక్కసారి గూడ అనలేదు" అన్నది.

మహానందుడు ఇరుకునపడిన ప్రాణమువలె ఉక్కిరి బిక్కిరైనాడు ఏ సంగతి భార్యకు తెలియ రాదనుకొనినాడో అది ఆమెను తెలిసినది. ఇప్పుడిక తానేమి చేయవలయును ? ఏమి మాటలాడవలయును. పైకి అనినాడు.

"వాడు నాకేమి శిష్యుడు నేనేమి గురువును."

భార్య భర్తవంక విచిత్రముగా చూచినది. "తల్లి ! మీరు చెప్పుడు. ఎవరో శిష్యుడనవిరాగా తిరస్కరించు గురువెవ్వరు. అందునను రాజగురుత్వమును ఎవ్వరు వదులుకొందురు నేను వదలు కొనను" అన్నది.

"నీవు వదలు కొనవు. నేను వదులుకొందును" అన్నాడు మహానందుడు.

"అన్నగారితో చెప్పి మీ మెడలు వంచెదను" అన్నది భార్య.

"దీక్షితాయణి ! నన్ను గోతిలోత్రోసినావు" అన్నాడు మహానందుడు.

దీక్షితాయణి నవ్వినది.

మహానందుడు విద్యా మందిరము ముఖమై విసవిస నడచిపోయినాడు.

"వామాక్షి ! నీ పెండ్లికి మీ నాయన ధనమును సంపాదించునే" అన్నది దీక్షితాయణి.

లేడివిషయము ఎవ్వరును అప్పుడు పట్టించుకొనలేదు. ★


మనము-మనదేహస్థితి

(14-వ పేజీ తరువాయి)

తిరగనిమాట "ఫేగియిన్" అనే మూల పదం నుంచి ఈ సొఫేగస్ అన్న మాట వచ్చింది ఫేగియిన్ అనే క్రియకు "తిను" అని అర్థము మ్రింగడంవేరు తినడంవేరు \ గొంతుదాటేవరకు మ్రింగడం అంటాము ఈ సొఫేగస్, తినడానికి సహాకరిస్తుంది తినడంలో సహాకరించే నాళం గనక దీనిని యీసొఫేగస్ అన్నారు దీని పొడుగు సాధారణంగా 9, 10 అంగుళములు వుంటుంది దీనికి సమ పదం ప్రచారంలోలేదు విజ్ఞాన పరిభాషకు కొత్త పదాలు నిర్మించడం ఒక శ్రమ ఆ కొత్త పదాలు వల్లించడం మరొకశ్రమ చివరకు ఆదిపదం వున్నంత అర్థవంతంగా యీ కొత్తపదం వుండదు అందుకని అన్ని దేశాల్లోనూ ప్రచారంలోవున్న మాటనేర్చుకుంటే విజ్ఞాన ప్రచారం చాలా సులభంగా వుంటుంది రక్తంలో శ్వేతకణములు వున్నవనీ, వాటిలో కొన్నింటికి క్రిములను మ్రింగి జీర్ణించుకునే శక్తి వున్నదనీ యిదివరకే తెలుసుకున్నాము. అటువంటి శక్తిగల శ్వేత రక్త కణములను 'పేగో సైట్సు' అంటారు 'సైట్' అంటే జీవకణము అల్లాగే పురుష జాత్యంగమును కొరుక్కొని తినే వుండును 'పేజెడీనా' అంటారు ఇవన్నీ ఫేగియిన్ అన్న మూలశబ్దంనుంచి యేర్పడ్డవే "గాజాపూప మ్రింగాడు అన్నం తిన్నాడు" అంటాము నోటిలోకి పోయిన వస్తువు ఫేరింగ్సుదాటి యీ సొఫేగస్ మొదటి భాగమును దాటేవరకు 'మ్రింగడం' (Degintition) జరుగుతుంది జీర్ణకోశంలో మార్పుల చెంది శరీరంలో ప్రవేశించే వస్తువు ను 'తింటాము' దమ్మిడీ మింగాడు అంటాము ముద్ద మింగాడు అంటాము కాని శరీర శాస్త్రములో మింగడానికి తినడానికీ విశిష్టములయిన పదములు ఏర్పరచుకోడం చాలా అవసరం ఈసొఫేగస్‌లో ఆహారం ఏమార్పులు పొందదు ఆహారాన్ని నోటినుంచి జఠరకోశానికి తీసుకు వెళ్ళడానికి అది ఒక సాధనం మాత్రమే అందువల్ల ఆ ఉపాంగము వ్యాధి గ్రస్తమైనప్పుడు, ఆహారం లోపలికి పోవడమే కష్టమవుతుంది

ఈ సొఫేగస్‌కు సంబంధించిన వ్యాధులు చాలా వున్నవి కాని ఆ వ్యాధు లన్నింటికీ ప్రధాన లక్షణం ఒకటే. ముద్ద గొంతు దాటిన తరవాత కూడా మ్రింగడం బాధాకరమైపోవడం ఈ స్థితిని "డిస్ఫేజియా"అంటారు (Dysphagia). శరీర కార్యక్రమంలో ఏది బాధాకరంగావున్నా ఆ స్థితిని వర్ణించడానికి 'డిస్' అనే విశేషణం వాడతారు 'మెనోరియా' అంటే బుతుస్రావము అది బాధాకరమైనప్పుడు డిస్ మెనోరియా అంటారు అల్లాగే 'జీర్ణం' బాధాకరమైనప్పుడు డిస్‌పెప్సియా అంటారు 'ఎంటెరన్' అంటే పేగు. పేగులో జరిగే పని బాధాకరమైనప్పుడు డిస్—ఎంటెరీ—డిసెంటరీ అంటారు ఈవిధంగా ఆధునిక వైద్య విజ్ఞానంలోవాడే ప్రతి మాటా ఒక మూలధాతువునుండి, కొన్ని ఉపసర్గలకలయికతో, అర్థవంతమై యేర్పడుతుంది ఒక మాటకు ఒక మాట సృష్టించుకుంటే చాలదు. ఆ మాట ఏ మూల శబ్దంనుంచి వచ్చిందో తెలుసుకుని, దాని అర్థం తెలుసుకుని, ఆ శబ్దంనుండి వృద్ధ్యభివృద్ధులు ఎల్లా వస్తావో తెలుసుకుని కొత్త మాటలు సృష్టించాలి లేకపోతే దేశభాషల్లో విజ్ఞానబోధ, వ్యాప్తి దుస్సాధ్యమైపోతుంది. అనంతమైన, నాశన హేతువైన కలవరానికి కారణభూతమవుతుంది అంతకంటె యావత్ప్రపంచమూ అంగీకరించిన పారిభాషిక పదములను, అర్థం తెలుసుకుని నిత్యజీవితంలో ఉపయోగించడమే, ఏవిధంగా చూచినా శ్రేయోదాయకంగాకనిపిస్తుంది

వక్షభాగంలోవున్న ఉపాంగము లన్నీ అతి ముఖ్యములు ప్రాణాధారకములు. ఈ సొఫేగస్‌లో వ్యాధి అంకురించినప్పుడు పరిసరములలోవున్న అవయవములు కూడా వ్యాధిగ్రస్తములవుతవి అవి వ్యాధిగ్రస్తములయితే వాటి ప్రభావము ఈ సొఫేగస్ మీద వ్యాపిస్తుంది అందుచేత మ్రింగడం, తినడం కష్టమై ఆ కష్టం స్వల్పకాలంలో నివారింపబడని ప్రతి సందర్భమూ, అతి ప్రమాదకరమైన వ్యాధి లక్షణమే అవుతుంది అందుచేత యీ లక్షణం యేర్పడగానే సమర్థులయిన వైద్యుల సలహాపొంది ఆధునిక సాధనములతో అందుకు కారణ మేమై వుంటుందో గ్రహించి, తగిన చికిత్స పొందితే తరవాత అనివార్యమైన వేదనమండీ, దుర్మరణము నుండి తప్పించుకునే అవకాశమూ ఏర్పడతవి.



మ్రింగడంలోనూ తినడంలోనూ కష్టం యేర్పడగానే, రోగి కొన్ని విషయాలను శ్రద్ధగా మగనించాలి (1) ఆ కష్టం ఘన పదార్థములు తిన్నప్పుడు మాత్రమేనా లేక ద్రవపదార్థములు తీసుకున్నప్పుడు కూడా వుంటున్నదా ? (2) కష్టంతోనైనా తిన్నది కడుపులోకి పోతున్నదా లేక పైకి ఎగదడుతున్నదా? వాంతి కావడంవేరు ఆహారం అటకాయించబడి తిరిగి రావడం వేరు (3) మ్రింగిన ఎంతసేపటికి యీ ఆహారం తిరిగి వస్తున్నది ? సాధారణంగా గొంతు దాటిన తరవాత ఆరు సెకండ్లలోగా తిన్నది కడుపులోకి పోతుంది. అంతకు తక్కువ కాలంలో తిన్నది తిరిగివస్తే ఆ ఆటంకం కడుపుకు పైననే వున్నదని గ్రహించవచ్చు రోగి చేసిన పరిశీలన వైద్యుడికి రోగ నిరూపణలో చాలా సహాకరిస్తుంది (4) అల్లా వెళ్ళిపోయిన పదార్థం పుల్లగానో, చేదుగానో వున్నదా ? తిన్నది తిన్నట్టుగా గానే వున్నదా, లేక ఏదైనా మార్పులు చెందిందా? అందులో ఎర్ర రంగుగాని ఆకుపచ్చరంగుగాని కనిపించిందా ? ఎర్ర రంగువుంటే రక్తంతో కలిసిందనీ, ఆకుపచ్చరంగువుంటే పసరు కలిసిందనీ సందేహించవచ్చును రోగం ఏ స్థానంలో ఏర్పడి వున్నదో ఊహించవచ్చును (5) వక్షభాగంలో, మ్రింగేటప్పుడుగాని, ఉత్తప్పుడుగాని, ఏదైనా బాధ వున్నదా? అది ఒకప్పుడు ఎక్కువై మరొకప్పుడు తక్కువగావుండేబాధా ? నిలకడగా ఒకే స్థాయిలోవుండే బాధా ? ఆ బాధ, మ్రింగినప్పుడు ఎక్కువగా వుంటుందా నిత్యమూవుంటూ, అంతకంతకు అధికమవుతూవచ్చే బాధ కేన్సరుకు లక్షణం. అంకురావస్థలో కేన్సరు తేలిక చికిత్సలతో పూర్తిగా నివారించదగిన వ్యాధి ముదిరిపోయిన తరవాత అపాయకరమైన శస్త్ర చికిత్సలు చేసినా ప్రాణాపాయం తొలగించడానికి వీలులేని వ్యాధి (6) మ్రింగడంలోనూ తినడంలోనూ కష్టం ఎంతసేపు? ఏ భాగంలో తెలుస్తుంది ? అది అంతకంతకు అధికమవుతున్నదా? ఎన్నాళ్ళుగా వున్నది ? (7) తీసుకున్న ఆహారం అటకాయించబడి బయటికి వచ్చినప్పుడు నోటి ద్వారా వస్తున్నదా, లేక ముక్కు రంధ్రముల ద్వారా వస్తున్నదా, అంగిలిలో ఒక భాగములో వాతం ఏర్పడ్డప్పుడు యిల్లా జరగవచ్చును (8) మ్రింగడంలో కష్టం యేర్పడ్డ తరవాత రోగి క్షీణించిపోతున్నాడా ? పాలిపోయినాడా ? ఇతర అవయవములు చెడి కామెర్లవంటి వ్యాధి చిహ్నములు ఏర్పడ్డవా ? కేన్సరు ముదిరినప్పుడు యీ లక్షణములు ఏర్పడవచ్చును ఈ లక్షణాలన్నీ రోగి చెప్తేనే గాని వైద్యులకు అవగతములు కానివి

ముద్ద అంగిలి దాటిన తరవాత మ్రింగడం కష్టమయినప్పుడే ఆ స్థితిని డిస్—ఫేజియా అంటారు నోటిపూత, టాన్సిలైటిస్, డిఫ్తీరియా వంటి వ్యాధులలో ముద్ద నోరు దాటే ముందర మ్రింగడం కష్టంగా వుంటుంది. ఆ స్థితులన్నింటిని గురించి యిదివరకే తెలుసుకున్నాము

ఎక్సురే పరీక్షా విధానం బాగా అభివృద్ధి చెందిన తరవాత ఈ సొఫేగస్ లోపల ఏ భాగంలో ఏ రకమయిన వ్యాధి యేర్పడిందో సులభంగా నిర్ణయించడానికి వీలు కలిగింది ఎక్సురే కిరణములు దాటిపోని, శరీరానికి అపాయం కలిగించని, బేరియం, బిస్మతువంటి లోహపదార్థమును పొడి చేసిన నీళ్ళలో కలిపి త్రాగించి, ఎక్సురే ముందర రోగిని వుంచి ఒక రకమైన అద్దం ద్వారా ఆ లోహం ముద్ద యీ సొఫేగస్‌లోనూ ప్రేగులోనూ ఎల్లా దిగుతున్నదో గమనించి రోగ స్వరూపమును నిర్ణయం చేస్తారు ఇది బాధాకరమయిన పరీక్ష కూడా కాదు

డిస్ఫేజియా చాలా కారణములవల్ల యేర్పడవచ్చును అందులో అతి సాధారణములయినవి యీ క్రింద ఉదహరిస్తాను

(1) కేన్సరు
(2) ఈ సొఫేగస్ క్రింది భాగంలో భ్రాంతికరణము (Achalasia)
(3) వక్షభాగంలో ఎక్కడో ఏర్పడిన కణితి ఒత్తిడితో యీ సొఫేగస్ తెరుచుకుంటానికి వీలులేకపోవడం
(4) స్ట్రిక్చరు
(5) ఈసొఫేగస్‌లో ఇన్ఫ్లమేషను
(6) పరాయి వస్తువులు (Foreign Bodies) కలిగించే ఆటంకం.

ఇవికాక మరికొన్ని అసాధారణ కారణములు కూడా వున్నవి వీటిని గురించి క్లుప్తంగా తెలుసుకోడం అవసరం వాటినిగురించి వచ్చే వారం వివరిస్తాను. ★

పిర్పాట్లు చేసుకోలేకపోతే మొత్తం పరిశ్రమే దెబ్బ తినిపోతుంది.

అసలు రాష్ట్రంలో అధికంగా ఉత్పత్తి అవుతున్న బియ్యం పొగాకు వగైరా సరుకులు సరిగా ఎగుమతి చేసుకోలేక, అథవా ఎగుమతి చేసుకోగలిగినా రైతుకు గిటుబాటైన ధర లభించక ఏటా అవస్థ పడుతున్న సంగతి తెలిసినదే ఉత్పత్తి పెంచడానికి చూపినంత శ్రద్ధ ఆసక్తి ఉత్పత్తి వినియోగంలో మిగులు సరకులు సులభంగా లాభసాటిగా అమ్మటయ్యేట్లు చూడాలి అది చేత కానప్పుడు ఊరికే ఉత్పత్తి చేసి కేంద్రానికి మొరబెట్టుకునేకన్నా, అవకాశమున్నంతమటుకే ఉత్పత్తి పరిమితంచేసి అటు రైతు, ఇటు పరిశ్రమ దెబ్బ తినకుండా చూడటం ప్రభుత్వ కర్తవ్యం.

*   *   *

హైదరాబాదులో ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు 450 మంది పరీక్షలకు హాజరుకాకుండా 18వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె విరమించకపోతే కళాశాల మూసివేయవలసివస్తుందని ప్రభుత్వం హెచ్చరించింది కూడా. తాము ఆయుర్వేదపట్టభద్రులే అయినా ఆధునికవైద్యంలో—అంటే అలోపతిలో—ప్రాక్టీస్ చేసుకో నివ్వాలని, ఇప్పు డాక్టర్లు కూడా తమకు బోధించేవాటిల్లో ఒకటని విద్యార్థుల వాదం అటువంటిది తగదని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుకు నిరసనగానే ఈ సమ్మె


మనమూ-మన రాష్ట్రం

(13వ పేజీ తరువాయి)

జి. పి. ఎ. ఎం. కాలేజీల్లోచేరే విద్యార్థులు చేరిన తరువాత, తమను ఎం. బి. బి. ఎస్. పట్టభద్రులతోపాటు పరిగణించాలంటూ, కాలాకాలంగా ఆందోళన చేస్తూనే ఉన్నారు. మద్రాసులో ఇలాంటి ఆందోళనమూలంగానే ఆ కళాశాలను మూసివేసి జి. పి. ఐ. ఎం. కోర్సును ప్రభుత్వం రద్దు చేసింది. జి. పి. ఐ. ఎం. లో చేరే విద్యార్థులంతా ఎం. బి. బి. ఎస్. సీట్లు దొరకక, ఏదో విధంగా వైద్యం చదవాలనే అపేక్షతో చేరేవాపలు వారు. తాము చదివేది ఆయుర్వేదమైనా ఎం. బి. బి. ఎస్.పై వ్యామోహం పోదు, పైగా పట్టి ఆయుర్వేదానికి ప్రజాదరణ ఉండదని వారి భయం. ఈ మిశ్రమ వైద్యవిధానంలో ఫార్మకాలజీ నేర్పుతున్నప్పటికీ, ఆయుర్వేదానికి ఆమోదించిన పాఠ్యప్రణాళికలో ఆ విషయం లేదు. పైగా నాలుగు సంవత్సరాల కోర్సు అయిన తరువాత కొద్ది పరిచయం కోసం ఆధునిక వైద్యం ఫార్మకాలజీ, నేర్పుతున్నారు. అంతేగాని ఆధునిక వైద్యం పూర్తిగా బోధించడంలేదు. క్షుణ్ణంగా అభ్యసించిన ఆయుర్వేదాన్ని వదలి కించిత్ పరిజ్ఞానంకల అలోపతిలో ప్రాక్టీసు చేయ నివ్వాలన్న విద్యార్థుల కోర్కె అర్థరహితం

ఆయుర్వేదం, అలోపతి ఈ రెండు పూర్తిగా విభిన్నమైన వైద్యశాస్త్రాలు. వీటిని కలగాపులగం చేసి బోధించడమే తప్పు. దాన్ని చదివేది రెంటికీ చెడిన రేవడులౌతారు. ఇది గ్రహించే మద్రాసు ప్రభుత్వం దీన్ని ఎత్తివేసింది. ఆంధ్రప్రభుత్వం కూడా, ఆయుర్వేదాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే ఈ మిశ్రమ వైద్యబోధనకు స్వస్తి చెప్పి మద్రాసులోవలె సమగ్రంగా ఆయుర్వేదాన్ని మాత్రం బోధించే కళాశాల నెలకొల్పడం మేలు.

ఆయుర్వేద విద్యార్థులకు ఎం. బి. బి. ఎస్.లవలె సరియైన పరిగణన లభించేట్లు చూడాలి. ఇందుకు ప్రత్యేకం కొన్ని ఆయుర్వేద ఆస్పత్రులను నెలకొల్పడం, ధనార్జనకు అవకాశాలు కల్పించడం ముఖ్యం. అలోపతి వైద్యు లెలాగూ ఇప్పుడు పల్లెలకు పోవడానికి అయిష్టముగా ఉన్నారు గనుక, పల్లెలలో ప్రభుత్వ ఆయుర్వేద ఔషధశాలలు, చికిత్సాలయాలు ఎందుకు నెలకొల్పకూడదు? అలా చేసినట్లయితే ఎం. బి. బి. ఎస్. పై వ్యామోహం కొంతైనా తగ్గి ఆయుర్వేదానికి ఆదరణ లభిస్తుందిగదా. ఆ పని చేయడం లేదంటే, ఆ వైద్యంపై ప్రభుత్వానికే గురి కుదరలేదని దేశీయవైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శకు గురికాకుండా కన్నీటితుడుపులా వ్యవహరిస్తుందని అనుకోక తప్పదు ★



[illegible]

ప్రేమ సితారా

(9–వ పేజీ తరువాయి)

జగదేక కాళినా ప్రేమిస్తున్నా నన్నావు ప్రతికి బట్టకట్టినట్లే అయితే"

"పద ఇక ! అంతలా ఛీ కొట్టాక ఇంకా ఎందుకు ఇక్కడ సిగ్గులేకుండ .... " శేషావతారం సగంలో ఆపేశాడు.

"ఎవడైనా చూస్తే గుట్టు అంచనా వేస్తాడు పద .... పద .... "

అంతా బయల్దేరారు చెట్లక్రిందకి.

ప్రేమించిన పడతి నూటి పోటి మాటలు, మిత్రుల విమర్శలమధ్య తికమక లాడుతున్నాడు సుబ్బరావ్!

ఎవరూ మాట్లాడలేదు. సభాసదు అంతా ఆశీను లయ్యాక శేషావతారం నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ అన్నాడు.

"హవ్వ . . . యుగాలుగా వస్తున్న పురుషజాతి ఆత్మగౌరవానికి ఎంత ఉప్పెన తీసుకువచ్చింది...."

"హుష్" సుబ్బరావ్ మందలించాడు.

"ఏమిట్రా కాకుల మనుకున్నావా ?" శేషావతారానికి కోపం పొంగింది. పొయ్యిమీద పాలకిలాగ.

"అలాగ అనుకున్నా బెంగలేదు వీణ్ణి నమ్ముకుని వెళ్ళినందుకు అమ్మాయిల దగ్గర కోతుల మయ్యాము." నరసింహం వలవల ఏడ్చినంత పని చేశాడు.

"మరే ఒక నాతిముందలి కోతులం .... "

"ఆ పూబోణి కళ్యాణిని అవమానించి తీరాలి" అన్నాడు నరసింహం అవధులు మించని ఆగ్రహంలో.

"నేను ప్రేమించానురా .... " — సుబ్బరావ్ అప్పీలు చేసుకొన్నాడు.

"ఛీ ! ఛీ ! ఆ వేగోణిని ప్రేమించావట. సిగ్గు లేకపోతే సరి చెప్పుకోటానికయినా."

"పోనీ అది నిన్ను ప్రేమించొద్దూ !"

సుబ్బరావ్‌కి శేషావతారం మాటలేమీ వినపడ లేదు. అతని లోకం మరో లోకం.

"కళ్యాణి నన్ను ప్రేమిస్తోందిరా !"

"తెలుస్తోందిలే !"

సుబ్బరావ్ చేతులు రెండూ పైకెత్తి 'శేషూ! నీకంత వేళకోళంగా ఉందేమో కళ్యాణి నేను క్రమంగా శ్రీమతి, శ్రీ లు అయిపోతే నవ్వి పోతారు మీరంతా" అన్నాడు.

శేషావతారం సీరియస్‌గా సుబ్బరావ్ నుదుటి మీద చెయ్యివేసి "ఏరా ! నాన్నా ! విశాఖపట్నానికి టికెట్టు కొననా ?"

"కొనుక్కొండి తీసుకెళ్తాను."

"ఒరేయ్ ! సుబ్బా ! నీకు మతిపోలేదుకదా!"

*   *

సుబ్బరావ్ రోమియో అవతారం అని హాస్టలంతా మారుమ్రోగిపోయింది. కళ్యాణివంటి జడ్జీగారి అమ్మాయి, వ్రతం పడితేనేగాని లభ్యం కాదాని దురాశాభావం వ్యక్తం చేశారు లాబీ వర్గాలవారు. కాఫీ అర్డుల బలగాన్నీ, టిఫినర్డుల బలగాన్నీ ఎంత తగ్గించుకొన్నా, సుబ్బరావ్ లాటి ప్రేమపిపాసికి నలహాలు అందుతూనే ఉన్నాయి. కొందరు కార్యార్థులు సుబ్బారావ్‌ని బుట్టలోవేసుకొనే ఉన్నారు ఒక పెద్ద కవి యౌవ్వనంలోనే సినిమా మార్నింగ్‌షో చూసినంత ఆనందం పొందాడనీ, వ ంరొ క కవి క్షీరసముద్రంలో మసాలాదోసె తిన్నాడనీ చెప్పి, విసుగులోనూ, విరహంలోనూ ప్రేమాంచలాన్ని పట్టుకోమన్నారు సుబ్బరావ్‌ని.

ఇదీ ఓ 'పాయింట్' క్రిందే కన్పించింది అతనికి. అంతా కళ్యాణిని ఏడిపించి, విసిగించి తద్వారా, సత్వరప్రేమఫలాన్ని సుబ్బరావ్‌కి అందజేయా లని నిశ్చయించారు. సుబ్బరావ్ ఆమోదించాడు. నాయకత్వం వహించాడు. ఒక ప్రణాళిక ముసాయిదా సృష్టించారు. దాని ప్రకారం సెక్రటరీ సుబ్బరావ్ బహుబెట్టుగా మసలాలి. సుబ్బరావ్‌కి కథలు వ్రాయటం, హిమాలయా లెక్కటం వంటి పని కాబట్టే టెన్సింగ్‌లాంటి నరసింహం చేత వ్రాయించి కళ్యాణి పేరు పెట్టి పత్రికలకి పంపించటం, తననిగురించి చాల చెడుగా కథలో తన పేరుమీద తన పాత్ర సృష్టించిందని ప్రిన్సిపాల్‌గారితో చెప్పి అపాలజీ పొందటం ఆంధ్ర వారోత్సవాలలో ఆమెని స్టేజి ఎక్కించి ఆమెకి రాని కార్యక్రమాన్ని ఏర్పరచి రసాభాస చేయటం ఎట్‌సెట్రా ....

ఈ చిత్తు కాపీ తయారుచేసేటప్పటికి సుబ్బరావ్ సగందూరం జయించినంత సంబరపడ్డాడు. అతని సూత్రావళి మొదటి లైను— "నాల్గు మూడు పరిచయాలు అధునిక యువప్రేమికులలో ప్రేమ బీజారోపణ చేస్తాయని "

*   *   *

"మీరు నాకు ముందుగా తెలియపరచాల్సింది. ఇప్పుడు వచ్చి చేప్తే ఎట్లా. అంతా కాలేజీనుండి వెళ్లిపోయారు. అయిదున్నర అయిపోయింది. నోటీస్సైనా తగిలించలేదు "లేడీస్ సెక్రటరీ కళ్యాణీ మాటుగా సుబ్బరావ్‌తో అంటుంటే ప్రక్కనే ఉన్న శేషావతారం అడ్డువచ్చి "నోటీస్ తగిలించవలసింది సెక్రటరీ కాదు. సార్జంటు .... " అన్నాడు.

"జవాబు చెప్పవలసింది మీరు కాదు ఆయన" కోపగుంభితకా పిడికిలి బిగించి అంది కళ్యాణి.

శేషావతారానికి మరోమాట అందలేదు.

సుబ్బరావ్ ధైర్యంగా "మీతోకైనా చెప్పాను వస్తే రండి, లేకపోతే లేదు. ఒకరిద్దరి కోసం ఈ 'యూత్ ఫెస్టివల్ సెలక్షన్' ఆగిపోదు కావలిస్తే ఇలా అన్నానని ప్రిన్సిపాల్ గారితో — చెప్పండి. లేదా వైస్ ప్రెసిడెంట్‌తో రిపోర్టు చేయండి. నోటీ సందకపోతే బాధ్యత నాదికాదు" అని మెట్టుదిగి వెళ్లిపోయాడు శేషావతారంతో.

"అబ్బ ! ఎంతపొగరూ .. " కళ్యాణి ప్రక్కనే ఉన్న హేమకి కోపం ఆగక కళ్యాణితో అంది

"సమయం రానీ, చెబ్దాం !"

ప్రిన్సిపాల్‌తో మాట్లాడి హేమతో రూమ్‌కి వెళ్లిపోయింది కళ్యాణి ఎంత చూసినా ప్రిన్సిపాల్ గారు రాకపోవటంతో ఆయన గదికి వెళ్లాడు సుబ్బరావ్.

సుబ్బరావ్‌ని చూసి అన్నారు ఆయన. 'వాట్ సుబ్బరావ్ ! అమ్మాయి లెవరికీ తెలియదట' సెలక్షన్ ఉన్నట్లు. వాళ్ళు నోటీ సందలే దంటున్నారు. రేపటికి మార్పుచేయి సెలక్షన్ "

"నోటీ సందనట్లు నాకు తెలియదండి. సరే ! ఇవాళ్టికి ప్రోగ్రామ్ కాన్సిల్ చేయిస్తానండి"

అన్నాడు సుబ్బరావ్ లోపల లావాలా మసులుతున్న కోపాన్ని దిగమింగుతూ.

*   *   *

"మిస్టర్ సుబ్బరావ్ ! పాఠం వినాలని లేకపోతే బయటకి వెళ్ళిపో. కిటికీగుండా యేటో చూస్తున్న సుబ్బరావ్‌ని మందలించారు ఫిజిక్స్ లెక్చరర్.

సుబ్బరావ్ జవాబు చెప్పలేదు. మాటాడకుండా బయటకి వెళ్ళిపోయాడు. నిరసన సూచకంగా శేషావతారం కూడా సుబ్బరావ్ వెంట నడిచాడు.

"ఎందుకొస్తారో తెలియదు. ఇలాటివాళ్ళు కాలేజీకి" అని లెక్చరర్ పాఠం చెప్పటంలో లీనమవుదా మనుకొన్నాడు.

"షికార్లు కొట్టటానికి" — లేడీ స్టూడెంట్సు వైపునుంచి వచ్చిన మాట అది. అంతా కళ్యాణి కేసి చూసి కిలకిలమన్నారు.

"అలాగే ఉంది" అన్నారు లెక్చరర్ నవ్వుతూ.

చిలవలు పలవలు అల్లి ఈ సంఘటన రిపోర్టు సుబ్బరావ్‌కి అందింది. ఏడుపు వచ్చినంత పని అయింది అతనికి. పైకి మాత్రం డాబుగా

"ఓస్ ఇంతేనా ! దీనికి వెయ్యిరెట్లు పరాభవం మనం చేదాం" అన్నాడు.

"ఆః నిన్న ప్రోగ్రామ్ వాళ్ళు లేకుండా జరిపించలేకపోయావ్ గాని ఇప్పుడు ఇంకోటేదో వెలగబెడ్తాడట. నువ్వు ఉన్నావ్ సెక్రటరీవి. కళ్యాణి చూడు ఎలా కాన్సిల్ చేయించిందో. నువ్వు నడపాలి చేయాల్సిన ప్రోగ్రామ్‌ని.

"కంగారుపడకురా సింహన్నా ! రేపు చూస్తావుగా నా తడాఖా !"

"ఏమో ! నాకేమీ నమ్మకంలేదు" నరసింహం నిస్పృహయత వెలిబుచ్చిన నిశ్వసనం అది.

"ఒరేయి .... శకునపక్షీ"—శేషావతారం నరసింహంమీద యుద్ధానికి వెళ్ళాడు.

"ఏరా తైర్‌కుక్షీ"

"ఏమిట్రా పేలావ్ !"

"ముందలి నోర్మూయించండి అవతారం గారూ ?"

"ఉష్ ఉండండ్రా ! రేపు కళ్యాణిని ఎట్లా చిన్నబుచ్చాలో ఆలోచించరేం ? ఎప్పుడు చూసినా కుమ్ములాడుకోటానికి చూస్తారేం ? ఒరేయ్! నరసింహం ! కళ్యాణికి డాన్సు చేయటం వచ్చా."

"ఏమో నాకేం తెలుసూ ? ప్రేమించినవాడివీ, పెళ్ళి చేసుకొనే ప్రమాణం చేసినవాడివీ నీకే తెలియందే ? .... " అన్నాడు నరసింహం.

"బాబూ సింహన్నా !"

"ఆ అమ్మాయి పర్సనల్ సెక్రటరీ నను కున్నావా ?"

"నరసింహం ! నాకు కోపం తెప్పిస్తున్నావ్ ?"

"లేదు గురూ ! సారీ .... ఆ ఎన్. సి. సి. నడకకత్తెకీ, నాట్యానికీనా, ... భలేవాడివే. గార్దభకంఠి ఆ కళ్యాణికి 'తళాంగు ధక ధకతోం' కూడా రావాలీ..."

"చంపకురా. ఇంతకీ ఆమెకి డ్యాన్సు వచ్చా? రాదా ?"

"రా .... దు."

"అలా చెప్పు" అని సుబ్బరావ్ సంతృప్తిచెందాడు.

క్రొత్తగా చేరినవాళ్ళకి స్వాగతంచెబుతూ సీనియర్ విద్యార్థుల ప్రసంగాలు క్రొత్తవాళ్ళ పాత జవాబులూ, అయిన తర్వాత రెండు మూడు 'బృంద గానాలు' అయ్యాక సుబ్బరావ్ మైక్ వద్దకు వచ్చి.

"ప్రచురించిన కార్యక్రమానికి ముందుగా ఒక ప్రత్యేకకార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాం. కుమారి వి. కళ్యాణి సెకండ్. బి. యస్. సి. నృత్యం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముందుగా ఆవిడకైనా తెలియపరచలేకపోయినందుకు చింతిస్తున్నాం. తగిన హంగులు లేకపోయినా ప్రేక్షకులు మరొకలా భావించరనుకొంటాము. కుమారి కళ్యాణి సెకండ్ బి. యస్. సి' అని సుబ్బరావ్ కళ్యాణిని ఆహ్వానిస్తున్నట్లు ఆ లేడీస్ వైపు చూశాడు.

కాని కళ్యాణి స్టేజికి వెనకాల ఉన్న గ్రీన్ రూమ్‌లోంచి నాట్యదుస్తులలో అలంకరించుకొని అప్సరసలా స్టేజీమీద అవతరించింది. ప్రేక్షకుల హర్షధ్వానాల ఉక్కిరిబిక్కిరిలో తననే మరచి నాట్యం చేయసాగింది. మణిపురి, కథాకళి నృత్యరీతులు రెండిటిని మచ్చుతునకలుగా ప్రదర్శించింది. శివతాండవనృత్యభంగిమల్ని కూచిపూడి విధానంలో చూపించి అందరి మన్ననల్ని అందుకుంది. షుమారు అరగంటసేపు ప్రదర్శన యిచ్చి అందరిచేత సెభాశ్ అనిపించుకొంది.

నృత్యం అయ్యాక ఆమె మామూలు దుస్తులతో స్టేజిమీదకు వచ్చింది.

"ముందు నేను నృత్యం చేస్తానని తెలియపరచలేక పోయినా కొన్ని గంటల క్రితం అడిగిన వెంటనే అంగీకరించిన ఫైన్ ఆర్ట్సు వైస్ ప్రెసిడెంటు గారికి, తెలిసో, తెలియకో అప్పటికప్పుడు ప్రకటించిన సెక్రటరీకి, మీకు కృతజ్ఞురాల్ని" అని ఒక్క గుక్కలో కృతజ్ఞత వ్యక్తం చేసింది కళ్యాణి.

దూరంగా ఇందాకటినుంచి నృత్యాన్ని తిలకిస్తున్న సుబ్బరావ్ మిత్రబృందానికి తెలివి తప్పబోయి ఎందుకులే అని వూరుకుంది. నరసింహం ఆ దరిదాపుల్లో మళ్ళీ కన్పించలేదు. కళ్యాణి నృత్యవిశారద అని ఎవరూ అనుకోలేదు. వేసిన ప్లానంతా కుక్కలు ఈడ్చిన విస్తరి అయింది. ఇప్పటికి సుబ్బరావ్ రెండుసార్లు పేడి మార్కు మొహం వేయాల్సి వచ్చింది. కళ్యాణితో వీడు నెగ్గగలడా అని అణుమాత్రపు అనుమానం వేసింది శేషావతారానికి.

గ్రీన్‌రూమ్‌లో సుబ్బరావ్ కళ్యాణిని అభినందిస్తూ "కంగ్రాచ్యులేషన్స్ కంటే థాంక్సు ముందటి చెప్పనీయండి. నేను ఎనౌన్స్ చేసేముందర నరసింహం చెప్పాడు మీరు నృత్యం చాలా బాగా చేస్తారని. అంతే. వెంటనే ఆహ్వానించాను. చూసి ఆనందిద్దామని" అన్నాడు. గ్రీన్ రూమంతా మైకుల తోటి, స్పీకర్లతోటి గజిబిజిగా ఉంది.

"పోన్లెండి. కాకతాళీయంగా వైస్ ప్రెసిడెంటు గారి ఆమోదం కూడా పొందాను" అంది కళ్యాణి.

"ఆయనా నాకు చెప్పలేదు. ఈ ప్రోగ్రామ్స్ అన్నీ కండక్ట్ చేయమని ఆయన డ్రామా డ్రెస్సింగ్ హాలులోకి వెళ్ళారు" అన్నాడు సుబ్బరావ్ ఓ మైకు మీద చేయి వేస్తూ.

"మరయితే ఎలా ఎనౌన్సు చేస్తారు ? ఒకవేళ నేను రానంటే" గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూ అడిగింది కళ్యాణి, సుబ్బరావ్‌ని కనిపెడుతూ.

"చాల ఇన్‌సల్టుగా ఉంటుంది."

"ఎవరికీ"

"నాకే"

"పోన్లెండి. ఆ పరువులాటి దేదో పోలేదుకదా ..."

"లేదులెండి."

"ఇకనైనా భద్రంగా ఉంచుకోండి. డామేజీ జరక్కుండా...."

"కళ్యాణి ! .... " — ఆ పిలుపు వెనక ఎన్నో మైళ్ళ ఆవేదన ఉంది అనురాగపు అంబరం ఉంది. హెయిర్‌డ్రెస్ చేసుకుంటూ జడ ముందుకు వేసుకుని అల్లుకుంటూన్న కళ్యాణిని అద్దంలో చూస్తూ అన్నాడు సుబ్బరావ్.

ఒకగుమాస్తా ఒక గంట ఆలస్యంగా ఆఫీసుకు వచ్చాడు. అతని తలకు కట్టుఉంది. దుస్తులు అక్కడక్కడా తడిసి ఉన్నాయి.

"ఏం ఇంత ఆలస్యం" అని అడిగాడు మేనేజరు.

"మేడమీదనుంచి కిందకు పడిపోయానండి" అన్నాడు. గుమాస్తా బిక్కు బిక్కుమంటూ "దానికి గంట టైమ్ పట్టిందా" అన్నాడు మేనేజర్ కోపంగా.

వి. సీతారామయ్యశర్మ (బందరు)

ప్రేమ సితారా

"ఊఁ....." సితారాలా మ్రోగింది కలకంఠి.

ప్రేమగిటారు అనుకొన్నాడు అతను. తంత్రులు మీటబోయాడు.

ఆమె భుజంమీద సుబ్బరావ్ చెయ్యి ఆమె జవాబియ్యలేదు. ఆమె ఇంకా కేశాగ్రాల్ని అల్లుకుంటూనే ఉంది.

ఆమె అతని చెయ్యి విసిరికొట్టింది. సుబ్బరావ్ అదిరిపడ్డాడు.

"ఏయ్ మిస్టర్ రావ్ ! ఏమిటీ పిచ్చివేషాలు. ఇది గ్రీన్‌రూమ్ అనుకొన్నారా ? ప్రణయమందిరం అనుకున్నారా ? ఏదో సెక్రటరీకదా అని లోనికి రానిస్తే తాహతుకు మించినే వాగుడు ఛీ .... ఛీ .... గెటవుట్ ...."

సుబ్బరావ్ రెండంగలలో బయటికి వచ్చేశాడు. వెళ్లిపోతూవుంటే "మీ ఫైల్! మళ్లీ దీనికోసం తయారవుతారు" అంటూ ఫైలు అందించింది కళ్యాణి

సుబ్బరావ్‌లో రెండు అగ్నిపర్వతాలు ఒక్కసారిగా భళ్ళుమన్నాయి. జాయింటు సెక్రటరీకి పని అంతా అప్పచెప్పి హాస్టల్లో తన రూమ్‌కి వచ్చి పడుకున్నాడు.

గ్రీన్‌రూమ్ తలుపు దగ్గర పహరా ఇస్తూన్న శేషావతారం లోపల జరిగిన రసాభాసకి తోక ముడిచాడు. ప్రక్క గదిలోంచి వీళ్ల ప్రణయఘట్టం టేప్ రికార్డు చేస్తున్న నరసింహం టేపు జేబులో పెట్టుకొని పలాయనం చిత్తగించాడు.

మిత్రులంతా నరసింహం అధ్యక్షతన జరిగిన రహస్య సంతాపసభలో టేప్‌రికార్డు చెప్పిన సంగతి విన్నారు. కిమ్మనకుండా మిగతా రోజులు దొర్లించడానికి నిశ్చయించుకొన్నారు. సుబ్బరావ్ ఇప్పుడు ఎవరితోటి కలివిడిగా తిరగటంలేదు. మునుపటి సినీమాలు, సర్దాలూ లేవు. హుషారైనా బాతాఖానీలూ, విందులూ పూర్తిగా లేవు. ఎవడి మానాన వాడు మెస్‌కి వెళ్లి భోంచేసి రావటమే జరుగుతోంది.

ఈ సంఘటన సుబ్బరావ్‌ని పుస్తకాల పురుగుగా మార్చివేసింది ఇప్పుడు పుస్తకం తప్ప మరొకటి ముట్టడు. టెన్నిస్‌కి కూడా వెళ్లటం లేదు. ఏకైక పుత్రుడు కావటంవల్ల డబ్బుకీ, గారాబానికీ ఇబ్బంది ఉండేదిలేదు. చదువుమీద అశ్రద్ధ మూలాన సగటు విద్యార్థిలా ఉండేవాడు. ఉన్న తెలివితేటలకి పరిశ్రమ కూడా తోడయిందేమో. సుబ్బరావ్‌కి ఫస్టు మార్కులు వచ్చేవి. శేషావతారంతోనైనా ఇదివరకంతటి చనువుగా మాట్లాడడు.

సంక్రాంతి సెలవ లయిన తర్వాత కాలేజి మళ్లా తెరిచారు. సుబ్బరావ్ తమ స్వంత వూరు వెళ్లి వచ్చాక కొంత తేరుకున్నాడు. కళ్యాణి హాస్టల్ లోనే ఉండిపోయింది. ఆమెకి కలకత్తాలో కన్నా ఇక్కడే బావుంది. స్నేహితులూ, కబుర్లూ. సుబ్బరావ్‌దీ ఆమెదీ కలకత్తాయే. అదే పరిచయంవల్ల ఇదివరకు ఒకరితో ఒకరు మాట్లాడుకొనేవారు. ఇప్పుడదీ లేదు.

*　　　*　　　*

సుబ్బరావ్ కథ వ్రాశాడన్న సంగతి కాలేజీ అంతా మారుమ్రోగి పోయింది. ఎప్పటికిలాగ టీపార్టీ అందుకుందామనే మిత్రులూ, వాళ్లూ, అతని దగ్గరికి వెళ్లటానికి భయపడ్డారు కానీ,

"కంగ్రాచ్యులేషన్స్ సుబ్బరావ్ !" అనేసరికి,

సుబ్బరావ్ "ఏమిటీ ?" అన్నాడు నవ్వుతూ.

"భలే వ్రాశావ్‌లే ! కళ్యాణి పొగరు ఈ దెబ్బతో హరీ మంటుంది. మళ్లీ హేమలతా, సరోజినీ, లీలావతి ఎవ్వరూ తలెత్తుకోలేరు. ఏమీ ఎరగనట్లు నటిస్తూ గట్టిపనే చేశావ్."

"అసలు .... నేనేమీ ...."

"వ్రాయలేదంటావ్ ! అంతేనా ? .... భలేవాడివే. చూడు పత్రిక"—శేషావతారం పత్రిక తీసి కథ చూపిస్తూ అన్నాడు. సుబ్బరావ్ నవ్వుతూ నిష్క్రమించాడు.

*　　　*　　　*

క్లాసులో ఉండగా ప్రిన్సిపాల్‌గారు రమ్మన మన్నారంటూ కబురు వస్తే సుబ్బరావ్ ఆయన గదికి వెళ్లాడు.

మిస్టర్ సుబ్బరావ్ ! నువ్వు చాలా పెద్ద మనిషి వనుకున్నాను. కాని ఇలాటి మేనర్‌లెస్ బ్రూట్‌వి అనుకోలేదు."

సుబ్బరావ్ ఏమీ టన్నట్లు చూశాడు.

"ఈమె ఎవరో తెలుసా !"

"......" సుబ్బరావ్ కళ్యాణి వైపు చూశాడు.

"హైకోర్టు జడ్జీగా రమ్మాయి. నీలాగే చదువుకోటానికి వచ్చింది."

"ఇంతకీ మీరనే దేమిటో చెప్పండిసార్ ...."

"ఉన్నత కుటుంబాలకి చెందినవాళ్ళని నీ యిష్టం వచ్చినట్లు రచ్చకీడ్వటం చాల సిగ్గుచేటు. నువ్వు ఈ కాలేజీ విద్యార్థివని అనుకోవటం కూడ అసహ్యంగా ఉంది.

"ఏమిటి మీరు మాట్లాడుతున్నది."

"ఈ పత్రికలో కథ వ్రాసింది నువ్వేనా !"

"నేనేం కథ వ్రాయలేదుసార్"

"దొంగ, దొంగతనం ఒప్పుకోవటం నే నెరగను. కళ్యాణి అని పేరుపెట్టి ఆమెని ఎందుకు పత్రికల్లోకి ఎక్కించావు. దీనిలోని సంఘటనలన్నీ ఈమెకి సరిపోయేటట్టు నీవు కాకపోతే మరెవరు వ్రాస్తారు — రచయితపేరు సుబ్బరావ్" అని ఉంది. నువ్వు సుబ్బరావ్‌వి కాదా ?"

"నేను వ్రాయలేదని మాత్రం చెప్పగలను. ఈ పరిస్థితుల్లో నేనేం చెప్పిన మీరు వినటం లేదు."

అసలు దేనికోసం చేశావు ఈపని. డబ్బుకోసమా. నీకు కప్పెట్టేనంత ఆస్తి ఉంది. పేరు

కోసమా ? అయినా మరొకర్ని, నీ స్వలాభం కోసం, రచ్చ కీడ్వటానికి హక్కులేదు. ఆమెకి క్షమాపణ పత్రం వ్రాసి యియ్యి ......"

"నేను చేయని తప్పుకు శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదు."

"మిస్టర్ సుబ్బరావ్ ! పర్యవసానం బాగుండదు అపాలజీ వ్రాసి యియ్యి."

ఏదెట్లా ఉన్నా నేను చేయని తప్పుకి శిక్షించమని ఏ శాస్త్రమూ చెప్పదు. అలా చేయటంలో నేను తప్పు చేసినట్లు అవుతుంది. మీ ఆజ్ఞ పాలించనన్నందుకు క్షమించండి" — సుబ్బరావ్ వెనక్కి తిరిగి వెళ్లిపోబోయాడు.

"ఆగు ! ఇంత చిన్న విషయానికి బ్రహ్మాస్త్రం ఉపయోగించ దలచుకోలేదు. నిన్ను కాలేజీనుంచి పంపించగలను. అయినా అలా చేయటం నాకిష్టం లేదు. నెలరోజులు పరీక్షలున్న ఈ సమయంలో ఏ కాలేజీలోనూ నిన్ను చేర్చుకోరు."

" ...."— సుబ్బారావ్ మాట్లాడలేదు.

"కళ్యాణి, సాయంత్రంలోపున అపాలజీ యిస్తే పుచ్చుకో. రేపు నాకు చూపించు. ఇక మీ రిద్దరూ వెళ్లండి."

ఎవరో కథ వ్రాసి సుబ్బరావ్ పేరు పెట్టారని సుబ్బరావ్ క్షమాపణ వ్రాసియివ్వాలన్నారన్న వార్త కాలేజీ అంతటా పాక్కిపోయింది. క్షమాభిక్ష కోరుకుంటూ ఉత్తరం వ్రాసి మొహం చెల్లక వంట్లో బాగులేదన్న మిషమీద ఇంటికి వెళ్లిపోయాడన్న సంగతి హాస్టల్‌కి మాత్రం తెలిసింది.

*   *   *

"ఎపాలజీ ఇచ్చాడా !"—సుబ్బరావ్ వ్రాసి యిచ్చిన ఎపాలజీ చూసి కళ్యాణితో ఈమాటలు అని ప్రిన్సిపాల్ తమ ఫైల్‌లో ఖుద్ర దూర్చారు.

"వస్తామండి .... థ్యాంక్యూసార్' — కళ్యాణి, హేమ కలసి ప్రిన్సిపాల్ రూమ్ నుండి బయటపడి వెయిటింగ్‌రూమ్ చేరుకున్నారు. మిగతా ఫ్రెండ్స్ దగ్గిర నవ్వాపుకోలేకపోయింది కళ్యాణి తను చేసిన ఘనకార్యానికి. హేమ మాత్రం చిరునవ్వు నవ్వుతూ దూరంగా నిలుచుంది.

"లేకపోతే మనకే వేదామనుకున్నాడు లోకరా..."

—మధ్య మధ్య నవ్వుల్లో కళ్యాణి మాటలు చెల్లాచెదరయ్యాయి.

"బలే అణిచావులే. పెద్ద ఫోజులరాయుడు...." లీలావతికి సుబ్బరావ్ అంటే అంత అయిష్టతే.

—ఈ మధ్య నమ్రత చూపిస్తున్నాడు. ఇది వరకు మగీనూ.

అసలు నేను పంపేటప్పుడు ఈ కథ అచ్చు వేసుకుంటా డనుకోలేదు. అనుమానపడతాడేమోనని భయపడ్డాను. చల్లగా వేసుకున్నాడు. మనం సెక్రటరీకి మెల్లగా బుద్ధిచెప్పాం." — కళ్యాణి సొంత డబ్బా తనే వాయించుకోవటం మొదలెట్టింది.

"అయితే .... ఆ ఎడిటర్ పంపించే పారితోషికం వరకో ఎవరికి వెళ్తాయి ?"

"పోనివే, ఆ వెధవడబ్బు కెవడేడిశాడూ !"

అంతటితో ఆ ప్రస్తావన ఆగిపోయింది. బెల్ అయిన తర్వాత క్లాసులకి వెళ్లిపోయారు అంతా. ఏకాంత సమయంలో కళ్యాణి నడిగింది హేమ. "కళ్యాణి ! అతను నిజంగా బాధపడుతున్నాడేమో !"

"అబ్బ ఏమి లాలనే మాతల్లి .... అంత తల పొగరు ఆసామీకి బాధంటే డిఫినిషన్ తెలుసా ?"

"ఇలాటి విషయాలు సీరియస్‌గా తీసుకోవాలి కళ్యాణి. అపాలజీ కూడా నువ్వే ఫోర్జరీ చేయటం తప్పేమో !"

"తప్పా, ఒప్పా ఏమిటే పిచ్చిదానా ! అతను అపాలజీ తనది కాదంటూ ఉత్తరం ఏమీ వ్రాయడు. కథ నేను వ్రాసిందే అన్న రుజువు లేదు. అతని అడ్రస్సే పంపానుకదా పత్రికకి."

"తప్పు ఒప్పుల మధ్యన మానవత్వం బోధించే నగ్నసత్యం ఇదికాదు కళ్యాణి !"

"నగ్నసత్యం, నైలాన్ సత్యం ఇదికాదు ప్రపంచంలో కావలసినవి. ప్రపంచకం ఇది హేమా !— మోసం అంటే దగా అటే ప్రపంచం — మళ్లీ సైకిల్ పూర్తవుతుంది."

"అతను నిన్నుగురించి మరచిపోతున్నప్పుడు నువ్వు మానుతున్న కురుపుని రేపావు."

"చ ! వూరుకో ! సర్దాకోసం చేసినవాటిని సర్దాగానే చూడాలి మరీ అంత మైదా చేయకూడదు."

"నీసర్దా ఒకళ్ల ఖర్చుమీద, హానిమీదా కాదు పొందవలసింది."

"అబ్బ, అపుదూ !"

సుబ్బరావ్ పరీక్షలు మొదలెట్టిన రోజునే వచ్చాడు. ఆఖరు అయిన మర్నాడు వెళ్లిపోయాడు. మిగత స్నేహితులంతా రెండ్రోజులుండి వెళ్లమన్నారు. కాని సుబ్బారావ్ నవ్వుతూనే ఒప్పుకోలేదు. కళ్యాణికి ఇంటినుంచి తొందరగా రమ్మనమని టెలిగ్రాం అందటంతోటే ఆవేళ బయలుదేరింది.

వీడ్కోలు యివ్వటానికి లేడీస్ హాస్టల్ వాళ్లంతా స్టేషన్‌కి వెళ్లారు. హేమమాత్రం హుషారుగా ఉండకపోవటం చూసి అంది కళ్యాణి.

"హేమా ! ఇన్నాళ్ళ కలసిఉన్నా నన్నర్థం చేసుకున్నది......."

"అట్లా అనకు కళ్యాణి! నువ్వెప్పుడూ కళ్యాణివే! నేనర్థం చేసుకున్నదీ అదే. అయితే ఇంత నిరాదరంగా ఉండే నిన్ను చూస్తే నీకు చెప్పలేని తీయని బాధ ఉండటం సంభవమేనా అనిపిస్తుంది."

హేమ చేతి గాజుల్ని సవరిస్తూ కళ్యాణి మాట్లాడలేదు.

"నాకు ఇప్పుడున్నంత హృదయభారం మరెప్పుడూ లేదు...." అంది హేమ.

*   *   *   *

సెలవుల్లో వచ్చిన రెండు శుభలేఖల్నీ చూసుకొని మిత్రులంతా తమ తమ ప్రదేశాలనుండి పెళ్లికి బయల్దేరారు జడ్జిగారి వూరికి. ★

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

పేర్లు చెప్పి, ఇవి కూడా 'వెంటవెళ్లాయి' అంటారు.

ఆంగ్ల భాషా పత్రికలలో ఒకవర్గం ఒక విధమైన సహాయ నిరాకరణ దృక్పథం ప్రదర్శిస్తోంది. భారతప్రభుత్వం అకాలీలకు నిర్నిబంధంగా లొంగిపోయిందనీ, ఇప్పుడు అకాలీలదే పైచెయ్యిగా ఉన్నదనీ ఈ పత్రికలు చెబుతున్నాయి

ఇంతకుమునుపే చెప్పినట్లు ఇది ప్రజాస్వామ్యానికే పరీక్షా సమయం. ప్రఖ్యాత బ్రిటిష్ రచయిత ఒకరు ఇటీవల ఒక సందర్భంలో ఇలా వ్రాశారు. "కేవలం వోట్లు అధికంగా వచ్చినందువల్లగాని, లేక కార్మిక సంఘాల సంఖ్య పెరిగినందువల్లగాని నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని భావించరాదు. ఇందుకు ప్రజాస్వామిక దృక్పథం సృష్టించటం అవసరం. సుందరసృష్టికి, జీవిత సార్థక్యం సాధించేందుకు కొద్దిమంది చేసే కృషికి ఈ దృక్పథం లక్షలాది జనుల అంగీకారం, ఉత్సాహం లభింపజేస్తుంది. హిందువులకు ప్రజాస్వామ్య దృక్పథం ఉన్నదా అని ప్రశ్నించుకున్నట్టే, సిక్కులవిషయంలో కూడా ఆ ప్రశ్న వేసుకుంటే, ఈ ఉభయవర్గాలకు బహుశ: అలాంటి దృక్పథమే లేదని సమాధానం రావచ్చు.

ఇప్పుడు మాస్టర్ తారాసింగ్ పంజాబీసుబా కోసం నిరశనవ్రతం సాగిస్తున్నారు. రేపిది ఆయన ప్రధానమంత్రి పదవికోసం చేయవచ్చు! ఏ ప్రధానో, రాష్ట్రపతిగానో చేయకపోతే ఆయన మరణించవచ్చని ఆయనకు ఆయనకేమిటి ఏ పుల్లయ్యకైనా తెలుస్తుంది. ఇక తారాసింగుకు మిగిలిన మార్గమేమిటయ్యా మధ్యవర్తిత్వం అంటే వేలాది ప్రజల భవితవ్యం వోదారినపోయే దానయ్య నిర్ణయానికి వదిలివేయటమన్నమాట. ఒకవేళ పంజాబీసుభాపై మధ్యవర్తిత్వం ఆమోదిస్తే, కాశ్మీరును కూడా మధ్యవర్తిత్వానికి ఒప్పుకోకతప్పదు. కాశ్మీరుపై మధ్యవర్తిని ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ కొన్నేళ్ళుగా గోల పెడుతున్నది. భారతప్రభుత్వం తారాసింగ్ కోరికను ఒప్పుకుంటే కాశ్మీరుకు కూడ ఒప్పుకోటం తప్ప గత్యంతరంలేదు.

మాస్టర్‌జీతో ఒక బ్రిటిష్ పత్రికా రచయిత చేసిన ఇంటర్వ్యూ భారతదేశంలో ప్రకటించలేదు. ఈ ఇంటర్వ్యూలో మాస్టర్ తారాసింగ్ సిక్కులఆశలన్నీ బ్రిటన్‌మీద పెట్టుకున్నట్లు వెల్లడించారు. సిక్కుల సమస్య ఐక్యరాజ్యసమితికి తీసుకుపోవలసిందిగా కూడా అర్థించారు. మన ప్రధానమంత్రి న్యూఢిల్లీకి తిరిగి వచ్చింతర్వాత కూడా పార్లమెంటులో తాము ప్రకటించిన దానికే బద్ధులై వున్నందువల్ల మాస్టర్ తారాసింగ్‌కు నిరశనవ్రత విరమణం వినాగత్యంతరంలేదు. అసలాయన ఈ పాటికే ఆపని చేసివుండాల్సింది, ఏదో ప్రతిష్ఠకోసం ప్రాకులాడుతున్నాడుగాని.

ఎగుమతుల సలహా సంఘం సమావేశాలు ఇటీవల జరిగాయి. ఎగుమతులు ఎక్కువ చేయటాన్ని గూర్చి అందులో చర్చ జరిగింది. ఇంతకూ భారతదేశపు ముఖ్య ఎగుమతి వస్తువుల అవర్జాపట్టీ ఎంత వున్నట్లుటా? భారత ప్రభుత్వం అనుసరించిన కార్మిక విధానం వల్లనే మన వస్త్రాల ఎగుమతులు, మాంగనీస్ ఖనిజం ఎగుమతులు దెబ్బతిన్నాయి, శ్రీ టి. టి. కృష్ణమాచారి వాణిజ్య మంత్రిగా ఉన్నప్పుడు ఈ విధానాన్ని ప్రతిఘటించినా ప్రయోజనం లేక పోయింది. శ్రీ గుల్జారీలాల్ నందాకు ప్రీతిపాత్రమైన అంబరుచర్ఖా పథకం జవుళి పరిశ్రమను ఆధునికం చేయడానికి అడ్డుగా నిల్చింది. జవుళి పరిశ్రమను ఆధునికం చేయాలని శ్రీ కృష్ణమాచారి నిర్దాక్షిణ్యంగా సంకల్పించినప్పుడు ఆఖరికి కమ్యూనిస్టులు కూడా ఆయన్ని హేళన చేశారు.

ఇక తోళ్ళు, చర్మాల గూర్చి చూద్దాం ఒకనాడు ఎంతో పచ్చ పచ్చగావున్న ఈ పరిశ్రమను అంతమొందించేందుకు సేఠ్ గోవిందాస్ హిందు మతతత్త్వవాదులతో చేతులు కలిపారు. కాని ఈ రోజున అటు పంటకు, ఇటు ప్రజకు ప్రమాదం కలిగిస్తూ యథేచ్ఛగా తిరిగే పశువుల సంఖ్య ఎక్కువైంది. అంతేగాక తోళ్ళపరిశ్రమ అవసరాలకు తోళ్ళు ధారాళంగా దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది


భారతీయుల ఆశాజ్యోతి అయిన ప్రధాని రెండు పర్యాయాలు లోక్‌సభకు పోటీ చేయవలసివచ్చింది. అందుక్కారణం ఆయననుసరించిన వైదేశిక, రాజకీయ, ఆర్థిక విధానాలు గాక, దేశవ్యాప్తంగా గోవధ నిషేధించకపోవటమే. న్యూఢిల్లీ అశోక్ హోటల్‌లో గొడ్డు మాంసం వినియోగాన్ని నిషేధించటం జరిగిందని ఇటీవల ప్రధాన మంత్రి బయటపెట్టారు.

ఎగుమతుల అభివృద్ధి ఉద్యమంలో కేంద్రవాణిజ్య శాఖ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించింది. 1961—62 ఎగుమతుల పథకం రూపొందించటంలో జరిగిందల్లా ప్రత్యక్షంగానో పరోక్షంగానో, ఎగుమతులకు సబ్సిడీలు ఇవ్వమని పన్ను చెల్లింపుదారుని అడగటమే. ఈ పథకాన్ని చర్చించిన మంత్రి మండలి, డివిడెండ్లు, వేతనాలు ఒక స్థాయికి మించకుండా స్తంభింప చేయటం మినహా అన్ని సమస్యలను చర్చించింది.

ఎగుమతి అభివృద్ధి ప్రతినిధి వర్గాలు సాధించిన విజయాలను నేను చాలాసార్లు ప్రస్తావించటం జరిగింది. ప్రాణాన్ని కాపాడే మందుల దిగుమతులను విదేశీ మారకం రక్షించుకునేందుకుగాను నిషేధించి, స్త్రీలు పావలు ఎక్కువగా వుండే 'కుంభమేళా'లాంటి ప్రతినిధి వర్గాలను ఎగుమతుల అభివృద్ధికిగాను విదేశ పర్యటనలకు అనుమతిస్తున్నారు. ఎగుమతులు మాత్రం క్షీణించినా వాణిజ్య శాఖమాత్రం తమ ప్రశంసనీయ విధానాన్ని ఇంకా కొనసాగించాలని వాదిస్తోంది.

విదేశాలలో వాణిజ్య సంస్థలపై చాలా ధనాన్ని వెచ్చించటం జరిగింది. భారతదేశ ఎగుమతి వాణిజ్యం పెంపుదలకు గాను మూడేళ్ళ క్రితం తయారైన ప్రచురణలను ఒకానొక అంతర్జాతీయ కేంద్రంలో నేను చూడటం జరిగింది. విదేశీ వాణిజ్య ప్రతినిధి వర్గాల నివేదికలలో నూతనాంశములేవన్నా వున్నాయో, లేవో పరిశీలించేందుకుగాను ప్రణాళికా సంఘంవారి అంచనాల భాగంవారిని కోరితే చాలా కొత్త విషయాలు బయటపడతై. ★

గళ్లనుడికట్టు-72



అడ్డం


1. తియ్యనిదే.
3. ఇంద్రజాలమా ?
5. కప్పమైన ఒక చక్రవర్తి
6. తిరిగేవాటిలో ఒకటి.
8. రాబడికాదు గాని విద్యకు సంబంధించినది.
9. లేడి తనను చూసుకుని సుకుమారమనుకొనినది.
11. అటునుంచి గోవు.
13. అతిజివ్వా !
16. కుమారునిలో ప్రతి.
17. పప్పు దినుసులలో ఒకటి.
19. తదియవంటిదా ?
21. ఆ! తినమనే ఆజ్ఞ !
24. అసలు కనిపించనిదే కోపం ఏమిటి ?
26. నేతాజీపేరు.
27. వండిట్నే !
30 బియ్యానికి సంబంధించినది తిరగవేసి చూడండి.
32 ఈయుదియమిశ్రితమైన హంస ! (ముని కూడ!)
34. వాగము.
35. లలిత — (అటునుంచి)
37. కారా !
38. తిరుగుముఖం, త్వరగా.
39 ప్రకాశమా ? బిళుకు ముందరిదా ?

నిలువు

1. వణుకు పుట్టించును.
2. 6 అడ్డం కూడా ఇదే ఒక విధంగా చూస్తే.
3. బండి చక్రం ఏర్పరచేది.
4. తలక్రిందులయిన మృగము,
5. తేలికకాదు.
7. గలాభా
8. బహిః ప్రదేశము
10. తప్పరు, ఒత్తు తీసేస్తే అతిశయించు.
12. అవి.
13. బలాక.
14. సరమా ?
15. రచయిత !
16. నిజముకానిది. ఇంద్రజాల విద్యకు సంబంధించినది.
18. —భయాన !
20. పీటిని చూడకూడదంటారుకాని అన్నివైపులా ఇవేకదా !
21. ముక్కలలో మొదటిది. రాజాని మించినది.
22. 16 అడ్డం తలక్రిందులుగా.
23. అవుననగా పుష్పమేది ?
24. అచ్చయిన పత్రికలలో ఒక బుడి
25. ఏనుగు.
26. వృక్ష భాగములలో ఒకటి.
28. 30 అడ్డం జాతికి చెందినది.
29. శుభసూచకమైన ఒక వారంపేరు. . . : : :
31. ఒక బంగారు నాణెము.
33. పరిమితిలో కొంది.
34. ప్రవహించు.
36. మరకతములోని కథ ఏమిటి ?
37. పత్రము.

★

71-వ గళ్లనుడికట్టుకు జవాబు



పెద్దమనిషి:-(కారులో) నాకు కొద్దిగా చోటు ఇవ్వండి. నేనూ మగవాడినే!

మరియొక కంఠం:-అందుకునే చోటు లేదు. ఆడవారికైతే ముందే ఇచ్చే ఉందుము.

వై. సత్యనారాయణమూర్తి
(రాజమండ్రి)

హాస్య ప్రభలు

రెండూ చెయ్యలేవు

రామం:- ఒరేయ్ కృష్ణమూర్తీ ఓ సలహా కావాలిరా

కృష్ణమూర్తి:- ఏమిట్రోయ్?

రామం:-నేను అందం ధనం వున్న అమ్మాయిని పెళ్లాడనా లేకపోతే విద్యా సంస్కారం వున్న అమ్మాయిని పెళ్లాడనా?

కృష్ణమూర్తి:- నువ్వలాంటి అమ్మాయిలని ఎప్పుడూ పెళ్లాడలేవురా!

రామం :- ఏంరా అలా అంటావ్?

కృష్ణమూర్తి:- అందం ధనం వున్న అమ్మాయికి నీకంటే మంచి మొగుడే దొరుకుతాడు. విద్యా సంస్కారం వున్న అమ్మాయ్ నీవంక అసలు చూడనే చూడదు కాబట్టి!

'బి. రాధి' (విశాఖపట్నం)

నవ్వండిరా

మేము కొత్తగా కాలేజీలో చేరిన రోజుల్లో మాకు ఇంగ్లీషుకు ఒక కొత్త లెక్చరరు వచ్చారు. పాఠము చెప్పడం ప్రారంభిస్తూ ఈ పాఠములోని సందర్భాలు పైకి ఒక అర్థం కలిగి, అంతరార్థం కూడా కలిగి నవ్వు పుట్టిస్తాయని చెప్పారు. ఇక ఆయన పాఠము చెపుతూ ఒక సందర్భాన్ని చెప్పినవ్వటం ప్రారంభించారు. అక్కడ సందర్భములోని అర్థము తెలియక మేము నవ్వకుండా ఊరుకున్నాము. ఇంతలో వెనకవైపునుంచి ఒకవిద్యార్థి "నవ్వండిరా" అన్నాడు. దానితో ఆయన చెప్పినదానికి కాక, వీడు అన్నదానికి లెక్చరరు తప్ప అంతా గొల్లుమన్నారు.

కె. ప్రసాద్ (హైదరాబాదు)

ఎన్. జీ. వో క్లినిక్

మావూరు పెద్దాసుపత్రిలో ఈమధ్య కొత్తగాపెట్టిన ఎన్. జి. వో క్లినిక్ లోనికి నేను మాకో క్లార్కు వెళ్లాము. అక్కడ అందర్నీ క్యూలో కూర్చుండ పెట్టి ఒక్కొక్కర్ని పిలుస్తున్నారు. కె. రామలక్ష్మి అని పిలవగానే ఒక నడివయస్కుడు దిగ్గున లేచి లోపలికెళ్లాడు. ఆయన్నిచూచి మేమంతా నవ్వు ఆపుకోలేని స్థితి కొచ్చే టప్పటికి ఆయన మెల్లగా తనభార్యకు మందు నిమిత్తం వచ్చానని చెప్పాడు.

సి. హెచ్. సన్యాసయ్యశర్మ(విశాఖపట్నం)

*   *   *

ఒక డాక్టరు, ప్లీడరు, మతగురువు ప్రయాణిస్తున్న ఓడ ఒక ద్వీపానికి దగ్గరలో ప్రమాదంలో చిక్కుకుంది. ఒడ్డుకు ఈదుకుని వెళ్దామంటే, సముద్రం అంతా మనిషిని పీక్కుతినే 'షార్క్' చేపలున్నాయ్. చివరకి ప్లీడరు తెగించి సముద్రంలో దూకాడు. మతగురువు అతనికోసం ప్రార్థనలు ప్రారంభించాడు. చివరికి ఎలాగైతేనేం, ప్లీడరు ఒడ్డుకు చేరుకుని, చెయ్యూపాడు. మతగురువు గర్వంగా డాక్టరుతో, 'చూశారా! నా ప్రార్థనలవల్లే ఆ చేపలు అతన్ని తినలేదు' అన్నాడు. డాక్టరుగారు నవ్వుతూ అది కాదండి, అది వృత్తిసంబంధమైన స్నేహం లెండి" అన్నాడు.

పి. రామగోపాలరావు (వరంగల్)

వచ్చేవారం మరొక కొత్త శీర్షిక ప్రారంభం!

శ్రీ బి. వి. సత్యమూర్తిగారి

18-10-61

వివరాలు వచ్చే వారం

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.